ఈనాడు ప్రకాశం

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు

బక్కచిక్కిపోయె... డొక్కలెండిపోయె...!



బక్కచిక్కిన ఒంగోలు జాతి ఆవులు

ఆకలి... జీవితాన్ని శాసిస్తుంది. జీవనాన్ని నిర్మిస్తుంది. జానెడు పొట్ట కోసం... ఎన్ని తంటాలైనా పడతాం. సమయానికి క్షుద్బాధ తీర్చుకుంటాం. కానీ ఆకలేస్తోందని చెప్పలేని మూగజీవుల డొక్కలు ఎండిపోతున్నాయి. చదలవాడ పశుక్షేత్ర నిర్వహణలో నెలకొన్న నిర్లక్ష్యం కారణంగా అక్కడి ఆవులు నెలల తరబడి ఆకలితో అలమటిస్తున్నాయి. బక్కచిక్కిపోయి రేపో మాపో అన్నట్లుగా ఉన్నాయి. ఒంగోలు జాతి ఆవుల వృద్ధి అంటూ పేరు పెట్టుకుని వాటి సంరక్షణను గాలికొదిలేశారు. మేత, నీరు అంతా నామమాత్రం.

- చదలవాడ క్షేత్రంలో గోమాతల దీనావస్థ
- గుత్తేదారుడు దయతలిస్తేనే కడుపు నిండేది!
- గుండ్లకమ్మ నీళ్లు లేక తీరని దాహార్తి
- సంరక్షణలో తీవ్ర నిర్లక్ష్యం

ఈనాడు డిజిటల్- ఒంగోలు, చీమకుర్తి - న్యూస్‌టుడే

ఆకలి... ఆపద... ఆవేదన వస్తే మనుషులం ఎలాగోలా సర్దుకుపోతాం. తోటివారి సాయంతో గట్టెక్కుతాం. మరి అవే మూగజీవాలకు వస్తే ఆక్రందనే మిగులుతుంది. ఇప్పుడు చదలవాడలోని పశుక్షేత్రంలో అదే దుస్థితి ఉంది. కడుపారా మేత అందక, గొంతు తడిసేలా నీళ్లు అందక గోమాతలు దీనస్థితిలో ఉన్నాయి. చాలినంత తిండి, నీరు లేక తల్లడిల్లుతున్నాయి. ఎండిన డొక్కలతో కేవలం అస్థిపంజరంపై చర్మం కప్పినట్టు ఉన్నాయి. నాగులుప్పలపాడు మండలంలోని చదలవాడ పశుక్షేత్రంలో ప్రస్తుతం 270 పశువులు ఉన్నాయి. వీటిలో పెద్దవి 180. ఒంగోలు జాతి ఆవులను ఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా ఈ క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. ఉద్దేశం పక్కన పెడితే... కనీసం గోవులకు అందాల్సిన తిండి, నీరు వంటి ప్రాథమిక అవసరాలు కూడా తీరడం లేదు. పశుక్షేత్రానికి మొత్తం 143 ఎకరాల భూమి ఉంది. ఏటా నిర్వహణకు, వేతనాలు, అన్ని కలిపి రూ. కోటి వరకు నిధులు అందుతున్నాయి. కానీ జీవాలకు ఆకలి తప్పడంలేదు. నిజానికి ఒంగోలు జాతి గిత్తలను సరిగా సంరక్షిస్తే, మంచి ధర పలుకుతాయి. కానీ ఇక్కడ ఆ పరిస్థితి మిగతా 15లో »



నీళ్లు లేక ఖాళీగా ఉన్న తొట్టె



భాష ఇచ్చిన బలమే...

తాను పాట ద్వారా గొప్ప భావాలను పలికించగలిగానంటే తెలుగు భాష ఇచ్చిన బలమేనని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. శనివారం రాత్రి ఒంగోలులో జరిగిన ప్రరసం సాహిత్య సభలో పాల్గొన్న ఆయన మాతృభాష- పాట గొప్పదనాన్ని వివరించారు. ఈ సందర్భంగా అశోక్ తేజను సంస్థ సభ్యులు సత్కరిస్తున్న దృశ్యమిది. -15లో

ఒంగోలు కలెక్టరేట్‌లో కొన్ని కేడర్లలోని ఉద్యోగుల సీనియారిటీ 45 ఏళ్లుగా నిలిచిపోయింది. ఇటీవలే ఆ దస్త్రాన్ని పరిష్కరించారు. భూమి కొలతలకు సంబంధించిన అర్జీలు నెలల తరబడి పరిష్కారం కావడంలేదు. ఇప్పుడు వాటిపై చర్యలకు ఉపక్రమించారు. ఒంగోలు పోతురాజు కాలువ సర్వే నెంబరులోని ఇంప్లిమెంట్ ఆర్‌ఎస్‌ఆర్ ఇక్కడ లేదు. రాజధానిలోని సీసీఎల్‌ఏ కార్యాలయంలో ఉంది. ప్రజల అవసరార్థం నకలు తీసుకోలేకపోతున్నారు. ఇలా ప్రతి శాఖలో, ఆయా విభాగాల్లో సమస్యలు పరిష్కారం కాకుండా నిలిచిపోతున్నాయి. 'ప్రజలే ముందు' అనే నినాదంతో అడుగు వేసిన ప్రభుత్వం జనం పనిపై శ్రద్ధ పెట్టింది. ఇందులో భాగంగానే పాలనలో పారదర్శకత పెంచేందుకు ఈ-ఆఫీస్ విధానం అమలుకు వడివడిగా అడుగులు వేస్తోంది.

కాగితం... ఇక గతం...!



- ఈ-ఆఫీస్ వైపు వడివడిగా అడుగులు
- మార్చిలోగా గ్రామస్థాయి నుంచీ అమలు
- జిల్లా స్థాయిలోనూ డ్యాష్‌బోర్డులు
- అన్ని కార్యాలయాలకూ ఉచిత వైఫై!

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే

ఒంగోలు కలెక్టరేట్‌లో ప్రయోగాత్మకంగా ఎలక్ట్రానిక్ ఆఫీస్ (ఈ-ఆఫీస్) విధానాలు అమలు చేశారు. అక్కడి నుంచి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలకు, ప్రభుత్వ శాఖల ప్రధాన కార్యాలయాల్లోనూ అమలు ప్రారంభించారు. రెవెన్యూ శాఖలోనే ఈ ఆఫీస్ ద్వారా ఆరు వేలకు పైగా దస్త్రాల లావాదేవీలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తాజాగా ఈ ఆఫీస్ విధానాన్ని గ్రామస్థాయి నుంచి విస్తరించేందుకు కార్యాచరణ చేపట్టింది. ప్రభుత్వం త్వరలోనే ఫైబర్‌గ్రిడ్‌ను విస్తరించబోతోంది. ప్రభుత్వ కార్యాలయాలకు ఫైబర్‌గ్రిడ్‌ను ఉచితంగా అందించాలన్న ఆలోచనలో ఉంది. ఇది కార్యరూపం దాల్చితే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఉచితంగా వైఫై సదుపాయం అందుబాటులో వస్తుంది. ఇక అత్యవసర దస్త్రాల విషయంలో ఏ సమయంలోనైనా ఎక్కడి నుంచి ఏ స్థాయి వరకైనా పరిశీలించుకునే అవకాశం అందుబాటులో వస్తుంది. సచివాలయంలో హెచ్‌వోడీల స్థాయిలో 95 శాతం వరకు ఈ ఆఫీస్ పూర్తి చేశారు. తొలుత జిల్లా, రెండో దశలో మండలాలు, ఆ తర్వాత పంచాయతీల స్థాయిలో సేవలను అనుసంధానిస్తారు. దీనివల్ల పాలనలో మిగతా 15లో »

ఒక పనికి ఒకే దస్త్రం

ఇప్పటి వరకు పంచాయతీ స్థాయి నుంచి ఒక పనికి సంబంధించి ఒక దస్త్రం వచ్చిందంటే వివిధ స్థాయుల్లో ఆ దస్త్రానికి రకరకాల నెంబర్లను ఇచ్చే ఆనవాయితీ అమలులో ఉంది. దీని వల్ల దస్త్రం ఎక్కడ ఎన్ని రోజుల పాటు ఆగుతుందో అర్థం కావటం లేదు. ప్రజల పనులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. క్షేత్రస్థాయి నుంచి వ్యవస్థ మెరుగైతే పంచాయతీ నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి అధికారుల అనుమతి కోసం పంపిన దస్త్రం అదే నెంబరుతో నడుస్తుంది. అది ఏ స్థాయిలో ఎన్నెన్ని రోజులు ఆగిందో తెలిసిపోతుంది. అత్యవసరమైన దస్త్రాల విషయంలోనూ క్షేత్రస్థాయి నుంచి నిర్లక్ష్యం వల్ల రకరకాలుగా నష్టం వాటిల్లే పరిస్థితులను ఇక ఈ విధానంతో నిలువరించవచ్చు. గ్రామ స్థాయి నుంచి ఒకే దస్త్రం వ్యవస్థను రూపొందిస్తున్నారు. త్వరలోనే ఇది అమలులోకి రానుంది.

మహిళల అక్రమ రవాణాపై అవగాహన సదస్సు...

27న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాక

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్ ఈ నెల 27న జిల్లాలో పర్యటించనున్నారు. మహిళల అక్రమ రవాణా- నివారణ అనే అంశంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చీరాలలో నిర్వహించే అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఒక్కరోజు పర్యటనలో ఆయన ఈ సదస్సుతో పాటు జ్యుడీషియల్ అధికారుల సమావేశంలోనూ పాల్గొంటారని ప్రాథమిక సమాచారం. ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాట్లపై జిల్లా జడ్జి ఎం.జి. ప్రియదర్శిని శనివారం రాత్రి తన ఛాంబరులో జిల్లా కలెక్టర్ వినయ్ చంద్, ఎస్పీ సత్య ఏసుబాబులతో సమీక్షించారు. తన ఛాంబర్‌లో కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబు తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ హైకోర్టు చీఫ్ జస్టిస్ పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్, ఎస్పీలను కోరారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయ సేవాశిబిరాలు, న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతున్నామని వివరించారు. దేశంలోనే ప్రకాశం జిల్లాలో తొలిసారిగా కొత్త పద్ధతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రధానంగా చీరాల, మేదరమెట్ల, ఉలవపాడు, మార్టూరు ప్రాంతాల్లో మహిళల అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. ఆయా ప్రాంతాల్లోని బాధిత మహిళలకు ప్రభుత్వం తరఫున మిగతా 15లో »

ఫలరాజు.. కర్షకుడు బేజారు...



నాడు పూసిన ఆశలు...: గత ఏడాది సుబ్బరాయుడుసత్రం దారిలో జనవరి నెలలో విరగబూసిన మామిడి చెట్లు

ఉలవపాడు, న్యూస్‌టుడే:

ఫలాల్లో రారాజు మామిడిని సాగు చేస్తున్న రైతులకు ఈ ఏడాది కష్టాలు తప్పేలా లేవు. కరుణించని వరుణుడు.. కలిసిరాని కాలం.. వెరసి కర్షకుల ఆశలను అడియాశలు చేస్తున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఇప్పటి వరకు మామిడి చెట్లు పూతకు కూడా నోచుకోలేదు. గత సంవత్సరం జనవరి మొదటివారంలో చాలా తోటల్లో చెట్లు పూతతో నిండుగా కనువిందు చేశాయి. కొన్నింటిలో అయితే చిన్నపాటి పిందెలు కూడా ఏర్పడ్డాయి. అయితే ఈ ఏడాది ఆ పరిస్థితి లేకపోయింది. చాకిచర్ల పంచాయతీలోని సుబ్బరాయుడుసత్రం రహదారిలో నాడు.. నేడు కనిపించిన ఈ దృశ్యమే అందుకు నిదర్శనం. ఇప్పటి వరకూ పూతలు రాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. తోటలు కౌలుకు కొనుగోలు చేసే వ్యాపారులు కూడా నీటి వసతి ఉన్న తోటలను మాత్రమే కొనుగోలు చేయడానికి సిద్ధపడుతుండటం గమనార్హం.



నేడు అన్నీ అడియాసలు...: ప్రస్తుతం పూత లేక వెలవెలబోతున్న దృశ్యం

వినియోగదారులకు యాప్ ద్వారా సేవలు



అయిదు కిలోల గ్యాస్ సిలిండర్ పుస్తకాన్ని అందజేస్తున్న శివప్రసాద్‌రెడ్డి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: కర్నూలు టెరిటోరి పరిధిలోని ఆరు జిల్లాల్లో 12 లక్షల మంది భారత్ గ్యాస్ వినియోగదారులు ఉన్నారని టెరిటోరి మేనేజర్ ఎం.వి.శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. జిల్లాలోని ఉలవపాడు, కందుకూరు, కనిగిరి, సి.ఎస్.పురం భారత్ గ్యాస్ ఏజెన్సీలను ఆయన శనివారం తనిఖీ చేశారు. సి.ఎస్.పురంలోని శ్రీ విష్ణు నారాయణస్వామి భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఆరు జిల్లాల్లో 124 భారత్ గ్యాస్ ఏజెన్సీలున్నాయని చెప్పారు. తమ వినియోగదారులు మొబైల్ యాప్ ద్వారా గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకుని నగదును యాప్ ద్వారా చెల్లించవచ్చని పేర్కొన్నారు. వినియోగదారులు భారత్ గ్యాస్ యాప్‌ను చక్కగా వినియోగించుకోవాలని కోరారు. గ్యాస్ లీకైనప్పుడు వినియోగదారులు 1906 నంబరుకు ఫోన్ చేస్తే తగు జాగ్రత్తలను వివరిస్తారని చెప్పారు. విద్యార్థులు, దుకాణదారులు, వాహనాల చోదకుల సౌకర్యార్థం 5 కిలోల గ్యాస్ సిలిండర్లను అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భారత్ గ్యాస్ కడప ఎస్‌వో వై.సూర్యప్రకాష్‌రావు, గ్యాస్ ఏజెన్సీ యజమాని బి.విజయలక్ష్మి, వై.వీరాంజనేయులు, హరి సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కదిరితో మాట్లాడుతున్న ఐసీడీఎస్ జిల్లా పీడీ సరోజిని

జిల్లాకు 533 అంగన్‌వాడీ భవనాలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: జిల్లాకు 533 అంగన్‌వాడీ కేంద్రం భవనాలు మంజూరయ్యాయని, ఇప్పటికే 200 నిర్మాణాలు పూర్తయ్యాయని జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ పీడీ సరోజిని తెలిపారు. మండలంలోని హనుమంతాపురంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే కదిరి బాబూరావుతో కలిసి ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. కేంద్రాల నుంచి అందించే సేవల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడారు. బాలింతలకు అనుబంధ ఆహారం అందజేత, బాలామృతం, అన్న అమృతహస్తం తదితర పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన భవనాల్లో పిల్లల సంరక్షణకు అన్ని ఏర్పాట్లు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ జిల్లా ఏపీడీ విశాలాక్షి, వెలిగండ్ల సీడీపీవో లక్ష్మీప్రసన్న, హనుమంతాపురం సర్పంచి తిరుపతిరెడ్డి, తెదేపా నాయకులు, అంగన్‌వాడీ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

కాగితాల్లోకి చేరని ఏడడుగులు...

- పల్లెల్లో నమోదుకు దూరంగా పెళ్లిళ్లు
- ఇంకా కొనసాగుతున్న బాల్య వివాహాలు
- అవగాహన కల్పించడంలో అధికారుల విఫలం

వెలిగండ్ల, న్యూస్‌టుడే:

వివాహ నమోదుతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. అందుకే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఉన్నతాధికారులు పదే పదే చెబుతున్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు కూడా ఇది ఎంతగానో దోహదపడుతుంది. ప్రతి పంచాయతీలో వధూవరుడి వివాహ వయస్సు తప్పనిసరిగా నమోదు చేయడం ద్వారా ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయొచ్చు. ఇందులో భాగంగానే వివాహ నమోదును తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం 2012లో ఉత్తర్వులు జారీ చేసింది. అయితే అధికారుల నిర్లక్ష్యంతో ఈ ఆదేశాలు క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలు కావడం లేదు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు మిన్నకుండిపోతున్నారు. దీంతో ఇంకా చాలా చోట్ల పుత్తడి బొమ్మలకు పెళ్లిళ్లు పదుల సంఖ్యలో సాగుతూనే ఉన్నాయి.

ఆఖరి నిమిషంలో ఉరుకులు.. పరుగులు...

- వెలిగండ్ల గోకులం గ్రామంలో బాల్యం వివాహం చేస్తున్నారని ఫిర్యాదు అందింది. దీంతో ఐసీడీఎస్ అధికారులు అక్కడికి చేరుకుని ఆఖరి నిమిషంలో పీటల మీద పెళ్లి నిలిపి వేయించారు.
- కనిగిరి మండలం అడ్డరోడ్డు వద్ద ఎనిమిదో తరగతి చదివే బాలికకు వివాహం చేస్తున్నట్లు సమాచారం అందుకున్న ఐసీడీఎస్ అధికారులు పోలీసుల సాయంతో నిలుపుదల చేశారు.
- సీఎస్‌పురం మండలంలో అగ్రహారంలో పదో తరగతి చదివే బాలికకు వివాహం చేస్తున్నట్లు ఛైల్డ్‌లైన్‌కు సమాచారం అందింది. దీంతో బాలిక తల్లిదండ్రులకు అధికారులు కౌన్సెలింగ్ చేసి నిలిపి వేయించాల్సి వచ్చింది.
- ఇటీవల కొటాలపల్లి గ్రామంలో ఓ ఎనిమిదో తరగతి బాలికకు పెద్దమ్మ, పెదనాన్న వివాహం చేస్తున్నారని 100కు సమాచారం అందింది. దీంతో ఐసీడీఎస్ అధికారులు, పోలీసులు నిలుపుదల చేసి ఒంగోలు బాలికను సదన్‌కు తరలించారు.

అంతా ఓ మొక్కుబడి తంతు...

ప్రభుత్వం వివాహ చట్టం కింద బాలికలకు 18 సంవత్సరాలు, బాలురుకు 21 సంవత్సారాలు నిండాలని నిర్ణయించారు. ఈ మేరకు వివాహాలు చేయాల్సి ఉంటుంది. అయితే కొందరు తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఇంకా బాల్య వివాహాలు చేస్తూనే ఉన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు నిర్లక్షరాస్యులు కావడంతో పాటు ఆర్థికంగా వెనుకబాటుతనంతో ఆడపిల్లలకు త్వరగా పెళ్లిళ్లు చేసి ఇంట్లో నుంచి పంపాలని బాల్య వివాహాలకు సిద్ధ పడుతున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేలా అధికారులు ప్రతి పంచాయతీల్లో వివాహ నమోదు చేపట్టి అనుమతి ఇస్తే బావుంటుందని పలువురు చెబుతున్నారు. వాస్తవానికి గ్రామాల్లో బాల్య వివాహం చేస్తున్నట్లు సమాచారం అందితే పంచాయతీ అధికారులు, సర్పంచులు, వైద్యశాఖ అధికారులు స్పందించి నిలుపుదల చేసే బాధ్యత ఉంటుంది. అయితే ఫిర్యాదు వస్తే ఒక్క ఐసీడీఎస్ మినహా ఇతర శాఖ అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వివాహ నమోదు తప్పనిసరి చేయాలని.. బాల్య వివాహాలతో ఒనగూరే అనర్థాలపై అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

ఎస్సైపై చర్యలు కోరుతూ ఆందోళన

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన యువకుడిని వేధింపులకు గురిచేసిన ఉలవపాడు ఎస్సైపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక అంబేడ్కర్ విగ్రహం కూడలి వద్ద మన్నేటికోట, కొల్లూరుపాడుకు చెందిన యువకులు శనివారం ఆందోళన చేశారు. ఆయా గ్రామాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో రహదారిపై బైఠాయించి ఎస్సైకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత యువకులంతా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడి నుంచి ద్విచక్ర వాహనాలపై తహసీల్దార్ కార్యాలయానికి వినతిపత్రం అందించేందుకు వెళ్లారు. అక్కడ ఎవరూ లేకపోవడంతో తిరిగి అంబేడ్కర్ విగ్రహం కూడలికి చేరుకుని ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న సీఐ నరసింహారావు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మన్నేటికోట గ్రామానికి చెందిన ప్రభాకర్ ప్రస్తుతం సింగరాయకొండలో ఆటో ఫైనాన్స్ చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. ఆత్మకూరుకు చెందిన నిరంజన్ అనే వ్యక్తికి ప్రభాకర్‌కు మధ్య ఆటో ఫైనాన్స్ విషయమై వివాదం తలెత్తడంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లారన్నారు. ఎస్సై రమణయ్య ఇద్దరినీ విచారించి ప్రభాకర్‌ను అవమానించాడన్నారు. దీంతో అతను మనస్తాపానికి గురై పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్టు చెప్పారు. దీనికి సీఐ మాట్లాడుతూ.. ఆందోళన విరమించాలని, ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. దీంతో యువకులు ఆందోళన విరమించారు.



రాస్తారోకో చేస్తున్న యువకులతో మాట్లాడుతున్న సీఐ నరసింహారావు



ఆందోళన సందర్భంగా రహదారిపై గుమిగూడిన ప్రజలు

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు...

ఆటో ఫైనాన్స్ విషయమై తలెత్తిన వివాదంలో నిరంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్టు ఎస్సై రమణయ్య తెలిపారు. ఆటో కొనుగోలు చేసిన నిరంజన్‌కు ఫైనాన్స్ ఇచ్చిన ప్రభాకర్ మధ్య నగదు విషయమై గొడవ తలెత్తిందన్నారు. ఈ క్రమంలో ప్రభాకర్ తనను కులం పేరుతో దూషించాడంటూ నిరంజన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు చెప్పారు.



రామకృష్ణను పరామర్శిస్తున్న ఆర్టీసీ డీఎం శ్రీనివాసరెడ్డి

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు డ్రైవరుపై కొందరు వ్యక్తులు దాడిచేసిన సంఘటన తిమ్మసముద్రంలో శనివారం జరిగింది. ఆర్టీసీ డీఎం శ్రీనివాసరెడ్డి వివరాల ప్రకారం ..పర్చూరు మండలం నాగులపాలేనికి చెందిన ఎ.రామకృష్ణ శనివారం చీరాల- ఇంకొల్లు సర్వీసును నడుపుతున్నాడు. బస్సు తిమ్మసముద్రం వద్ద నిలిచివున్న వ్యక్తికి తగిలిందంటూ స్థానికులు బస్సు డ్రైవరుతో గొడవపెట్టుకోగా కొందరు సర్ది చెప్పి పంపేశారు. అనంతరం ఇంకొల్లు నుంచి తిరిగి చీరాలకు వస్తున్న బస్సును గుర్తుతెలియని వ్యక్తులు ఆపి డ్రైవరు రామకృష్ణను కిందకు పిలిచి దాడిచేసి గాయపరిచారు. ఇతను చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో చేరగా ఆర్టీసీ డీఎం శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన పోలీసులకు ఫిర్యాదుచేశారు.

అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు

హత్య చేసి పడేశారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు ▶ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

మంచికలపాడు (చీమకుర్తి), న్యూస్‌టుడే: నాలుగు రోజుల క్రితం కనిపించకుండా పోయిన వ్యక్తి... వాగులో శవమై శనివారం కనిపించాడు. చీమకుర్తి మండలం మంచికలపాడులో ఈ సంఘటన చోటుచేసుకుంది. కాగా... ఆయనను ఎవరో హత్య చేసి ఇక్కడ పడేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మంచికలపాడుకు చెందిన పొన్నపల్లి ఏడుకొండలు (44) వ్యవసాయం చేస్తుంటారు. గ్రానైట్ రాళ్లు ఎత్తే పనులకు కూడా వెళ్తుంటారు. ఈ నెల రెండో తేదీన సాయంత్రం... పొలానికి నీరు పెట్టి వస్తానని చెప్పి ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. తరువాతి రోజు ఉదయం... పలు ప్రాంతాల్లో ఆయనకోసం వెతికారు. మంచికలపాడు నుంచి యర్రగుడిపాడు వెళ్లే రహదారిలోని రెళ్ల వాగు సమీపంలో ఆయన ద్విచక్ర వాహనం నిలిపి ఉంది. తాళం కూడా బండికే ఉండడంతో ఇంటికి తీసుకు వచ్చారు. ఏడుకొండలు ఆచూకీ మాత్రం లభించలేదు. దీంతో చీమకుర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు... ఆయన సెల్‌ఫోన్ స్విచ్ ఆపి ఉండడంతో అప్పటి వరకు పనిచేసిన సిగ్నళ్ల ఆధారంగా సమాచారం సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం... మంచికలపాడు-యర్రగుడిపాడు మధ్య రెళ్లవాగులో ఏడుకొండలు మృతదేహం పడి ఉండడాన్ని గొర్రెల కాపరులు గమనించి గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్సై జి.వి.చౌదరి సిబ్బందితో సహా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఒక చేతిలో సెల్‌ఫోన్, మరో చేతిలో పంచెను పట్టుకున్న స్థితిలో మృతదేహం ఉంది. రెండు మూడు రోజుల క్రితమే మరణించి ఉంటాడని భావిస్తున్నారు. పొలానికి నీరు పెట్టి వస్తానని వెళ్లిన వ్యక్తి ఇలా విగతజీవిగా మారడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఆయనను ఎవరో హత్య చేసి ఇలా పడేశారని... ఏడుకొండలు భార్య నాగమణి, కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గుప్తనిధులు తవ్వకాలు జరుపుతున్న వారితో ఏడుకొండలుకు సంబంధాలు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గుప్తనిధుల తవ్వకాలు లేదా గ్రానైట్ రాళ్ల కూలీలకు సబంధించిన విబేధాల నేపథ్యంలో ఎవరైనా ఆయనను హత్య చేశారా? లేదా ఆత్మహత్యకు పాల్పడ్డారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కనిగిరి, చీమకుర్తి, తాళ్లూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.


వాగులో పడి ఉన్న మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ మురళీకృష్ణ, అంతరచిత్రంలో ఏడుకొండలు (పాత చిత్రం)


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై అజయ్‌బాబు

కళాశాల బస్సు బోల్తా

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: ఎస్.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాలకు చెందిన బస్సు ఉప్పుగుండూరు సమీపంలో శనివారం ఉదయం బోల్తాపడింది. అదృష్టవశాత్తు అందులోని విద్యార్థులంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎస్సై అజయ్‌బాబు తెలిపిన మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పుగుండూరులో విద్యార్థులను ఎక్కించుకొని తిరిగి ఒంగోలు వెళ్లే క్రమంలో బస్సు బోల్తా పడింది. రహదారి నిర్మాణ పనులు జరుగుతుండడంతో పాటు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో... బస్సు రెండు సార్లు దొర్లి రహదారి పక్కనున్న గుంతలో బోల్తా పడింది. ఆ సమయంలో 30 మందికిపైగా విద్యార్థులు బస్సులో ఉన్నారు. స్వల్ప గాయాలు మినహా... ఎవరికీ పెద్దగా ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద విషయం తెలిసి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని... డ్రైవర్, విద్యార్థులను అడిగి వివరాలు సేకరించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


రహదారి పక్కగా బోల్తా పడిన కళాశాల బస్సు

ఆర్టీసీ బస్సు నుంచి దూకేశాడు!


గాయపడ్డ ప్రసాద్

కంభం, న్యూస్‌టుడే : మద్యం మత్తులో గిద్దలూరుకు చెందిన కె.ప్రసాద్ మార్కాపురం నుంచి గిద్దలూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు నుంచి దూకేశాడు. తీవ్రంగా గాయపడ్డాడు. శనివారం స్థానిక కరెంటు ఆఫీసు వద్ద చోటు చేసుకున్న ఈ సంఘటనలో కంభంలో రైల్వే గేటు దాటిన వెంటనే రన్నింగ్‌లో ఉన్న బస్సులో నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయాలయ్యాయి. చేయి విరిగింది. తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే అతన్ని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స అందిస్తున్నారు. జరిగిన సంఘటనపై వివరాలు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బస్సును అక్కడే నిలిపేశారు. బాధితుడు గిద్దలూరు నల్లబండ బజారుకు చెందిన వ్యక్తిగా తెలిపారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

రాచర్ల, న్యూస్‌టుడే : రాచర్ల గ్రామానికి చెందిన యువకుడు గుండ్రెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి రెండు రోజులుగా కనిపించకపోవడంతో రాచర్ల పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి గుంటూరు రెడ్డి కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ఈ యువకుడు ఇటీవల కళాశాల నుంచి ఇంటికి వచ్చాడు. 4వ తేదీ నుంచి కనిపించడం లేదని తండ్రి రాచర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగశ్రీను తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య

☛ మృతుడు, నిందితుడు ప్రకాశం జిల్లా వాసులే


హత్యకు గురైన గంగిరెడ్డి

హన్వాడ, న్యూస్‌టుడే : ప్రకాశం జిల్లా రామయ్యపాలెంకు చెందిన గంగిరెడ్డి (32) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం షేక్‌పల్లిలో దారుణ హత్యకు గురయ్యాడు. తన భార్యతో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో వివాహిత భర్త సాదిక్ హత్యకు పూనుకున్నాడని హన్వాడ పోలీసులు పేర్కొన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన సాదిక్ నీటి ట్యాంకులు కట్టే మేస్త్రీ. ఇతను తన భార్యతో కలిసి గ్రామాలు తిరిగి ట్యాంకులను కట్టేవాడు. ఆయన భార్యతో అదే జిల్లా రామయ్యపాలెంకు చెందిన గంగిరెడ్డి సన్నిహితంగా ఉండేవాడు. దీంతో సాదిక్ ఊరికి దూరంగా ఉందామని నాలుగు నెలల క్రితం భార్యతో సహా హన్వాడ మండలం షేక్‌పల్లికి వచ్చాడు. మిషన్ భగీరథ ట్యాంకు పనుల్లో పాలుపంచుకున్న వారు డిసెంబరు 31న సొంత గ్రామానికి వెళ్లారు. ఈ నెల 4న వారు మళ్లీ షేక్‌పల్లికి తిరుగు ప్రయాణమైన సమయంలో వారిని గమనించిన గంగిరెడ్డి కూడా అదే రైల్లో పాలమూరుకు బయలుదేరాడు. గమనించిన వారు మార్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా అక్కడే ఉండమని బెదిరించారు. సాదిక్ భార్య కూడా వెంట రావొద్దని బతిమిలాడింది. అప్పటికి సరేనన్న గంగిరెడ్డి మళ్లీ రైల్లో మహబూబ్‌నగర్‌కు వచ్చాడు. అక్కడి నుంచి శుక్రవారం రాత్రి షేక్‌పల్లికి చేరుకున్న అతను సాదిక్ ఇంటికి వెళ్లి తలుపు తట్టాడు. సాదిక్ బయటికి రాగా పారిపోయాడు. గంగిరెడ్డియే అని అనుమానించిన సాదిక్ ఇంటి బయట పొదల్లో కాపుకాశాడు. అనుకున్నట్లే మళ్లీ రావడంతో పట్టుకున్న సాదిక్ కత్తితో గంగిరెడ్డి గొంతును కోయగా అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. మహబూబ్‌నగర్ గ్రామీణ సీఐ, హన్వాడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపారు. మృతదేహాన్ని మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు పోలీసులకు లొంగిపోయాడు. పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నామని సాదిక్‌పై 304 సెక్షన్ కింద కేసు నమోదు చేశామని హన్వాడ ఏఎస్సై వెంకటస్వామి తెలిపారు.

గిద్దలూరు

వైద్యశాలలో శ్రమదానం

కంభం, న్యూస్‌టుడే : ప్రభుత్వ వైద్యశాల పరిసరాలను పరిశుభ్రం చేయించే కార్యక్రమాన్ని డాక్టర్ రంగారావు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన తన సిబ్బందితో కలిసి శ్రమదానం చేశారు. పెద్దపెద్ద చెట్లను ప్రొక్లెయిన్‌తో పీకించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కంభం, న్యూస్‌టుడే : మండల కేంద్రం కంభంలోని విద్యుత్తు ఉపకేంద్రంలో వివిధ మరమ్మతు పనులు నిర్వహించడానికిగాను ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసులు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి, సహకరించాలని కోరారు.

అయిదో విడత జన్మభూమి- మా ఊరు గ్రామసభలు అయిదో రోజు... శనివారం సందడిగా సాగాయి. పలువురు పేదలకు నివేశన స్థలాల పట్టాలు, రేషన్ కార్డులు, అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాల పత్రాలను పంపిణీ చేశారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాల చెక్కులను అందజేశారు.



గిద్దలూరు పట్టణం : చెక్కులు అందజేస్తున్న కమిషనర్ కృష్ణమూర్తి



గిద్దలూరు పట్టణం : మహిళలకు రుణ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎంపీడీవో, సర్పంచి



బేస్తవారపేట : ఉపకార వేతన పత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

యర్రబాలెం (కంభం), న్యూస్‌టుడే : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే తెదేపా లక్ష్యమని ఎమ్మెల్యే ఎం. అశోక్‌రెడ్డి తెలిపారు. శనివారం యర్రబాలెంలో సర్పంచి ఆదినారాయణ అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు గ్రామసభ నిర్వహించారు. 150 మంది పేదలకు నివేశన స్థలాల పట్టాలు, అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాల పత్రాలను పంపిణీ చేశారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన తిలకించారు. తహసీల్దారు ఉషారాణి, ఎంపీడీవో గాలెయ్య, ప్రత్యేకాధికారి శర్మ, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ భర్త ఓబుల్‌రెడ్డి, గ్రామపార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సంజీవరాయునిపేట (గిద్దలూరు పట్టణం) : మండల ప్రత్యేకాధికారి ఎం.నాగార్జున సాగర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం సంజీవరాయునిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జన్మభూమి- మా ఊరు గ్రామసభ నిర్వహించారు. కార్పొరేట్ వైద్యశాలకు ధీటుగా ప్రభుత్వ వైద్యసేవలు అందిస్తున్నారని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార ప్రదర్శన చేపట్టారు. తహసీల్దారు పి.ఖాదర్‌వలీ, గ్రామ సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు టి.ఉమాదేవి, జన్మభూమి కమిటీ సభ్యుడు టి.రమణారెడ్డి, ఎఈ రఘురామిరెడ్డి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ తిరుపతమ్మ, ఉపాధిహామీ ఏపీవో రమణి, వెలుగు ఏపీఎం శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, వివిధశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

బందెలదొడ్డివీధి (గిద్దలూరు పట్టణం) : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయతీ జన్మభూమి మా ఊరు ప్రత్యేకాధికారి, డీఎఫ్‌వో కె.ఖాదర్‌బాషా అన్నారు. ఆయన శనివారం ఉదయం నగర పంచాయతీలోని 3,5వ వార్డుల్లో జన్మభూమి- మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. కమిషనర్ పి. కృష్ణమూర్తి, పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్, విద్యుత్తుశాఖ సబ్‌ఇంజినీర్ చంద్రశేఖర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు మోపూరి వెంకటసుబ్బమ్మ, పరుచూరి సుభాషిణి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లుపల్లె (గిద్దలూరు పట్టణం) : ఎంపీడీవో కె. రాజశేఖరరావు ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఎల్లుపల్లెలో జన్మభూమి- మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ప్రతి గృహంలో మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టి బహిరంగ మలవిసర్జన లేకుండా చూడాలని కోరారు. వివిధ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. సర్పంచి పేరం హరినాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కైపా పుల్లారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పందిళ్లపల్లి, చెట్టిచర్ల (బేస్తవారపేట) : సర్పంచి కర్నాటి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పందిళ్లపల్లి, చెట్టిచర్ల గ్రామాల్లో శనివారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దారు నాగేశ్వరరావు మాట్లాడారు. ఎంపీడీవో దస్తగిరి, వైద్యులు కోటేశ్వరరావు, ఏఈ, జేఈలు గోరట్లయ్య, వెంకటనరసయ్య, శ్రీనివాస నాయక్, వ్యవసాయాధికారి కృష్ణవేణి, ఈవో ఆర్డీ అన్నమ్మ, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇడమకల్లు (కొమరోలు గ్రామీణం) : మండల ప్రత్యేకాధికారి, ఆర్అండ్‌బీ ఈఈ కె.మహేశ్వరరెడ్డి ఆధ్వర్యాన శనివారం ఇడమకల్లులో జన్మభూమి- మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం అలరించింది. జన్మభూమి ఆటల పోటీల విజేతలకు వీఆర్వో యోగిశ్వరరెడ్డి అందించిన బహుమతులను ప్రత్యేకాధికారి చేతుల మీదుగా అందించారు. రెడ్డిచెర్ల గ్రామ సభను సర్పంచి వెంకటేశ్వరరాజు అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచి ఎం.రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, ఎంపీడీవో నరసయ్య, డీటీ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సీడీపీవో మాధవీలత, ఎంఆర్ఐ భారతీ భాయి, ఏవో మెర్సీ, ఏపీఎం శ్రీరాం, హౌసింగ్ ఏఈ అవినాష్, వైద్యాధికారిణి శ్రీలక్ష్మి, సూపర్‌వైజర్ జెనమ్మ, పంచాయతీ కార్యదర్శులు రమణ, శివరామకృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

చోళ్లవీడు, చినగానిపల్లి (రాచర్ల) : మండల ప్రత్యేకాధికారి జి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం చోళ్లవీడు, చినగానిపల్లి గ్రామాలలో జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. చోళ్లవీడులో గర్భిణులకు సీమంతాలు చేశారు. గ్రామంలో సిమెంట్ రహదారులు ఏర్పాటు చేయాలని, పరివర్తకం మార్చాలని ప్రజలు కోరారు. చినగానిపల్లిలో భూములు అన్‌లైన్ కాలేదని, గతంలో అర్జీలు ఇచ్చినా రేషన్ కార్డులు మంజూరు కాలేదని లబ్దిదారులు తెలిపారు. భూముల పత్రాలు సక్రమంగా ఉంటే నిర్ణీత గడువులో ఆన్‌లైన్ చేస్తామని, తండ్రి కార్డులో పేర్లు ఉన్నవారికి ప్రభుత్వం నూతన కార్డులు మంజూరు చేయలేదని తహసీల్దారు ఎలిజబెత్‌రాణి తెలిపారు. చోళ్లవీడులో చంద్రన్న బీమా నగదు రూ.2.30లక్షలను ఇద్దరికి అందించారు. 124 మంది విద్యార్థులకు రూ.1.48 లక్షల పారితోషకాలు, 51 గ్రూపులకు రూ.3.9లక్షల వడ్డీలేని రుణాలు అందించారు. చినగానిపల్లిలో పారితోషికాలు 74 మందికి రూ.88వేలు, 56 గ్రూపులకు వడ్డీలేని రుణాలు రూ.6.19లక్షలు అందించారు. చోళ్లవీడులో 169, చినగానిపల్లిలో 106 అర్జీలను ప్రజలు అందించారు. ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి, సర్పంచులు ముత్యాల మధు, టి.పెద్దిరాజు, ఎంపీటీసీ సభ్యుడు బి.వెంకటేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు శ్రీరంగం, ఏఈలు భవానీ, శివలింగమయ్య, కదీర్‌బాషా, ఏపీవో, ఏపీఎం పలుశాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



కంభం : కందులాపురం కూడలిలో విద్యార్థుల మానవహారం



కొమరోలు గ్రామీణం : ఇడమకల్లులో విజేతలకు బహుమతులు అందిస్తున్న మహేశ్వరరెడ్డి



రాచర్ల : చోళ్లవీడులో గర్భిణికి సీమంతం

జిల్లా స్థాయి పోటీల్లో గిద్దలూరు విద్యార్థుల ప్రతిభ

పీఆర్‌కాలనీ (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : గిద్దలూరు నగర పంచాయతీ పీఆర్‌కాలనీలోని గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఆంగ్ల భాష స్పెల్‌బీ పోటీల్లో ప్రతిభ చూపారు. ఈనెల 4న యర్రగొండపాలెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల భాషలో నిర్వహించిన స్పెల్‌బీ పోటీల్లో గిద్దలూరు గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎం.కుమార్‌రాజా , ఆర్.బాలాజీ నాయక్‌లు ప్రథమస్థానంలో నిలిచారు. శనివారం పాఠశాల ప్రిన్సిపల్ ఎం.గురుస్వామి రెడ్డి ఆధ్వర్యంలో వీరిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల గైడ్ టీచర్ ఎం.శ్రీనివాసులు, వసతిగృహ అధికారి లక్ష్మీనాయక్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్


నేడు 5కె రన్

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : నగర పంచాయతీలో ఆదివారం జన్మభూమి- మా ఊరులో భాగంగా ఆదివారం ఉదయం 6.30 గంటలకు 5కె రన్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.కృష్ణమూర్తి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షురాలు బండారు వెంకటసుబ్బమ్మ హాజరవుతారని అన్నారు. కళాశాలలు, పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రాచర్ల : రాచర్లలో ఆదివారం ఉదయం 7.30 గంటలకు 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి, ఎంఈవో ఎం.కాశీఈశ్వరావు తెలిపారు. రాచర్ల బస్టాండ్ సెంటరు నుంచి గురుకుల పాఠశాల వైపు ఇది సాగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

రంగనాయకస్వామికి ప్రత్యేక పూజలు

జేపీచెరువు (రాచర్ల) న్యూస్‌టుడే : మండలంలోని నల్లమల అడవుల్లో నెమలి గుండ్ల రంగనాయకస్వామికి శనివారం అర్చకులు పంచామృతాభిషేకం, అష్టోత్తర నామార్చన పూజలు చేశారు. మహానివేదన, మంగళహారతి అనంతరం నిత్యపూజలు చేపట్టారు. భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. 11 గంటలకు తిరుప్పావై పారాయణం చేశారు. స్వామికి శనివారం రూ. 31,070 ఆదాయం లభించినట్లు ఈవో డి.చంద్రశేఖరరావు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ గర్రె అనంత సత్యనారాయణ, ఛైర్మన్ బి.గాలయ్య, సభ్యులు మోహన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. గోపాలకృష్ణ యాదవ అన్నదాన సత్రంలో సాదం నెమిలయ్య, రాజమ్మ దంపతులు, యోగివేన, కాశినాయన, శ్రీకృష్ణదేవరాయ సత్రాలలో దాతలు అన్నసంతర్పణ చేశారు.



పూజలందుకున్న రంగనాయకస్వామి

గిద్దలూరు

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర - ఎంసీఏ, నటరాజ్– ఖాకీ కృష్ణ - హలో, శ్రీనివాస -హే పిల్లగాడ, బేస్తవారపేట : కళ్యాణి - ఎంసీఏ, ఊర్వశి - హలో , కంభం: వెంకటేశ్వర : హలో!, స్టార్ : 2 కంట్రీస్, విక్టరీ : ఎంసీఏ

అలరించిన ఆటా పాటా

● ముందే వచ్చిన సంక్రాంతి పండుగ ● సందడిగా మారిన గ్రామాలు

అ యిదో విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభలతో గ్రామాలు సందడిగా మారాయి. అయిదో రోజు శనివారం బాలింతలకు సీమంతాలు, వివిధ సంక్షేమ ఫలాలు, విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ, జన్మభూమి సందర్భంగా వివిధ ఆటల పోటీలు, బహుమతుల పంపిణీ తదితర కార్యక్రమాలు అలరించాయి. వెరసి పండగ వాతావరణం నెలకొంది. ఆయా గ్రామాల్లో అధికారులు, గ్రామస్థులు ఆటపాటల మధ్య ఆనందంగా గడిపారు. మంత్రి, జిల్లా కలెక్టరు రాకతో ఇది మరింత ప్రత్యేకత సంతరించుకుంది.



కొమరోలు : హోరాహోరీగా కబడ్డీ పోటీలు

బోగోలు (అర్థవీడు), న్యూస్‌టుడే : పర్యావరణ, అటవీశాఖ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు, జిల్లా కలెక్టర్ ఓడరేవు వినయ్‌చంద్ మారుమూల ప్రాంతమైన బోగోలు రావడంతో మండలంలో సందడి వాతావరణం నెలకొంది. ఉదయం 11.30కి ప్రారంభం కావాల్సిన గ్రామసభ రెండు గంటలకు ప్రారంభమైనా... చిన్నారుల ఆటలపాటలు అలరించాయి. చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సీడీపీవో ధనలక్ష్మి, పర్యవేక్షకురాళ్లు, కార్యకర్తలు ఏర్పాటు చేసి పౌష్టికాహారం, చిన్నారుల ఆటల పాటల చదువుల ప్రదర్శనలు చూడముచ్చటగా ఉన్నాయి. ఉచిత వైద్య, పశువైద్య శిబిరాలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అర్జీలను కలెక్టర్ స్వయంగా తీసుకున్నారు. ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టర్‌కు వినతి అందజేశారు. బోగోలు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. అందిన వినతులపై కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ... త్వరలో మండలంలో పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

కొమరోలు : ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం మండల స్థాయిలో జన్మభూమి కబడ్డీ పోటీలు నిర్వహించారు. రాజుపాలెం, అల్లినగరం జడ్పీ ఉన్నత పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పరిమళ, శ్రీనివాసరెడ్డి సారథ్యం వహించారు. స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, విజయ కుమార్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ముందుగా కొమరోలు- రాజుపాలెం జట్లు తలపడ్డాయి. కొమరోలు జట్టు గెలిచింది. చివరగా అల్లినగరం- కొమరోలు జట్లు ఆడాయి. కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. ప్రధానోపాధ్యాయులు ఎన్. రవీంద్రనాథ్, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు విజేతలైన క్రీడాకారులను అభినందించారు.

చిన్నకంభం (కంభం), న్యూస్‌టుడే : జడ్పీటీసీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో శనివారం చిన్నకంభంలో జన్మభూమి - మా ఊరు గ్రామసభ నిర్వహించారు. సర్పంచి హబీబా అధ్యక్షత వహించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమం గ్రామాల్లో ముందస్తుగానే సంక్రాంతి శోభను తెస్తుందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఐసీడీఎస్, ఉద్యానవనశాఖ, విద్యాశాఖ, తదితరులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు పోటాపోటీగా వేశారు. ఎంపీడీవో గాలెయ్య, ప్రత్యేకాధికారి సుధాకరశర్మ, తహసీల్దారు ఉషారాణి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పందిళ్లపల్లి (బేస్తవారపేట) : జన్మభూమి - మా ఊరు సందర్భంగా పందిళ్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. తహసీల్దారు నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు చిలకల కేశవరెడ్డి, వెలుగు ఏపీఎం నాగశంకరరావు, ఈవోఆర్డీ అన్నమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చోళ్లవీడు, చినగానిపల్లి (రాచర) : మండల ప్రత్యేకాధికారి జి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం చోళ్లవీడు, చినగానిపల్లి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జన్మభూమిపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. చోళ్లవీడు విద్యార్థులు పద్యాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



కంభం : ఐసీడీఎస్ పౌష్టికాహార ప్రదర్శన



బేస్తవారపేట : ముగ్గులను పరిశీలిస్తున్న అధికారులు



కంభం : జన్మభూమిలో ముగ్గులు వేస్తున్న మహిళ





అర్థవీడు : బోగోలులో అలరించిన చిన్నారుల నృత్యం, సభకు హాజరైన జనం

తేనేటి విందులో శిద్దా

కంభం, న్యూస్‌టుడే : కంభం టౌన్ బ్యాంకు అధ్యక్షుడు రావూరి జనార్దన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి రమేష్ సోదరుల గృహంలో శనివారం మంత్రి శిద్దా రాఘవరావు తేనేటి విందులో పాల్గొన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, కంభం, అర్థవీడు, బేస్తవారపేట, రాచర్ల, గిద్దలూరు, కొమరోలు మండలాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రావూరి జనార్దన్ ఇంటిలో మంత్రి శిద్దా

వెలుగొండ స్వామికి పూజలు

వెలుగొండ (కొనకనమిట్ల), న్యూస్‌టుడే: వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మి అలివేలుమంగా సమేత స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కొండపై కొలువుదీరిన లక్ష్మమ్మ ఆలయంలో పూజాదికాలు జరిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈవో చెన్నకేశవరెడ్డి, ఆలయ ఛైర్మన్ కాశిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గ్యాస్ సమాచారం

కంభం : స్థానిక రంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 4 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకురాలు కనక దుర్గాదేవి తెలిపారు. **బేస్తవారపేట :**అనితా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 30 వరకు నమోదు చేసుకున్న వారికి ఆదివారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకురాలు దేవదానమ్మ తెలిపారు. **అర్థవీడు:** జగదీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 06 వరకూ నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకుడు రఘురామ్‌రెడ్డి తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఉరుసు

కొమరోలు, న్యూస్‌టుడే : కొమరోలు అలహాజ్ హజరత్ సయ్యద్ మహబూబ్ సుభానీ అబ్దుల్‌ఖాదర్ జిలానీ స్వామి దర్గా గంధ ఉరుసు మహోత్సవం శనివారం ఉదయంతో ముగిసింది. శుక్రవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రసంగించారు. ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు మౌలాలి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎస్. వెంకటనాయుడు, మాజీ సర్పంచి ఎన్. చిన్న సుబ్బరాయుడు, బాదం గోపాల్, స్థానిక నాయకులు వెంగయ్యచౌదరి, చిన్నవెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తెల్లవారుజామున ఎంపీటీసీ సభ్యుడు మౌలాలి గృహం నుంచి గుర్రంపై గంధం తీసుకొచ్చారు. అనంతరం ఉదయం గంధం, ట్రాక్టర్‌పై జెండాలతో గ్రామోత్సవం నిర్వహించారు. పకీర్ల డప్పు కీర్తనలతో ఊరేగింపు దర్గాకు చేరుకుంది.



కొమరోలులో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఏపీజీబీలో డిపాజిట్లపై అధిక వడ్డీ

గౌతవరం (రాచర్ల) న్యూస్‌టుడే : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో డిపాజిట్లు చేసుకునే ఖాతాదారులకు, సీనియర్ సిటిజన్లకు అన్ని బ్యాంకుల కన్నా అధిక వడ్డీరేట్లు చెల్లిస్తున్నట్లు మేనేజర్ వీవీఎన్ శర్మ అన్నారు. శనివారం సాయంత్రం గౌతవరం గ్రామంలో నాబార్డ్ సౌజన్యంతో ఏపీజీబీ ఆధ్వర్యంలో బ్యాంకు పథకాలు, ఖాతాదారులకు అందిస్తున్న సేవలపై సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రచారం చేశారు. బ్యాంకు ద్వారా గృహరుణాలు తీసుకునే వారికి ఫిబ్రవరి వరకు ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి సురక్ష, ప్రధాన మంత్రి జీవనజ్యోతి పథకాలలో సభ్యులుగా చేరి ప్రమాద మరణాలకు, సాధారణ మరణాలకు రూ. 2లక్షలు బీమా సౌకర్యం పొంద వచ్చునని తెలిపారు. బ్యాంకు సిబ్బంది వేణుబాబు, రేణుకేశ్వరరావు, వెంకటేశ్, తిమ్మయ్య, రాజు, బీసీలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



ఇంద్రజాల ప్రదర్శన ఇస్తున్న బృంద సభ్యులు

THE EENADU WAY CLASSIFIEDS

AGRIBUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

రొయ్యలు (ఓనామి) ఏకౌంట్ అయిన స్పాట్ క్యాష్‌కి కొనబడును. రైతులు, మీడియేటర్స్, మేత (Feed) కెమికల్స్ వ్యాపారస్తులకు పెట్టుబడి సౌకర్యం కలదు. 7306233333

మా వద్ద హోమాలకు, దహన కార్యక్రమాలకు సరిపడా శ్రీగంధం కొమ్మలు 1 అంగుళం నుండి 3 అంగుళాల వరకు హోల్‌సేల్‌గా అమ్మబడును. ✆ 81850 37777.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles- Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

B-Marts, Schools, Collegess 160 పైగా Softwares గల కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆసక్తి గల వారు సంప్ర: 9494093932, 9121091270.

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

BUSINESS OFFER

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్ర॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

శ్రీ అన్వయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73973 21499, 99401 39053.

రిసార్ట్స్, రియల్ ఎస్టేట్ & టూరిజం ద్వారా (M/F) ఎవరైన విద్యా వయస్సుతో నిమిత్తం లేకుండా స్వల్ప పెట్టుబడితో రోజువారి ఆదాయం. సం॥ 9059794446/ 9603255581.

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

శ్రీవాసవి క్యాండిల్స్ మార్కాపురం కొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు 700/- సంపాదన. అచ్చు మైనము అమ్ముతాము. తయారైన క్యాండిల్స్ కొంటాము. ✆ 8367554858.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇనిస్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంఛైజీ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 9666696796 / 9666696085.

Bosch కంపెనీ కొరకు జిల్లాలో ఏరియాలవారీగా డీలర్స్ కావలెను. మరియు ఎకౌంటెంట్ కావలెను. సంప్ర: 94405 36040, 90635 00222.

కాంట్రాక్టర్లకు శదవకావశం **తార్ అమ్మబడును.** BULK మరియు Drums శ్రీసిద్ధివిఘ్నేశ్వర రూరల్‌గోడౌన్స్ వేజెండ్ల తెనాలి గుంటూరు రోడ్. ✆ 98484 98629, 99516 03997.

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజినైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 96424 58892.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

ANU దూర విద్య ద్వారా ఎట్టి విద్యార్హత లేకుండా B.A, B.Com, B.Sc, MA, M.Com, M.Sc All గ్రూప్స్‌లో చేరుటకు సంప్ర: శ్రీలక్ష్మీ శ్రావణి డిగ్రీ కాలేజి, ఒంగోలు. సెల్: 9966789074, 8331847522.

FINANCIAL SERVICES

SHARES

Lowest Brokarage in NSE/MCX: Yearly 6000 Brokarage లేదా 20 per trade. 10 days Trading classes. Ramu 720 720 4400.

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortunecreditservices.com

HEALTH CARE

ACUPUNCTURE

థైరాయిడ్, PCOD, నడుం నొప్పులకు ఆక్యుపంక్చర్ చికిత్స కోర్సులకు ట్రైనింగ్ ఇవ్వబడును. అమృత ఆక్యుపంక్చర్ 5/3, చంద్రమౌళీనగర్, గుంటూరు. ✆ 99128 92096.

AYURVEDIC

అన్ని రకముల క్యాన్సర్స్‌కి కేరళ ఆయుర్వేద మరియు పిల్లల కొరకు, సెక్స్ సమస్యలు, కిడ్నీ, పసరుతిత్తిలో రాళ్ళు, గర్భసంచి గడ్డలు ఆపరేషన్ లేకుండా పరిష్కారం. Cell: 8074906299.

HOME NEEDS

MOSQUITO SCREENS

Fiber Glass Netlon Designer Mosquito Screens Elegent Colour Detachable Washable. Free Estimation. Durga Prasad. Ph:0863-2254111, 98495 69111.

దోమలా? మీ ఇంటి కిటికీలకు, తలుపులకు మెష్‌లు, అల్యూమినియం మెష్‌డోర్‌లు, కర్టెన్‌రాడ్స్ & కర్టెన్‌లు, గ్లెయింట్స్... గణేష్. ✆ 99495 25123.

INDUSTRY

గుళ్ళాపల్లి గ్రోత్ సెంటర్‌లో 84 సెంట్ల విస్తీర్ణములో 99 HP పవర్, 2800 చ.అడుగుల గోడౌన్ Sale/ lease కు ఉన్నది. సంప్ర: 9849813059.

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Maddikatla Subbaiah S/o Maddikatla Seelaiah Ex-Army, S.No: 6489478H, R/o Gowthavaram (V), Racherla (M), Prakasam Dt, A.P Here by Declare that my wife's Name was Changed from "G.Siva Kumari" (Old Name) to " Maddikatla Siva Kumari" (New Name) as per Aadhar Card.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

హస్తసాముద్రికము (హ్యాండ్‌రీడింగ్) ద్వారా మీ భవిష్యత్తుకు చెందిన కొన్ని ముఖ్యమైన విషయాలను నాకు సాధ్యమైనంతవరకు చెప్పగలను. అప్పికట్ల వెంకటేశ్వర్‌రావు, సిద్ధాంతి, తెనాలి. ✆ 94414 52404

PEOPLE CARE

OLD AGE HOME

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, కాకాని, కొత్త బైపాస్, కొప్పురావూరు, JKC రోడ్‌లో ప్లాట్లు అ/కొ సం॥ (జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత). Ph: 94927 70739.

హైదరాబాద్‌లో తూప్రాన్‌పేట్, గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, తుర్కయాంజాల్, మంగలపల్లిలలో ప్లాట్లు కొనబడును. ✆ 9849688626

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

రాజధాని అమరావతి రాయపూడి మందడం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడికి అతి దగ్గరలో గ॥ 7500/- అపార్ట్‌మెంట్ ప్లాట్ 15 లక్షలు. బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

2 BHK Flat, ఒంగోలు - రామ్‌నగర్ 8వ లైనులో రిమ్స్ ఎదురుగా గణేష్ నిలయం అపార్టుమెంట్ నందు 1185 Sq.Ft. కారు పార్కింగ్‌తో అమ్మకం. ✆ 98855 73453, 83094 66008.

HOUSE FOR SALE

275 Sq.y 6251 Sft 3 Storied Building E/F, 100% Vasthu in 3rd Lane Rajendra Nagar Guntur-6 (2 Car Parking) Contact: 8142806353

LAND FOR SALE

అమరావతికి 2kmల దూరంలో మెయిన్‌రోడ్ ఫేస్ 12 ఎకరముల పొలం గుంటూరురోడ్‌లో అమ్మకమునకు కలదు. ✆ 93900 97114.

మైనంపాడులోని 5సం॥ల సపుకుల తోట 3 ఎకరముల విస్తీర్ణములో కలది. అమ్మబడును. 90% బార్లు తెగును. కావలసినవారు సంప్ర: 9440622766.

PLOT FOR SALE

నూతన రాజధాని అమరావతి నందు CRDA (LP. No.26/2017) చ॥గ॥ 7,999/- మాత్రమే బ్యాంక్‌లోన్ స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయం. ✆ 99497 92229, 89777 79917

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతంలో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

గుంటూరు కాకాని, నంబూరు, కొప్పురావూరు, గోరంట్ల, నల్లపాడు, వెంగళాయపాలెం, తెనాలి, hydలో అన్ని వెంచర్లలోని ప్లాట్స్, పొలాలు, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కొనబడును. A1 రియల్ ఎస్టేట్, Regd 188/05. ✆ 88858 85544

గుంటూరు విజయవాడ హైవేకి దగ్గరలో సాఫ్ట్‌వేర్ జోన్‌కి ఆనుకొని CRDA అప్రూవల్‌తో SRM, VIT 220 అ॥ల రోడ్‌కి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ 70% బ్యాంక్‌లోన్‌తో స్పా.రి॥ 96422 90414.

గుంటూరు సిటీ నందు పొన్నూరురోడ్ శ్రీచైతన్య ఠాగూర్ జూనియర్ కాలేజ్ ఎదురు మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 1016 చదరపు గజముల కమర్షియల్ స్థలము షాపింగ్ కాంప్లెక్స్‌లకు, మోటర్ షోరూమ్‌లకు, ఇతర కమర్షియల్‌కు అనువైన స్థలము చుట్టూ 8 అడుగులు కాంపౌండ్‌వాల్, డస్ట్‌పుల్లింగ్ చేసిన 2 కల్వర్ట్స్, 2 పెద్ద గేట్లతో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న స్థలము అమ్మకమునకు కలదు. ✆ 93941 02664, 95732 68961.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అభివృద్ధి చెందుతున్న మంగళగిరి దగ్గర CRDA LPNO: 3/2017 తో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లలో ప్లాట్స్ & విల్లాస్ 60% లోన్‌తో స్పా.రి కలవు. ✆ 99082 27609.

7 లక్షలు కలది 6.10 లక్షలు మాత్రమే. అమరావతి కొత్త రైల్వే లైన్‌కు 2 KM, ఔటర్‌కి 100 మీ, ఐకాన్ బ్రిడ్జికి 2 KMలో సొంత ఇంటి స్థలం. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

పొదిలి గ్రామంలో బస్టాండు ఎదురు లైనులో వివేకానంద లేడీస్ హాస్టల్‌కు ఎదురుగా 100 గ॥ స్థలం (2సెంట్లు) అమ్మకమునకు కలదు. ✆ 83092 79774, 86396 44829

గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో ఇళ్ళకు ఆనుకొని 200 చ॥గ॥ (నాలుగు సెంట్లు) 1లక్ష 70వేలు Spot Registration మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్ర. ✆ 99664 30025.

CRDA LP 6/2017 విజయవాడ కంచికచర్ల దగ్గర్లో NH-9 హైవే రింగ్‌రోడ్ ఇళ్ళకు ఆనుకొని బ్యాంక్‌లోనుతో స్పాట్ /వాయిదాపద్ధతిలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో ✆ 90320 63116.

250అ॥ల క్యాపిటల్ ఇన్నర్ రింగ్‌రోడ్‌కు దగ్గరగా CRDA అనుమతితో 150ఎ॥ల మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఓపెన్‌ప్లాట్స్ & విల్లాస్ లోన్ కలదు. స్పా॥రి॥ 97014 86924

విజయవాడ CRDA పరిధిలో 5 లక్షలకే 125 చ.గ. (32x35) ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు లక్షా యాభైవేలు చెల్లించి మిగిలినది బ్యాంకు వాయిదాలు. ✆ 98480 73387.

TOLET

ఒంగోలు కర్నూలు రోడ్‌లోని Tip-Top రెసిడెన్సీలో లాడ్జింగ్ టైపు TV & A/c కలిగిన రూమ్‌లు నెలవారీ అద్దెలకు ఇవ్వబడును. Ph: 9866133175.

COMMERCIAL

ఒంగోలు మంగమూరు రోడ్డు మరియు VIP రోడ్డు మధ్యలో ఉమా మహేశ్వర కాలేజీ ప్రక్కన గల రెండు అంతస్థుల బిల్డింగ్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. Ph: 95731 62122.

SECONDS SALE

160KV కమిన్స్ కంపెనీ జనరేటర్ మంచి రన్నింగ్+కండిషన్ గలది అమ్మబడును. సంప్ర: SBMC ఆఫీస్, ఒంగోలు. Ph: 08592-233393, 8309888408.

JOBS

Wanted Sales Executives for Aayu Copper Bottles. Exp in Home Appliances. CV to krishna_machiraju@yahoo.co.in ✆ 8096688198

Looking for Nursing Care & Physiotherapists for Elders. Salary 8k to 25k. Contact 93929 29268.

Wanted T.S.I for Nandana Foods (Spices) minimum Experience required in This field. ✆ 94926 62624, nandanafoodsmanagement@gmail.com

Recruiting for International & Domestic Calling Pay Scale 8k to 16k walk in from 9th Jan to 15th Jan 9:00-18-00hrs. Ex cellar info services, IT Park, Autonagar, Phy Care Building, 1st floor, Mangalagiri ✆ 95159 46581

లలితా బ్రాండ్‌రైస్ ఒంగోలుకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్ (టాలీ), స్టోర్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, అప్పి ఆటో డ్రైవర్స్, డెలివరి బాయ్స్ కావలెను. మంచిజీతం. 9885741410.

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లో పని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9652432483

కో-ఆపరేటివ్ సొసైటీ నందు ఉద్యోగ అవకాశాలు కలవు. అ: 10-మాస్టర్ డిగ్రీ. Techno Finit Solutions, లక్ష్మీపురం, గుంటూరు. ✆ 90303 15618, 90303 15620.

ప్రముఖ Jr. కాలేజి నందు పనిచేయుటకు ఎంప్లాయిస్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + T.A, D.A. Age: 22 సం॥లు ఆపై. సంప్ర: 8074350407, 9948964777.

కుమార్ రైస్ & జనరల్ స్టోర్స్ లాయర్‌పేట, సాయిబాబా గుడి వద్ద షాపునందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర: 9849144424, 7893488877.

Ongole Branch Kolors Health care Pvt.Ltd నందు Health counselors females కావలెను. అర్హత: Graduate. Ph: 7995995996, 7995995994.

ఒంగోలు మరియు పరిసర ప్రాంతాల్లో మార్కెటింగ్ చేయుటకు స్త్రీలు/ పురుషులు కావలెను. Qly: 10th, Inter. సంప్ర: 8985223538, 9133097269.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సం॥లు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

కళ్యాణ్ ఆక్వా & మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ ఇ॥ప్రై॥లి॥ గుళ్ళాపల్లి, మద్దిపాడు, ప్రకాశం జిల్లా నందు పనిచేయుటకు H.R.మేనేజర్, మైక్రోబయాలజీ (కెమిస్ట్రి, బయోసైన్స్), ITI, డిప్లమో (ఫిట్టర్స్, ఎలక్ట్రికల్), వారు కావలెను. సంప్ర: 9052602710, 9989623608, Email: plant@kalyanaqua.com

రోబాల్‌సర్ ఫర్నిచర్స్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. Qly: 10th లేదా ఇంటర్ Age: 20 సం॥ నుండి 35 సం॥ సంప్ర: 9849462952, 8106643579 (గుంటూరు)

To Be Continued On Page 7

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.96 పై॥
★ నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర

బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)


హైదరాబాద్-86, కర్నూలు-86, విజయవాడ-86, తూర్పు, పశ్చిమ గోదావరి-84, చిత్తూరు-70, నెల్లూరు - 79, విశాఖపట్నం - 82, గుంటూరు -86, ఒంగోలు - 88.

ఇంప్రెసివ్ అవార్డులకు ఎంపిక

చీరాల, న్యూస్‌టుడే : పోలీసు శాఖలో రాష్ట్రస్థాయిలో ఇచ్చే పబ్లిక్ ఇంప్రెసివ్ సర్వీస్ అవార్డుకు చీరాల గ్రామీణ స్టేషన్‌కు చెందిన ఇద్దరు ఎంపికయ్యారు. ఈపూరుపాలెం పోలీసుస్టేషన్‌కు చెందిన ఈ. చంద్రపాల్ అనే కానిస్టేబుల్, ఏ. ప్రసాద్ అనే హోంగార్డులు విధి నిర్వహణలో ధైర్య సాహసాలు, అంకితభావం ప్రదర్శించినందుకు వారికి ఈ అవార్డులు ఇవ్వనున్నారు. రామాపురం వద్ద విధులు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు సముద్రంలో అలల తాకిడికి కొట్టుకుపోతుండగా వారిని కాపాడారు. చంద్రపాల్, ప్రసాద్ వారిని ఒడ్డుకు తీసుకొచ్చి ప్రాథమిక చికిత్స అందించి వారి వాహనంలో చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. దీన్ని త్వరలో డీజీపీ చేతుల మీదుగా అందజేస్తారు.

విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

ఈనాడు పెళ్ళిపందిరి.నెట్ ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం నేడు



ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలను చూసుకోవటం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవటంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు.

సుందరం ఫొటో స్టూడియో, అచలానంద ఆశ్రమం ఎదురుగా, మంగమూరు రోడ్, ఒంగోలు. ఫోన్ నెంబర్ 9121160131, 8008550216. లేదా మీ వివరాలను వాట్సాప్ 8008550216 నంబర్‌కు పంపిచవచ్చు. ఈ కార్యక్రమానికి నూతక్కి సోమసుందరరావు సహకారం అందిస్తున్నారు.

వరుడు లేక వధువులకు సంబంధించిన కార్డు సైజ్ ఫొటో, గుర్తింపు కార్డు జిరాక్స్ (ఆధార్/ఓటర్/పాన్/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్టు) తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

● ఎస్పీ సత్యఏసుబాబు



ట్రాక్టర్‌కు రేడియం స్టిక్కర్ అతికిస్తున్న ఎస్పీ సత్యఏసుబాబు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ట్రాక్టర్ చోదకులు విధిగా నిబంధనలు పాటించాలని ఎస్పీ సత్యఏసుబాబు ఉద్బోధించారు. రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అంటించే ప్రత్యేక డ్రైవ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. గత ఎనిమిది నెలలుగా ప్రతి నెలా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, సమావేశాల్లో నిత్యం ప్రమాదాలపై సమీక్షిస్తూ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తు చేస్తున్నామని అన్నారు. 2016లో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 569 మంది మరణిస్తే, 2017లో జరిగిన ప్రమాదాల్లో 523 మంది మరణించారన్నారు. గత కొన్నాళ్లుగా తీసుకున్న చర్యలతో ప్రమాదాల్లో మరణాల సంఖ్య కొంత మేరకు తగ్గించగలిగామనీ, దీన్ని మరింతగా తగ్గించాలన్నదే తమ ధ్యేయమన్నారు. గత ఏడాది జరిగిన మరణాల్లో 67 మంది ట్రాక్టర్ల ప్రమాదాల కారణంగా మృతి చెందితే, మొత్తం మరణాల్లో ఇవి 12 శాతం ఉన్నాయన్నారు. ప్రతి ట్రాక్టర్ డ్రైవర్ విధిగా నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సంకల్పించారు. అందులో భాగంగా ఎన్‌హెచ్ఏఐ తోడ్పాటుతో ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అంటిస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. జేసీ నాగలక్ష్మి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. పలువురు గాయాలతో వైకల్యం బారిన పడుతున్నారన్నారు. ఆ పరిస్థితిని అధిగమించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఉప రవాణా కమిషనర్ సి. హెచ్. వి. కె. సుబ్బారావు, ఒంగోలు డీఎస్పీ బి. శ్రీనివాసరావు, ట్రాఫిక్ డీఎస్పీ వేణుగోపాల్, ఎన్‌హెచ్ఏఐ అధికారి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథుల చేతుల మీదుగా ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అంటించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తామని ఎస్పీ సత్యఏసుబాబు ట్రాక్టర్ డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు.



రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ సత్యఏసుబాబు

పీటీసీ ప్రధానాచార్యులుగా హుస్సేన్

● విజిలెన్స్‌కు రామాంజనేయులు బదిలీ

ఒంగోలు నేరవిభాగం: ఒంగోలు పోలీసు శిక్షణ కళాశాల(పీటీసీ) ప్రధానాచార్యులుగా డి.సి. హెచ్. హుస్సేన్ నియమితులయ్యారు. ఈయన సీఐడీలో అదనపు ఎస్పీగా పనిచేస్తూ ఒంగోలు పీటీసీకి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఒంగోలు పీటీసీ ప్రధానాచార్యులుగా పనిచేస్తున్న జి. రామాంజనేయులును డిప్యుటేషన్‌పై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి బదిలీ చేస్తూ డీజీపీ ఎం. మాలకొండయ్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

18న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని స్థానిక పాత జడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 18వతేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో కైలాష్ గిరీశ్వర్ తెలిపారు. స్థానిక సంస్థలకు నిధులు, విధులు కేటాయించాలని కోరుతూ గత నెల 7న జరగాల్సిన జడ్పీ సర్వసభ్య సమావేశం అర్ధంతరంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఆ నేపథ్యంలో స్థానిక సంస్థల సంక్షరణే లక్ష్యంగా జడ్పీ అధ్యక్షుడు ఈదర హరిబాబు తర్వాత జరిగే జడ్పీ సర్వసభ్య సమావేశం వరకూ మౌన దీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ సారి జడ్పీ సమావేశాన్ని మధ్యాహ్నం వరకూ మాత్రమే నిర్వహించనున్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌తోపాటు కాలుష్య, మైనింగ్, మత్స్యశాఖ, ఐసీడీఎస్‌లపైనా సమీక్ష జరపనున్నారు. ప్రశ్నోత్తరాలతోపాటు, జిల్లాను ఓడీఎఫ్ ప్రకటనపైనా చర్చించనున్నారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 5, 2018 విజేతలు


1. బి. రోహిత, గుర్రంగూడ, హైదరాబాద్; 2. డి. రామ దుర్గ, గుంటూరు; 3. పి. ఎన్. వి. లక్ష్మి, రాజమహేంద్రవరం; 4. లక్ష్మి, ఒంగోలు; 5. ఎన్. భూలక్ష్మి, కొండ్రుపాడు, ఖమ్మం; 6. ఎం. లక్ష్మి, అనంతపురం; 7. ఆర్. ప్రవీణ, చిన్నవాల్తేరు, వైజాగ్; 8. వి. సునీత, విజయవాడ; 9. కె. అరుణ, నెల్లూరు; 10. ఎన్. రోజా, చిన గంట్యాడ, గాజువాక. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

ఓర్పులేని మనిషి నూనె లేని దీపం లాంటివాడు

మంచి మాటలు

విద్య నీడ లాంటిది. మన నుంచి ఎవరూ వేరు చేయలేరు

ఆయన కలం.. నేలమ్మ నేలమ్మా అంటూ పరవశింపజేస్తుంది.. ఒకటే జననం.. ఒకటే మరణమంటూ ఉత్తేజపరుస్తుంది.. వచ్చిండే.. వచ్చిండే అంటూ తెలంగాణ యాసలో చిందులు వేయిస్తుంది. దేవుడు వరమందిస్తే నే నిన్నే కోరుకుంటానంటూ ఊహల పల్లకిలో మనల్ని ఊరేగిస్తుంది. ఇలా అక్షరాలతో మెరుపులు కురిపించగల సినీ రచయిత, సాహితీవేత్త సుద్దాల అశోక్‌తేజ. 2003లో ఠాగూర్ చిత్రంలోని నేను సైతం గీతానికి జాతీయ స్థాయిలో ఉత్తమ గీత రచయిత అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల స్వచ్ఛభారత్ అంబాసిడర్‌గానూ వ్యవహరిస్తున్నారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం సభల్లో పాల్గొనేందుకు శనివారం ఒంగోలుకు వచ్చిన సందర్భంగా 'న్యూస్‌టుడే'తో పలు అంశాలపై ముచ్చటించారు.



అఆ లు వేరుగావు

- సినిమా సమాజానికి ప్రతిబింబం
- కాలంతో మారడం సహజం
- సినీ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే

మాది కమ్యూనిస్టు పార్టీతో అనుబంధం ఉన్న కుటుంబం. ఆ క్రమంలోనే మాదాల రంగారావు, నల్లూరి వేంకటేశ్వర్లు(అన్న), టి.కృష్ణ తదితరులతో చాలా కాలంగా పరిచయం ఉంది. మా అబ్బాయి ఇక్కడే ఆదర్శ కళాశాల(ఇప్పుడు లేదు)లో చదువుకున్నాడు. ప్రకాశం రచయితల సంఘం వారు వీలున్నప్పుడల్లా నన్ను పిలిచి సాహిత్య ప్రసంగాలు ఇప్పిస్తారు. ఇక్కడి నుంచి వచ్చిన సినిమా కళాకారులందరూ నాకు మంచి మిత్రులు. ముఖ్యంగా వందేమాతరం శ్రీనివాస్ నేను- జర్నీ సినిమాకు చేసిన పాటలు మా ఇద్దరికి మంచి పేరు తెచ్చాయి.

మనమందరం తెలుగువారం

రాష్ట్రాలు వేరైనా.. అధికార వర్గాలు వేరైనా మనమందరం తెలుగువారం.. అ..ఆలలో అమ్మ భాషలో మార్పు ఉండదు. తెలుగు నుడికారంలోని పల్లవి ఒక్కటే. మన తల్లిభాషకు యాస శ్వాస లాంటిది. వచ్చిండు.. వచ్చాడు.. లాంటి మాండలికాలు. మనకు ప్రాణం లాంటివి.. వాటిని కాపాడుకుంటూ మనం తెలుగు భాషను ముందుకు తీసుకువెళ్లాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు జానపద సాహిత్యాన్ని, సంస్కృతిని కాపాడుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి. విజయవాడలో సైకిబాబా రాకను అడ్డుకోవడం బాధాకరం. శత్రువులకు సైతం అన్నం పెట్టి ఆదరించి తెలుగు జాతి మనది. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుదాం.

మార్పును ఆస్వాదించాలి

మా చిన్నతనంలో మా ఊర్లో ఒకే ఒక పంచాయతీ రేడియో ఉండేది. దాంట్లోంచి సాలూరు రాజేశ్వరరావు స్వరపరిచిన 'ఓ యాత్రికుడా.. శిథిల జీర్ణ పర్ణశాల..' అనే పాట వస్తే ఆనందంగా వినేవాళ్లం. ఇప్పుడు నేటి తరం చిన్నారులు, యువతకు ఆ పాటను వినిపిస్తే వింటారా! కాలంతోపాటు కళ మారడం సహజం. అంతమాత్రం చేత ఇప్పటి పాటలు మాకు అర్థం కావడం లేదనడం సమంజసం కాదు. మనకు అర్థంగాని పాటలే నేటి తరం చిన్నారులు టక టకా పాడేస్తారు. ఆఫ్రికా, ఆస్ట్రేలియాలో వచ్చే ట్యూన్స్ కూడా ఇట్టే పట్టేస్తున్నారు. మనం ప్యాంట్లు వేసుకున్నాం. ఇది కాలరీతి. దాంతోపాటు మనమూ మారాలి. ఇప్పుడు కూడా చాలా చిత్రాల్లో అద్భుతమైన పాటలు రావడం మీరు గమనిస్తూనే ఉన్నారు. సినిమా అనేది ఎక్కడి నుంచో ఊడిపడదు. మన సమాజానికి ప్రతిబింబం. అప్పట్లో అలాంటి చిత్రాలను ప్రజలు ఆదరించారు. ఇప్పట్లో ఇలాంటి వాటిని ఆదరిస్తున్నారు. ప్రజలు ఆదరించేవే నిర్మాతలు తీస్తారు. కళాకారులు చేస్తారు. అనాడు చిత్రపరిశ్రమ కళాత్మకమైన వ్యాపారం. నేడు వ్యాపారాత్మక కళ.

ప్రతిభ ఉంటేనే గుర్తింపు

చిత్ర పరిశ్రమలోకి ఎవరైనా రావచ్చు. చాలా మంది అనుకుంటున్నట్లు ఇక్కడ ఎవరూ గాడ్ ఫాదర్లు ఉండరు. ప్రతిభ ఉంటే రాణిస్తారు. లేకపోతే ఇంటికి వెళతారు. ఇందిరాగాంధీ సిఫారసు చేసినా తొలి రోజుల్లో అమితాబ్ బచ్చన్‌ను పరిశ్రమ ఆదరించలేదు. తర్వాత ఆయన స్వీయ ప్రతిభతో రాణించారు. మా గురువు దాసరి నారాయణరావు చిత్ర పరిశ్రమలో కొన్ని వందల మంది కళాకారులను తయారు చేశారు. ఆయన ఎప్పుడూ ఒకే మాట చెబుతూ ఉండేవారు 'ఇంత మందిని నిలబెట్టగలిగిన నేను.. నా కొడుకును మాత్రం కథా నాయకుడిని చేయలేకపోయా' అనే వారు. ఇంత కంటే పెద్ద ఉదాహరణలు ఇంకేం ఉంటాయి చెప్పండి.

జీవితం విలువైంది

ఇటీవల వివిధ కారణాలతో చాలా మంది విద్యార్థులు, మహిళలు ఆత్మహత్యలు చేసుకోవడం కలచి వేస్తోంది. అలాంటి భావాలు ఉన్నవారు స్థిమితంగా ఆలోచిస్తే... కుటుంబాలు విషాదమయం కావు. ఒక్క క్షణం ఖేదం.. ఒక్క క్షణం మోదం.. ఇదే జీవితం. ప్రజాకవి కాళోజీ 'ఉదయం రాదని భావించడం నిరాశ.. ఎప్పుడూ ఉదయమే ఉండాలని కోరుకోవడం దురాశ' అంటారు. జీవితంతో పోరాడుతూ ఉంటే ఏదో ఒక రోజు విజయం నిన్ను వరిస్తుంది.





పచ్చబొట్టు చెదిరింది

గుర్తుందా.. మొన్నటి వరకూ ఒంగోలు- కర్నూలు రోడ్డు ఏళ్లనాటి పచ్చని చెట్లతో గుబురుగా ఉండేది. కనీసం రోడ్డు పక్కన ఉన్న ఇళ్లు కూడా కనిపించని విధంగా పచ్చదనం పరుచుకుని ఉండేది. ఇప్పుడు చూడండి.. విస్తరణ పనుల్లో భాగంగా చెట్లను నరికేయడంతో ఇలా రహదారి విశాలంగా కనిపిస్తున్నా.. ఇప్పుడంతా బోసిపోయినట్లు ఉందని చాలా మంది తలచుకుంటున్నారు.

– ఫొటోలు: వై.వి.సత్యనారాయణ



సృజనో యువ

తరగతి గదిలో అందరిలో ఒకరిగా ఉంటే గుర్తింపు ఏముంటుంది..! ప్రథముడిగా ఉంటే ఆ కథే వేరుగా ఉంటుంది. అలాగని ఆ గుర్తింపు ఊరికే వచ్చేస్తుందా..! రానే రాదు.. పాఠ్యాంశాల నుంచి బోధనేతర అంశాల్లోనూ ఎప్పుడూ తానేంటో నిరూపించుకోవాలి. పుస్తకాల నుంచి నేర్చుకున్న అంశాలకు తనదైన ఆలోచనలు జోడించి.. సరికొత్త విజ్ఞానానికి.. ఆవిష్కరణకు మేధను వేదిక చేయాలి. కొందరు ఇంజినీరింగ్ విద్యార్థులు ఈ దిశగా ఓ అడుగు ముందుకు వేశారు. నేర్చుకున్న పాఠ్యాంశాల ఆధారంగా కొత్త ఆవిష్కరణలు రూపొందించారు. సామాన్యుల అవసరాలే లక్ష్యంగా పరికరాలు తయారు చేసి భళా అనిపించుకుంటున్నారు.

-న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

- ఆకట్టుకుంటున్న ఆవిష్కరణలు
- ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ

సౌరశక్తి ద్వారా డిస్టిల్డ్ వాటర్ తయారీ



- ప్రాజెక్టు పేరు: పిరమిడ్ సోలార్ స్టిల్
- విద్యార్థులు: ఆర్.గోపి, నరేంద్రనాథ్, సుమంత్, సతీష్
- పనితీరు: పిరమిడ్ ఆకారంలో తయారు చేసిన పరికరంపై సౌరశక్తి ఫలకలను ఏర్పాటు చేశారు. దానిలో ఉప్పునీరు పోస్తే.. నీరు ఆవిరై డిస్టిల్డ్ వాటర్ తయారవుతుంది. ఈ నీటిని బ్యాటరీలకు, పరిశ్రమల అవసరాలకు వినియోగించవచ్చు. ప్రస్తుత విధానం కంటే సౌరశక్తి ద్వారా తాము రూపొందించే డిస్టిల్డ్ వాటర్ తక్కువ ఖర్చుకే అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు.

లిఫ్ట్ లేకున్నా..ఎక్కేలా...



- ప్రాజెక్టు: మ్యానువల్లీ ఆపరేటెడ్ స్టెయిర్స్ క్లయింబింగ్ ట్రాలీ
- విద్యార్థులు: వెంకట మారుతి, రాజశేఖర్ రెడ్డి, ఫణీంద్ర
- పనితీరు: బహుళ అంతస్తుల భవనాల్లో పైకి వెళ్లేటప్పుడు సెప్ట్స్ ఎక్కాల్సి ఉంటుంది. వాటి మీద పైకి ఎక్కలేని పక్షంలో లిఫ్ట్ ద్వారా పైకి చేరుకుంటారు. లిఫ్ట్ లేని ప్రాంతాల్లో స్టెప్స్‌పై క్లయింబింగ్ ట్రాలీని అమర్చడం ద్వారా సులువుగా పైకి చేరుకోవచ్చు.

ఏ ప్రాంతంలోనైనా నడిచేలా..



- ప్రాజెక్టు: సిక్స్ లెగడ్ డైనమైటిక్ వాకర్
- విద్యార్థులు: వై.నాగేంద్రబాబు, ఎస్.మాధవ్, వై.రవితేజ
- పనితీరు: ఈ ప్రాజెక్టు చలన సిద్ధాంతం ఆధారంగా నడుస్తుంది. ఆరు కాళ్లతో ఏర్పాటు చేసిన ఈ పరికరం ఎత్తు, పల్లంగా ఉండే ఎలాంటి ప్రదేశాల్లోనైనా నడవడం సులువుగా ఉంటుంది. ప్రధానంగా మిలటరీ రంగానికి సంబంధించి యుద్ధ టాంకర్లకు ఈ విధానం అనుకూలం.

మనం లేకున్నా విద్యుత్తు మోటారు పని చేసేలా..

- ప్రాజెక్టు: ఆటోమేటిక్ వాటర్ ఫిల్లింగ్ డొమెస్టిక్ అప్లికేషన్స్
- విద్యార్థులు: ఉదయకిరణ్, జయంత్, తేజ, గిరీష్
- పనితీరు: గ్రామాలు, నగరాలకు ఏదోక సమయంలో నీరు వదులుతారు. ఆ సమయంలో నీటి కుళాయి కింద రెండు బక్కెట్లు ఏర్పాటు చేసి మోటార్‌కు లివర్ సాయంతో స్విచ్ ఆన్, ఆఫ్ అనుసంధానం చేస్తాం. ఒక దానిలో కుళాయి నీరు పడేలా చేస్తాం. దాంట్లో నీరు పడే కొద్దీ బక్కెట్ బరువై మోటారు తిరుగుతుంది. నీరు ఆగినప్పుడు బక్కెట్లో బరువు తగ్గడం ద్వారా మోటారు ఆఫ్ అవుతుంది. అలాంటి సమయంలో మనం ఇంటి దగ్గర లేకున్నా ఇబ్బంది ఉండదు.



వస్తు సామగ్రిని కత్తిరించుకునేలా...

- ప్రాజెక్టు: వైర్ ఎలక్ట్రో డిఛార్జి మిషనింగ్
- విద్యార్థులు: వంశీధర్, సాయి రేవంత్, ఎం.భరత్, అఖిల్, విజయ్
- పనితీరు: మనం యంత్రం ద్వారా ఏదైనా వస్తువును కత్తిరించాలన్నా, అందుకు అనుగుణంగా పని మనుషులు కావాలి. ఈ ప్రాజెక్టులో సన్నటి తీగను ఎక్కువ మోతాదులో వేడి చేస్తారు. తర్వాత ఏదైనా వస్తువును తీగ దగ్గరకు తీసుకువెళ్లి.. కావాల్సిన పరిమాణంలో కత్తిరించుకోవచ్చు. సమయం ఆదాతోపాటు ఎక్కువ మంది మనుషుల అవసరం కూడా ఉండదు. ఇది చిన్నతరహా పరిశ్రమలకు ఉపయోగకరం.



బలం ప్రయోగించకుండానే మరో ప్రాంతానికి

- ప్రాజెక్టు: స్కేట్ బోర్డు బై యూజింగ్ చైన్ డ్రైవ్
- విద్యార్థులు: సాయి, రవీంద్ర, అనిల్, నరసింహ
- పనితీరు: మనం సాధారంగా స్కేట్‌బోర్డుపై కాళ్లతో బలం ప్రయోగిస్తాం. ఈ ప్రాజెక్టులో స్కేటింగ్ నిమిత్తం చైన్ డ్రైవ్‌ను ఏర్పాటు చేస్తారు. తద్వారా నిర్ణీత పరిధి వరకూ బలం ఉపయోగించకుండానే మరో ప్రాంతానికి చేరుకోవచ్చు. పెద్ద వయస్సు వారికి ఇది ఉపయోగకరం. విమానాశ్రయం, కళాశాలలు, పరిశ్రమల వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవచ్చు.



అవి దారి చూపుతాయ్.. మనమే పరుగెత్తాలి...!

చదువుకు ఏదీ అడ్డంకి కాదు.. ఇష్టంగా కష్టపడి చదివితే విజయం అదే వరిస్తుందని నిరూపించారు ఒంగోలు గాంధీరోడ్డుకు చెందిన అవినాష్ వూటుకూరి. గత ఏడాది డిసెంబరు 17న సింబయోసిస్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అఖిల భారత స్థాయిలో ఎంబీఏ కోర్సుకు జరిగిన స్నాప్ పోటీ పరీక్షల్లో 99.9965 పర్సంటైల్‌తో మొదటి ర్యాంకు సాధించి భళా అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పోటీ పరీక్షలకు సిద్ధమైన విధానంపై 'న్యూస్‌టుడే' కథనం.



వూటుకూరి అవినాష్

- స్నాప్ పోటీ పరీక్షలో ఒంగోలు విద్యార్థి అవినాష్ ప్రతిభ
- 99.9965 పర్సంటైల్‌తో అంతర్జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే

పదో తరగతి, ఇంటర్మీడియెట్‌లో మంచి మార్కులతో ముందుకు సాగిన నేను బీటెక్ చెన్నై విట్ ఇంజినీరింగ్ కళాశాలలో పూర్తి చేశా. అనంతరం 'స్నాప్', 'క్యాట్' పోటీ పరీక్షల్లో ర్యాంకు సాధించాలన్న లక్ష్యంతో మొదటగా చెన్నైలోని పలు పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాలకు వెళ్లా. చివరగా ఇంటికి వచ్చి ఒంగోలులోనే నాలుగు నెలలు తర్ఫీదు పొందా. ఇలాంటి పోటీ పరీక్షలు కాలంతో పోటీ పడి చదవాల్సినవి. నిత్యం రాత్రి రెండు గంటల వరకూ చదువుకుని.. మళ్లీ ఉదయాన్నే 4.30 గంటలకు లేచి కూర్చొని చదివేవాణ్ని. ఈ పరీక్షల్లో రాణించాలని క్వాంటిటేటివ్ యాప్టిట్యూడ్, ఆంగ్లం, లాజికల్ రీజనింగ్, అర్థమెటిక్, వర్తమాన వ్యవహారాలపై మంచి పట్టు సాధించా. ఇలాంటి పరీక్షల్లో ఏటా ఏదో ఒక కొత్త అంశాన్ని పేర్కొంటూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తారు. అందుకే నేను మొదట నాకు తెలిసిన వాటికి ఆన్‌లైన్‌లో సమాధానాలు ఇచ్చిన తర్వాత.. తెలియని ప్రశ్నలకు సమయం వెచ్చించాను. తద్వారా మైనస్ మార్కులు వీలైనంతగా తగ్గించుకోగలిగాను. క్యాట్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నా.

గణితం ముఖ్యం

సుమారు 50 వేల నుంచి 70 వేల వరకూ పోటీ ఉండే ఇలాంటి పరీక్షలకు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకూ ఉండే గణితంపై మంచి పట్టు ఉంటే తొలిమెట్టు ఎక్కినట్లే. గతంలో నేను అబాకస్ తరగతులకు వెళ్లి ఉండటం నాకు ఇప్పుడు బాగా ఉపయోగపడింది. కోచింగ్ సెంటర్‌లో పరీక్షకు ఎలా సన్నద్ధమవ్వాలన్న దానిపై ఒక దారి చూపుతారు. అక్కడి నుంచి కాలంతో పోటీ పడుతూ మనమే పరుగెత్తాలి. గణితంతోపాటు గత రెండేళ్లలో జరిగిన వర్తమాన వ్యవహారాలు(కరెంట్ అఫైర్స్)పై అవగాహన పెంచుకోవాల్సి ఉంటుంది.

వార్తా పత్రికలు

తెలుగు మాధ్యమం నుంచి రావడం వల్ల ఆంగ్ల పదాలకు అర్థాలు తెలియక ఇబ్బంది పడ్డా. ఆంగ్ల వార్తా పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకున్నా. వీటితోపాటు గతంలో జరిగిన స్నాప్, క్యాట్ పరీక్షలకు సంబంధించి నమూనా ప్రశ్నపత్రాలను సేకరించి నా బలమెంతో చూసుకున్నా. క్యాట్‌లో కూడా సీటు వస్తుందనే ఆశతో ఉన్నా.

బ్యాంకు రుణాలు ఉన్నాయి

ఇలాంటి విశ్వవిద్యాలయాల్లో సీటు సాధిస్తే బ్యాంకుల నుంచి విద్యార్థులకు రుణాలు కూడా వస్తున్నాయి. నిబద్ధతతో చదువు పూర్తి చేస్తే ఆకర్షణీయమైన జీతంతో మంచి ఉద్యోగంలో స్థిరపడవచ్చు. 'క్యాట్' ఫలితాల తర్వాత ఎంబీఏ ఎక్కడ చేరాలన్న విషయాన్ని నిర్ణయించుకుంటా. ఆరోగ్యంగా ఉండి చదువుకుంటున్నా అంటే మా గురువుల ప్రోత్సాహంతోపాటు అమ్మా నాన్న తోడ్పాటే కారణం.

పేదింట క్రీడాదీపం..!

- పవర్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్న అమర దీపిక
- ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే

కటిక పేదరికం.. వసతులు అందనంత దూరం.. కస్తూర్బాలో చదువు.. కానీ, ఇవేవీ తన ప్రతిభకు అడ్డు కాదని నిరూపించుకుంటున్నారు ఎం.నిడమలూరుకు చెందిన అమర దీపిక. క్రీడల ఆసరాగా ఇక్కట్లను జయించడమే లక్ష్యంగా, ప్రభుత్వ ఉద్యోగ సాధనతో తల్లిదండ్రుల ప్రోత్సాహకానికి సార్థకత చేకూర్చడమే ధ్యేయంగా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటుతూ భళా అనిపించుకుంటున్నారు.

ఎం.నిడమలూరుకు చెందిన అమర దీపిక కుటుంబానికి ఆది నుంచీ కష్టాలే. తండ్రి నాగేశ్వరరావు పోలియో బాధితుడు. ఇతరుల్లా పని చేయలేని ఆయన- స్థానికంగా కిరాయికి ఆటో నడుపుతుంటారు. ఇంటిని చక్కదిద్దే పనిలో తలమునలై ఉండే తల్లి సుమతి కూలికి వెళితే వచ్చే డబ్బులే కుటుంబ పోషణకు దిక్కు. దాంతో అమర దీపికతోపాటు ఆమె అక్కను వారు కస్తూర్బా పాఠశాలలోనే చదివించారు. ఆర్థిక పరిస్థితుల రీత్యా ప్రాథమిక దశలోనే చదువు మానేసిన అన్న వలస కూలీగా బేల్దారి పనులకు హైదరాబాద్ వెళ్లాడు. ఇంటి పరిస్థితులు ఇంత దయనీయంగా ఉన్నా.. అవేమీ అమరదీపికలోని ప్రతిభకు అడ్డుగా నిలువలేకపోయాయి.



తల్లి సుమతి, తండ్రి నాగేశ్వరరావుతో అమరదీపిక

రత్నాన్ని సానబట్టారు

ఒంగోలులోని జాతీయ వ్యాయామ కళాశాల శిక్షకుడు భక్త ధ్రువుడు వద్ద పవర్ లిఫ్టింగ్‌లో శిక్షణ పొంది ప్రస్తుతం కె.బిట్రగుంట ప్రభుత్వ పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్న హెప్సీబా అమర దీపికలో పవర్ లిఫ్టర్‌కు ఉండాల్సిన లక్షణాలను గుర్తించి.. ఆ దిశగా ఆమెను ప్రోత్సహించారు. కుటుంబ పరిస్థితులపై కొసినంతా పవర్ లిఫ్టింగ్‌లో చూపారో ఏమో... అనతి కాలంలోనే ఈ క్రీడాకారిణి చక్కగా రాణించి పాల్గొన్న ప్రతి పోటీలోనూ స్వర్ణంతోపాటు ఏదో ఒక బహుమతిని సాధించడం అలవాటుగా చేసుకున్నారు. ముఖ్యంగా 2015-16, 2016-17 వరస ఏడాదుల్లో జరిగిన పాఠశాల క్రీడా పోటీల్లో రెండు స్వర్ణాలు సాధించి సత్తా చాటుకున్నారు. ఆపై కూడా పాల్గొన్న ప్రతి పోటీలోనూ పతకమే లక్ష్యంగా దూసుకుపోతున్న దీపిక- ఈ ఏడాది పాఠశాల క్రీడా పోటీల్లోనూ మరోసారి తన ప్రతిభను నిరూపించుకున్నారు. అంతకు ముందు జరిగిన జిల్లా పోటీల్లోనూ పతకాల మోత మోగించిన అమరదీపిక- గత డిసెంబరులో కృష్ణా జిల్లా జగ్గయ్యపేట వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-19 పోటీల్లో 72 కిలోల విభాగంలో స్వర్ణ పతకంతో సత్తాచాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. సికింద్రాబాద్‌లో జరిగిన జాతీయ పోటీల్లో తృటిలో స్వర్ణం కోల్పోయినా.. రజితంతో తానేంటో నిరూపించుకున్నారు.



డిసెంబరులో కృష్ణా జిల్లాలో జరిగిన 63వ రాష్ట్రస్థాయి పోటీల్లో అమర దీపిక

కుటుంబానికి అండగా ఉంటా

కస్తూర్బాలో చదివిన నాకు సింగరాయకొండ ప్రభుత్వ పాఠశాలలో క్రీడా కోటాలోనే సీటు వచ్చింది. అదే మాదిరి క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నా. నా తోటి వారిలో చాలా మంది మా గ్రామీణంలో కూలి పనులకు వెళుతున్నా.. మాది పేద కుటుంబమే అయినా నా తల్లిదండ్రులు నన్ను పవర్ లిఫ్టింగ్‌లో ప్రోత్సహించారు. ఉద్యోగ సాధన ద్వారా వారి ప్రోత్సాహానికి సార్థకత చేకూర్చడంతోపాటు కుటుంబానికి ఆర్థిక అండగా ఉంటా. నా ఎదుగదలలో పీఈటీ హెప్సీబా, కోచ్ భక్త ధ్రువుడు పాత్ర వెలకట్టలేనిది. – చాట్రగడ్డ అమరదీపిక

పొదుపు.. భాగ్యరేఖ

- చేతి వృత్తిపైనే ఆధారం
- అవకాశాలను అందిపుచ్చుకుంటేనే వెలుగు

ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడలేదు.. ఉన్నత చదువులు అసలే లేవు.. ఎదురైన ప్రతి సమస్యనూ ఓ పాఠంగా తీసుకున్నారు... వాటిని గుణపాఠాలుగా తీసుకుని 'పొదుపు'పొదుపు సాక్షిగా ముందుకు సాగారు. చిన్నతనంలో తల్లిదండ్రులు చేస్తున్న చేతి వృత్తిలోనే నైపుణ్యాలు సాధించారు. ఫేమ్ కర్రకు అందమైన ఆకృతులిచ్చారు. ఆ నైపుణ్యానికి 'ముద్ర' రుణం ఇంటికి నడిచొచ్చింది.. అటు పొదుపు రుణం.. ఇటు ముద్ర రుణం తోడుగా కళాత్మక వ్యాపారాన్ని విస్తరించే పనిలో ఉన్నారు ఒంగోలుకు చెందిన మల్లేశ్వరి.



కేన్ కుర్చీలు, ఊయలను తయారు చేస్తున్న మల్లేశ్వరి

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే

నగరంలోని బలరామ్ కాలనీకి చెందిన కె.మల్లేశ్వరి పదో తరగతి వరకూ చదువుకున్నారు. అప్పుడప్పుడూ తల్లిదండ్రుల వద్ద బుట్టలు, తట్టలు అల్లడం నేర్చుకున్న ఆమెకు.. చివరకు అదే బతుకుదెరువుగా మారింది. చిన్న వయస్సులోనే వివాహం కావడంతో ఉన్నత చదువులు అభ్యసించే పరిస్థితి లేకుండా పోయింది. ఆపై తల్లిదండ్రులు చేస్తున్న వృత్తిలోనే భర్త పని చేయడం మొదట్లో ఆమెకు కొంత కష్టమైంది. వివాహానంతరం కొంతకాలం ఆశించినంత రాబడి లేక ఆర్థిక సమస్యలతో, చేయడానికి మరో ఉపాధి లేక ఇబ్బందులు పడ్డారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, కుటుంబ అవసరాలు కుటుంబ జీవనానికి భారంగా మారాయి. ఇలాంటి సమయంలో 2011లో మల్లేశ్వరి మెప్మా పరిధిలో నడుస్తున్న కల్వరి ప్రేమ పొదుపు సంఘంలో సభ్యురాలిగా చేరారు. చైతన్య శిక్షణలు, అవగాహన కార్యక్రమాలతో పొదుపు విలువ తెలుసుకున్నారు. తల్లిదండ్రుల వద్ద నేర్చుకున్న కుల వృత్తిపైనే శ్రద్ధగా దృష్టి పెట్టారు.

ఏదో ఉపాధి దొరుకుతుందన్న ఆలోచన వీడి.. ఉన్న చేతి వృత్తిలోనే నైపుణ్యం సాధించిన మల్లేశ్వరి- ఇప్పుడు సుందరమైన కేన్ కుర్చీల తయారీలో మరింత రాణిస్తున్నారు. కేన్ కర్రతో (పేము కర్ర) ఊయల, కుర్చీలు, సోఫాసెట్లు, దివాన్‌కాట్లు, టీపాయ్‌లు తయారు చేస్తున్నారు. వెదురు కర్రతో వాల్ మ్యాట్‌లు, గంపలు, తడికలు, కోళ్లబుట్టలు, విసన కర్రలు, పూజకు వాడే ప్రత్యేక అలంకరణ బుట్టలు తయారు చేస్తున్నారు. స్థానిక బాపూజీ వాణిజ్య సముదాయం తూర్పు వైపు సెయింట్ థెరెసా ఉన్నత పాఠశాల ముందు తయారు చేసిన వస్తువులను విక్రయిస్తుంటారు. అసోం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి కేన్ కర్రను కొనుగోలు చేసి.. వాటితో అద్భుత కళారూపాలను తయారు చేస్తున్నారు. వీరి నైపుణ్యాన్ని చూసిన బ్యాంకులు ముందుకొచ్చి ముద్ర రుణంతో ప్రోత్సహించాయి. పెళ్లయిన కొత్తలో ఎన్నో సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు పడ్డా. వృత్తిలో నైపుణ్యం నా జీవితానికి బతుకుదెరువుగా మారిందని మల్లేశ్వరి చెబుతున్నారు. పొదుపు చేసుకోవడం, రుణం తీసుకోవడం.. క్రమం తప్పకుండా చేయడం వల్ల ముద్ర రుణం లభించిందని, ఇక ముందు ఆర్థిక క్రమశిక్షణతో జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటానని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

కరెంట్ అఫైర్స్

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

Q A

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has



other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.

'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, <u>but</u> he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of <u>no more</u> than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

దక్షిణ భారత సైన్స్ ప్రదర్శనకు తొమ్మిది మంది ఎంపిక

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: జనవరి మూడో తేదీ నుంచి అయిదో తేదీ వరకూ నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనలో జిల్లా నుంచి పాల్గొన్న 18 మంది విద్యార్థుల్లో తొమ్మిది మంది దక్షిణ భారత స్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపికైనట్లు డీఈవో సుబ్బారావు శనివారం తెలిపారు. వెంకట సాయి కుసుమ, శివాని పబ్లిక్ స్కూల్, ఒంగోలు (నాచురల్ వాటర్ ఫిల్టర్), టి.జయకృష్ణ, టి.ధనుష్, జడ్పీహెచ్ఎస్ కొనగానివారిపాలెం(స్వయం శుభ్ర మూత్రశాల), పి.మనోజ్, జడ్పీహెచ్ఎస్ ఈదుమూడి(బహుళ ప్రయోజనాలు- వ్యవసాయం), యోగి, గోపి జడ్పీహెచ్ఎస్ వేములకోట(టర్బో పాట్), ఉపాధ్యాయ విభాగంలో ఎం.ఎస్. మీరా జాన్(రివర్ క్లీనర్‌షిప్), ఎన్.నాగేశ్వరరావు జడ్పీహెచ్ఎస్ ఇసుకదర్శి(డిటెక్షన్ ఆఫ్ డ్రైవర్స్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ వెయికల్), గోపికాప్రియ జడ్పీహెచ్ కామేపల్లి(ఆల్కాహాల్ డిటెక్టర్), పి.కిషోర్ జడ్పీహెచ్ఎస్ ఇసుకదర్శి(ఆటోమేటిక్ రిగ్గింగ్ లేస్ ఓటింగ్ మెషిన్), క్రాంతి కుమార్ జడ్పీహెచ్ఎస్ మేదరమెట్ల(ఈజీ లెర్నింగ్ మెథడ్ ఆఫ్ మ్యాథ్స్) ఎంపికయ్యారన్నారు. వీరంతా ఈ నెల 8 నుంచి 11 వరకూ హైదరాబాదులోని సెయింట్ పాట్రిక్ పాఠశాలలలో జరిగే దక్షిణ భారత స్థాయి సైన్స్ ప్రదర్శనలో పాల్గొంటారని వివరించారు.

పోర్టుకు నేను వ్యతిరేకం కాదు

● మాజీ ఎంపీ చింతా మోహన్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రామాయపట్నం ఓడరేవుకు తాను వ్యతిరేకం కాదని తిరుపతి మాజీ ఎంపీ, కాంగ్రెస్ నాయకులు చింతా మోహన్ అన్నారు. శనివారం ఒంగోలు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తీర ప్రాంతంలో దుగరాజపట్నం, రామాయపట్నం పోర్టులతోపాటు మరో మూడు చోట్ల పోర్టులు అవసరమన్నారు. ఆ విషయాన్నే అప్పట్లో కేంద్ర ప్రభుత్వానికి తెలిపానని వివరించారు. ఓడరేవుల సాధనకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అన్ని రాష్ట్రాల్లో బడుగు, బలహీన వర్గాలవారు ముఖ్యమంత్రులుగా పనిచేశారని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రెండు సామాజిక వర్గాలే రాజ్యమేలుతున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవి (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారాస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO: ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, సాయంత్రం: 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

SONY PIX: **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

రాగి సాగులో మెలకువలు

రైతులు వాణిజ్య పంటలతో పాటు ఆహార పంటైన రాగిని కూడ సాగు చేసుకుంటే లాభాలు ఆర్జించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు సూచించారు.

★ రాగి పంటను రబీలో నీటి పారుదల క్రింద పండించవచ్చు. రాగిని ఇసుక నేలల్లో, బరువు నేలల్లో కూడా పండించవచ్చు. నీరు నిల్వ ఉండే భూములు పనికి రావు. రబీకి డిసెంబరులో విత్తుకోవచ్చు. 2.5 కిలోల విత్తనంతో ఐదు సెంట్లలో పెంచిన నారు ఎకరా పొలంలో నాటడానికి సరిపోతుంది. వెదజల్లే పద్ధతిలో ఎకరాకు నాలుగు కిలోల విత్తనం కావాలి.



అనువైన రకాలు: రత్నగిరి (పిఆర్ -1044), గోదావరి, చంపావతి (విఆర్ -708), భారతి (విఆర్-762), హిమ (విఆర్‌డబ్ల్యు-936) రకాలు అనువైనవి.

నాట్లు: 85-90 రోజుల స్వల్పకాలిక రకాలను సాగు చేసినప్పుడు 21 రోజుల నారు, 105-125 రోజుల దీర్ఘ కాలిక రకాలను సాగు చేసినప్పుడు 30 రోజుల నారు నాటుకోవాలి.

విత్తనం వెదజల్లే పద్ధతి: మెత్తగా తయారైన భూమిలో విత్తనాన్ని సమానంగా చల్లి బల్లతో గాని, చెట్టు కొమ్మతో గాని చదును చేయాలి. లేక పోతే విత్తనానికి తగినంత తేమ లభించక మొలకశాతం తగ్గుతుంది.

ఎరువులు: ఎకరానికి సరిపోయే ఐదు సెంట్ల నారుమడిలో 640 గ్రాముల నత్రజని, 640 గ్రాముల భాస్వరం, 480 గ్రాముల పొటాష్ నిచ్చే ఎరువులు వేస్తే మంచిది. ప్రధాన పొలంలో ఎకరాకు నాలుగు టన్నుల పశువుల ఎరువు, 12 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్ ఆఖరి దుక్కిలో వేయాలి. నాటిన 30 రోజులకు మరో 12 కిలోల నత్రజనిని పైపాటుగా వేసుకుంటే మంచి దిగుబడి వస్తుంది.

కలుపు నివారణ, అంతరకృషి: విత్తిన రెండు వారాల్లోపు ఒత్తుగా ఉన్న మొక్కలను తీసివేయాలి. నారు నాటుకు ముందు లేదా విత్తనం వెదజల్లే ముందు ప్లూక్లోరాలిన్ 45 శాతం లేదా పెండిమిథాలిన్ 30 శాతం ఎకరాకు లీటరు చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి కలుపును నివారించవచ్చు. నాటిన 25, 30 రోజులకు వెడల్పాకు కలుపు మొక్కల నిర్మూలనకు ఎకరాకు 400 గ్రా. 2,4-డి సోడియం సాల్ట్ (80 శాతం) పొడి ముందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, పొదిలి

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం
బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి
2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం
సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట
3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు
4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో
సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు
డి) ఏప్రిల్ మాసం
5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు
బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి
6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి
సి) ప్రక్క కొమ్మలు వస్తాయి
డి) ఆకులు తెల్లగా మారిపోతాయి
7. ఖరీఫ్‌సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైనసమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము
బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు
సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు
8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి –4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్ఓ–632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి
సి) గోగు డి) జనుము
9. ఆస్పర్జిల్లస్‌ఫ్లేవస్ అనే శిలీంధ్రం వేరుశనగ గింజలను ఆశిస్తే ఏ విషపదార్థమును ఉత్పత్తిచేస్తుంది?
ఎ) కాళహస్తి మెలోడి బి) అఫ్లోటాక్సిన్ సి) ఆస్పర్జిల్లస్ డి) ఫిల్లోడి

సమాధానాలు: 1) సి 2) సి 3) ఎ 4) డి 5) ఎ 6) ఎ 7) సి 8) డి 9) బి

–కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

కార్డుల తిరకాసు

● జన్మభూమి రేషన్ కార్డుల్లో లోపాలెన్నో ! ● లబ్ధిదారుల్లో ఆందోళన




ఎన్నో ఏళ్ల కల.. కాళ్లరిగితే ఎట్టకేలకు దక్కిన ఫలితం. తీరా ఇంటికెళ్లి పరిశీలిస్తే అన్నీ తప్పులూ తడకలే ! కార్డు పొందిన ఆనందం క్షణాల్లోనే ఆవిరవుతోంది. ఇదెక్కడో కాదు జన్మభూమి-మా ఊరు అయిదో విడతలో నూతన రేషన్‌కార్డులు పొందిన వారి వేదన. అందుల్లో దొర్లిన తప్పులతో ప్రజలు అవాక్కవుతున్నారు.



మంజూరైన కార్డును అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే:

ఈ నెల 2 తేదీ నుంచి జిల్లాలో జరుగుతున్న జన్మభూమి గ్రామసభల్లో అందజేస్తున్న నూతన రేషన్‌కార్డులో అన్నీ తప్పులో కన్పిస్తున్నాయి. ముఖ్యంగా కార్డులో నలుగురు కుటుంబ సభ్యులుంటే పేరు మాత్రం ఒకటే ఉండి మిగిలిన పేర్లు కన్పించడం లేదు. మరికొన్ని కార్డులకు పేర్లు ఉంటే ఫొటో ఉండదు. ఇంకొన్నింటిలో చిరునామాలు, ఇంటి నెంబర్లు.. ఇలా తిలా పాపం అన్నట్లు ఉంది పరిస్థితి. గ్రామంలో 15 కార్డులు అందజేస్తే అందులో 10 కార్డుల్లో తప్పులు కన్పిస్తున్న పరిస్థితి.



ఫొటో ఉండి పేర్లులేకుండా కార్డు ఇలా..



ఫొటో, పేర్లు లేకుండా ..

మళ్లీ జత చేయించుకోండి..

సంవత్సరాల తరబడి సమగ్ర సమాచారాన్ని అందజేసి కార్డుకు దరఖాస్తుచేసుకుంటే పేర్లు, ఫొటోలు లేకపోవడం వారిని విస్మయానికి గురిచేస్తోంది. ఇక దీనిపై అధికారులను అడుగుతుంటే మళ్లీ కార్యాలయానికి వచ్చి పేర్లు, ఫొటోలు జత చేయించుకోవాలని చెబుతున్నారని కార్డుదారులు అంటున్నారు. కార్డు వచ్చినా మళ్లీ కథ మొదటికి వచ్చిందని ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు.

కార్డు పొందినా ప్రయోజనం లేదు

- అంకయ్య, చీరాల



తప్పుల కారణంగా కార్డు పొందినా ప్రయోజనం లేదు. ముఖ్యంగా మా కార్డులో ఫొటో లేకపోవడంతో మాకు రేషన్ పొందే అవకాశం లేకుండాపోయింది. గతంలో కార్యాలయం చుట్టూ అనేకసార్లు తిరిగితే కార్డు చేతికొచ్చింది. చౌకధరల్లో బియ్యం వంటివి వస్తాయని ఆశపడ్డాం.

పేర్లు కన్పించడంలేదు

- వీరకుమారి, దేవినూతల



జన్మభూమి గ్రామసభలో కొత్త కార్డు పొందిన ఆనందం కాస్తా అంతలోనే ఆవిరైంది. నలుగురు కుటుంబ సభ్యులకుగాను కేవలం ఒకే పేరు మాత్రమే అందులో ఉంది. మిగిలిన పేర్లులేవు. ఇక రేషన్ అందుతుందో లేదో తెలియని పరిస్థితి. అధికారులను అడుగుతుంటే పేర్లు యాడింగ్ చేయించుకోవాలని చెబుతున్నారు.

రైల్లో రెడీమేడ్ వస్త్రాల పట్టివేత

❒ వలపర్ల వ్యాపారికి రూ.లక్ష జరిమానా

పట్నంబజారు, న్యూస్‌టుడే: బిల్లులు లేకుండా రైల్లో తరలిస్తున్న రెడీమేడ్ వస్త్రాలను శనివారం గుంటూరు వాణిజ్యపన్నులశాఖ అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా వలపర్లకు చెందిన వ్యాపారి వెంకటేశ్వరరావు బిల్లులు లేని ఈ వస్త్రాలను కోల్‌కతా నుంచి దిగుమతి చేసుకొంటున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఆశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.వేణుగోపాల్ తన సిబ్బందితో శనివారం గుంటూరు రైల్వేస్టేషన్‌లో నిఘా పెట్టి ఆ వస్త్రాలను పట్టుకున్నారు. సదరు వ్యాపారి నుంచి రూ.లక్ష అపరాధరుసుం వసూలు చేశారు. తనిఖీల్లో జీఎస్టీ ఆఫీసర్ ఎ.కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు. రైల్వేస్టేషన్లలో అధికారుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు.



గుంటూరు రైల్వేస్టేషన్‌లో అధికారులు పట్టుకున్న రెడీమేడ్ వస్త్రాలు ఇవే

వీఆర్‌లో ఉన్న కానిస్టేబుళ్లకు పోస్టింగులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా పోలీసుశాఖలో గత కొన్నాళ్లుగా వేకన్సీ రిజర్వులో ఉన్న కానిస్టేబుళ్లకు శనివారం పోస్టింగులు కేటాయిస్తూ ఎస్పీ సత్యఏసుబాబు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఖాళీలను బట్టి వారు కోరుకున్న ప్రాంతాలకు పోస్టింగులు, కానిస్టేబుళ్ల నుంచి హెడ్ కానిస్టేబుళ్లుగా ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన మరో ఏడుగురికీ శనివారం పోస్టింగ్‌లు కేటాయించారు. అదనపు ఎస్పీ ఉదయరాణి పాల్గొన్నారు.

16న ఉమ్మడి రాష్ట్రాల రాధాడి ఎడ్ల ప్రదర్శన

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కనుమ పండగ సందర్భంగా కొత్తపట్నంలో ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయి నాటు బండి రాధాడి ఎడ్ల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు జడ్పీటీసీ మాజీ సభ్యుడు సుబ్బారావు తెలిపారు. విజేతలకు మొదటి, రెండో, మూడో, నాలుగో బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీ సమయం పది నిమిషాలు, బండి మీద 2.50 క్వింటాళ్ల బరువు ఉంచుతామన్నారు. వివరాలకు 99481 24772లో సంప్రదించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

బయో సైన్స్ చదివిన వారికి మరిన్ని అవకాశాలు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: బయోసైన్స్ చదివిన వారికి రాష్ట్రంలో మరిన్ని అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ ఎస్.బి.ఎల్.మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కేంద్రం ఒంగోలుకు వచ్చిన ఆయన రాష్ట్ర అటవీ పర్యావరణశాఖ మంత్రి శిద్దా రాఘవరావును ఆయన నివాసంలో కలిశారు. బోర్డు చేపడుతున్న కార్యకలాపాలను మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ఉన్న అరుదైన వృక్ష సంపదను కాపాడుకుంటే మరెన్నో ఔషధాలు మానవాళి కోసం సిద్ధం చేయవచ్చన్నారు. ఇప్పటికే బయోసైన్స్ చదివిన వారిని, శాస్త్రవేత్తలను భాగస్వాములను చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 4,500 కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. కమిటీలతో ప్రజల్లోకి బయోసైన్స్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. ఇందుకోసం కార్యచరణ ప్రణాళికలు రూపొందించామన్నారు. వ్యవసాయం, ఉద్యానవనంపై ఆసక్తి ఉన్న వారికి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు రానున్నాయన్నారు. ఆ ప్రణాళికలను పరిశీలించిన మంత్రి శిద్దా రాఘవరావు.. లక్ష్యాల మేరకు కార్యక్రమాలు వేగవంతం చేయాలని సూచించారు.



మంత్రితో మాట్లాడుతున్న బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ మిశ్రా

జన్మభూమిలోకి సాధికార మిత్రలు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: సాధికార మిత్రలను ప్రతి గ్రామంలో జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలకు పరిచయం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ ఎం.ఎస్.మురళి వెలుగు సిబ్బందిని ఆదేశించారు. శనివారం రాత్రి ఆయన సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధికార మిత్రలు ప్రజల కోసమే పని చేయాల్సి ఉందని, దాని కోసం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులకు ఆయా ప్రాంతాల్లోని వారికి పరిచయం చేయాలన్నారు. బ్యాంకు అనుబంధ రుణాల మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టిసారించాలని, వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

ఎస్పీకి అభినందనలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో సంచలనం కలిగించిన బాలుడు గుర్రం ప్రణవ్ అపహరణ కేసును పక్కా ప్రణాళికతో ఛేదించినందుకు ఎస్పీ సత్యఏసుబాబుకు సుపరిపాలనా వేదిక ప్రతినిధులు అభినందనలు తెలిపారు. శనివారం ఎస్పీని ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు తాటిపర్తి గోపాల్‌రెడ్డి, సుంకర సాయిబాబా, రామచంద్రరావు, మాగులూరి నాగేశ్వరరావు, దేవకుమారి, వెంకటశేషయ్య తదితరులు ఉన్నారు.

అమ్మ తిట్టిందని...

❖ అలిగి వెళ్లింది.. అపహరణ కథ అల్లింది

❖ విద్యార్థిని అదృశ్యంలో వీడిన చిక్కుముడి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు నడిబొడ్డున ఉన్న పాఠశాల నుంచి అదృశ్యమైన ఏడో తరగతి విద్యార్థిని కేసులో గుట్టు వీడింది. సదరు విద్యార్థిని విజయవాడలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు- ఆమెను శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంగోలు తీసుకొచ్చారు. స్థానిక మంగమూరు రోడ్డులోని కాలనీకి చెందిన బాలిక ఏడో తరగతి చదువుతోంది. నగర నడిబొడ్డున్న పాఠశాలకు రోజూ సైకిల్‌పై వెళ్లి వచ్చేది. శుక్రవారం సాయంత్రం పాఠశాల నుంచి బయటకు వచ్చిన తనను గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో అపహరించుకుని వెళ్లినట్లు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. దీంతో హైరానా పడిన ఆమె కుటుంబీకులు ఒంగోలు తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే నగరంలో ఒక విద్యార్థి అపహరణకు గురై తృటిలో బయటపడి ఉన్నాడు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బాలిక ఉపయోగించిన సెల్‌ఫోన్ కాల్ వివరాలు సేకరించారు. వాటి ఆధారంగా బాలిక అప్పటికే విజయవాడలో ఉన్నట్లు గుర్తించారు. సదరు బాలిక తన చరవాణిని ఆపి వేయడంతో నిర్దుష్టంగా ఆమె ఎక్కడున్నదీ అర్థం కాలేదు. ఆమె చివరగా చేసిన ఫోన్ కాల్స్‌లో ఒక వ్యక్తితో పదే పదే మాట్లాడినట్లు గుర్తించారు. సదరు వ్యక్తి పొరుగు రాష్ట్రంలో ఉన్నాడు. తాను విజయవాడకు చెందిన వ్యక్తినేననీ, ఆ అమ్మాయి తనకు ఫోనులో పరిచయం తప్ప వ్యక్తిగతంగా పరిచయం లేదని చెప్పాడు. తాను విజయవాడ వచ్చినట్లు సమాచారం ఇచ్చిందనీ, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతం నుంచి తనకు ఫోన్ చేసినట్లు తెలిపారు. వెంటనే పోలీసులు రైల్వేస్టేషన్ ప్రాంతంలో తనిఖీలు చేశారు. అర్ధరాత్రి సమయంలో సదరు బాలికను గుర్తించి ఒంగోలుకు తీసుకువచ్చారు. అంట్లు తోమలేదని అమ్మ తిట్టడంతో తాను ఇంటి నుంచి అలిగి వెళ్లి అపహరణ అంటూ కట్టు కథ అల్లినట్లు బాలిక పోలీసుల విచారణలో అంగీకరించినట్లు సమాచారం. శనివారం ఉదయం సదరు బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

రాజ్యాధికారంతోనే సామాజిక న్యాయం

చీరాల, న్యూస్‌టుడే : దళితులు రాజ్యాధికారం సాధించినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమని ఆ దిశగా దళితులు కృషిచేయాలని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ పేర్కొన్నారు. శనివారం విజయనగర కాలనీలోని రుధిరక్షేత్రం వద్ద కారంచేడు సంఘటనలోని మృతవీరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ దళితులు ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలతోపాటు ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం సాధించాలన్నారు. రాష్ట్రాన్ని ఇప్పటివరకూ రెండు సామాజిక వర్గాలు మాత్రమే పాలించాయని చెప్పారు. తిరిగి తమకే అధికారం కావాలని ఆ సామాజిక వర్గాల నాయకులు ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఒకరు అభివృద్ధి తనతోనే సాధ్యమని, మరొకరు స్వర్ణయుగం తెస్తానంటూ పాదయాత్ర చేస్తూ అధికారం కోసం పోరాడుతున్నారని దుయ్యబట్టారు. స్వాతంత్ర్యం వచ్చి ఇంత కాలమైన 90 శాతం ప్రజలు రాజ్యాధికారానికి దూరంగానే ఉన్నారన్నారు. సామాజిక న్యాయం అంటే దళితులు ముఖ్యమంత్రి కావటమేనని స్పష్టం చేశారు. సమాజంలో కొద్ది శాతం ఉన్న వారు పాలన చేస్తూ కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికీ దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. వారు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం కోసం కృషిచేయాలన్నారు. త్యాగాలు చేసిన వారికి భవిష్యత్తులో మంచి రోజులు వస్తాయని చెప్పారు. అనంతరం కారంచేడు గేటు కూడలిలో ఉన్న అంబేడ్కర్, పూలే, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గోసాల ఆశీర్వాదం, కోటి జేమ్స్, భాస్కరరావు, పులిపాలి బాబురావు, పొదిలి ఐస్వామి, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం ప్రకటిస్తున్న దళిత సంఘాల నాయకులు

హాయ్! బుజ్జీ!!

బింబా బిమ్మో — అండమాన్‌లో సాహసాలు 4



బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు


3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!

చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!





కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

పాట.. సమాజానికి చైతన్య బాట

■ సుద్దాల అశోక్ తేజ

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: తెలుగు భాష అద్భుత అజంత భాష. ప్రపంచంలోని ఏ భాషవారైనా మన తెలుగులోని మాధుర్యాన్ని అందుకోలేరు. అందులోనూ పాట శక్తిమవంతమైన కళ. మనిషి మనసును సూటిగా తాకుతుంది. వారి హృదయాల్లో శాశ్వతంగా నిలుస్తుంది. పాటలు సమాజాన్ని కదిలిస్తాయి. చైతన్యానికి ప్రేరణనిస్తాయని సినీగీత రచయిత, జాతీయ పురస్కార గ్రహీత సుద్దాల అశోక్ తేజ తెలిపారు. జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కేశవస్వామిపేట తాతా లక్ష్మీ ప్రసాద్ కల్యాణ మండపంలో జరుగుతున్న సాహిత్య సభల్లో శనివారం రాత్రి ఆయన సాహిత్య ప్రసంగం చేశారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, డాక్టర్ సి.నారాయణ రెడ్డి, దాశరథి తదితరుల సాహిత్యాలను ప్రస్తావించారు. చలం, నండూరి సుబ్బారావు, కొనగాల వెంకటరత్నం లాంటి వారి సాహిత్య అనుభవాలను వివరించారు. రావు బాల సరస్వతి లాంటి గాయనీమణులు కంఠ మాధుర్యాల్లో ఒలికిన తెలుగు భాషా సొబగును వివరించారు. తెలుగులో వచ్చిన కవిత్వ చమత్కారాలకు మరేవీ సాటి కావన్నారు. పాట గురించి ప్రత్యేకంగా చెబుతూ పలు గీత చరణాలను ఆలపించారు. ప్రరసం అధ్యక్షుడు బి.హనుమారెడ్డి సభాధ్యక్షత వహించగా- డీఆర్వో ఎన్.ప్రభాకరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ ఆత్మీయ అతిథిగా, ఏపీ ప్రజానాట్య మండలి గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు విశిష్ట అతిథులుగా ప్రసంగించారు. సాహిత్యం సమాజానికి దిక్సూచిలాంటిదని చెబుతూ ఎప్పటికప్పుడు నవతరం సాహితీవేత్తలు, కవులు ఉద్భవించాలని ఆకాంక్షించారు. ప్రరసం కార్యదర్శి పొన్నూరు వెంకట శ్రీనివాసులు, కోశాధికారి యత్తపు కొండారెడ్డి మాట్లాడుతూ ఆదివారం రాత్రి 7గంటలకు జరిగే సభలో తెలుగు బాషోద్యమ సారథి కోట పురుషోత్తం(తిరుపతి) సాహిత్య ప్రసంగం చేస్తారన్నారు.




సాహితీ ప్రియులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సుద్దాల అశోక్ తేజ

కాగితం... ఇక గతం...!

(మొదటిపేజీ తరువాయి)

పారదర్శకత, ప్రజలకు అందించే సేవల్లో సౌలభ్యం, ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. ఈ ప్రక్రియ మొత్తం పూర్తి కావటానికి మార్చి ఆఖరు వరకు గడువు విధించారు.

ఇప్పుడు ఏం చేస్తున్నారు?

జిల్లా, మండలాలు, గ్రామ పంచాయతీల స్థాయిలో దస్త్రం పెట్టే ఉద్యోగులకు ఈ మెయిల్ ఐడీలను ఇస్తున్నారు. ఈ ప్రక్రియ జిల్లాస్థాయి వరకు దాదాపు పూర్తయింది. మండలాల్లోని తహసీల్దారు, ఎంపీడీవోలు, ఇతర ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులకు ఈ మెయిల్ ఐడీలను ఇస్తున్నారు. తరువాతి దశలో పంచాయతీ స్థాయిలో ఉండే వివిధ శాఖల ఉద్యోగులకు కూడా ఈ మెయిల్ ఐడీలు ఇస్తారు. ఇందుకోసం నిక్‌నెట్ ద్వారా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రామ పంచాయతీ స్థాయిలో నెట్‌వర్కును బలోపేతం చేసుకోవటంతోపాటు కంప్యూటర్లు, స్కానర్లు వారికి అందుబాటులో ఉన్న నిధుల నుంచి సమకూర్చుకుంటున్నారు. పంచాయతీ స్థాయి నుంచి మౌలిక సదుపాయాలను పటిష్ఠం చేసుకుని ఈ ఆఫీస్ వ్యవస్థను నడిపేందుకు సిద్ధమవుతున్నారు.

మండలాలకూ ర్యాంకింగ్

కొన్ని ప్రాధాన్యాంశాల పురోగతి తెలుసుకొనేందుకు ఇప్పుడు రాష్ట్రస్థాయిలో డ్యాష్‌బోర్డు విధానం అమలులో ఉంది. ఈ వ్యవస్థను జిల్లాస్థాయి వరకు విస్తరించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మార్చి ఆఖరుతో ఈ ఆఫీస్ వ్యవస్థను గ్రామస్థాయిలో బలోపేతం చేసి ఆ తర్వాత జిల్లాస్థాయిలో డ్యాష్‌బోర్డు ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నారు. తద్వారా మండలాలు, పంచాయతీల్లో ప్రజలకు సంబంధించిన అంశాలు పెండింగ్‌లో లేకుండా పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. ప్రస్తుతం రాష్ట్ర స్థాయి డ్యాష్‌బోర్డులో జిల్లాలకు ర్యాంకింగ్ ఇస్తున్నట్లే, జిల్లాస్థాయిలో మండలాలకు ర్యాంకింగ్ ఇస్తారు. ఈ వ్యవస్థ వల్ల జనం పనిపై ప్రతి ఒక్క ఉద్యోగిలో శ్రద్ధ కలుగుతుందనే భావన.

ఈ-కోర్టు అమలులోకి...

ఈ- ఆఫీస్ తరహాలోనే ఈ- కోర్టు అమలులోకి వచ్చింది. వివిధ కోర్టుల్లోని కేసుల వివరాలు కంప్యూటరీకరిస్తున్నారు. కోర్టుల్లోని కాగ్‌లిస్ట్ (కేసుల వాయిదా వివరాలు) తెలుసుకొనేందుకు వీలు కలుగుతుంది. ఆయా కోర్టుల పరిధిలోని తీర్పుల వివరాలను అందుబాటులోకి తీసుకు రానున్నారు. పోలీసు కేసుల దస్త్రాలను కోర్టులకు అనుసంధానించే ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. మార్చి ఆఖరులోగా అన్నిస్థాయిల్లోనూ అనుసంధాన కార్యక్రమాన్ని పూర్తి చేయటానికి సన్నాహాలు వేగిరమవుతున్నాయి. కాగిత రహిత పాలన పూర్తిస్థాయిలో అమలు చేయటంతోపాటు ప్రజలకు సంబంధించిన పనులు ప్రభుత్వ స్థాయిలో పెండింగ్‌లో లేకుండా సత్వరం పరిష్కరించాలన్నది ఈ పథకం ఉద్దేశం.

విద్యార్థులకు అఖిల ప్రియ పలకరింపు

కంభం, న్యూస్‌టుడే : జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక కందులాపురం కూడలిలో ఏర్పాటు చేసిన మానవహారాన్ని చూసి అమరావతి నుంచి నంద్యాల వైపు వెళుతున్న పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిల ప్రియ తన కారును ఆపారు. విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు అభివాదం చేశారు. విద్యార్థినులు ఆమెతో కరచాలనం చేసేందుకు పోటీపడ్డారు.



విద్యార్థులకు అభివాదం చేస్తున్న పర్యాటక మంత్రి అఖిల ప్రియ



కలెక్టర్ వినయ్‌చంద్, ఎస్పీ సత్యఏసుబాబులతో చర్చిస్తున్న జిల్లా జడ్జి ఎం.జి.ప్రియదర్శిని

27న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాక

(మొదటి పేజీ తరువాయి)

పునరావాసం, పరిహారం అందించే విషయమై చర్చిస్తున్నామన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కలెక్టర్ వి. వినయ్‌చంద్ మాట్లాడుతూ హైకోర్టు చీఫ్ జస్టిస్ పర్యటనకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.రాజా వెంకటాద్రి, డీఆర్వో డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, చీరాల డీఎస్పీ ప్రేమ్‌కాజల్, ఐసీడీఎస్ పీడీ సరోజిని, గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి కె.రాజ్యలక్ష్మి, డీఈవో సుబ్బారావు, చీరాల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, డీఎఫ్‌వో బి.జయచంద్రారెడ్డి, డిప్యూటీ సాంఘిక సంక్షేమశాఖ అధికారి మల్లికార్జున, హెల్ప్ సంస్థ ప్రతినిధి ఎస్‌వీఎస్ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బక్కచిక్కిపోయె... డొక్క లెండిపోయె...!

(మొదటిపేజీ తరువాయి)

కనిపించడం లేదు. ఒంగోలు జాతి గిత్త అంటే సగటు బరువు 1200 కిలోల వరకూ ఉంటుంది. ఇక్కడ పెంచుతున్న గిత్తల బరువు సగటు 450-500 కిలోలకు మించడం లేదు.

మేత.. గుత్తేదారుడి దయ...!

ప్రస్తుతం ఇక్కడి పశువులకు గత 11 రోజులుగా మేత లేదు. దాణా అయిపోయింది. మళ్లీ అడిగినా సరఫరా లేదు. పెద్ద ఆవులకు రోజుకు రెండు కిలోల వరకు దాణా కావాలి. చిన్న ఆవులైతే కిలో అవసరం ఉంటుంది. ఈ లెక్కన ఈ పశుక్షేత్రంలో నెలకు 15 వేల టన్నుల దాణా అవసరం ఉంటుంది. ఇక్కడ దాణాను సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వం ఓ గుత్తేదారుడికి అప్పగించింది. అందుకు ఏటా రూ. 10 లక్షల వరకు చెల్లిస్తోంది. మూడు నెలలకోసారి పశుక్షేత్రం సిబ్బంది సంబంధిత గుత్తేదారుడికి దాణా కావాలంటూ అర్జీ పెట్టుకుంటే పంపిస్తారు. అధికారులు అర్జీ పెట్టిన తర్వాత ఎన్నాళ్లకు మేత సరఫరా చేస్తారనేది గుత్తేదారుడి ఇష్టంగా మారింది. దీంతో అవసరానికి దాణాను అందించడం కష్టమై.., పశువులు అర్ధాకలితో అలమటిస్తున్నాయి.

◗ పచ్చగడ్డి పెంపకానికి ఇక్కడ 120 ఎకరాల భూమి ఉంది. ఈ భూమికి నీటి వనరు గుండ్లకమ్మే. కొద్దికాలంగా కరవు కారణంగా గుండ్లకమ్మలో నీరు రావడం లేదు. ఫలితంగా ఆరునెలలుగా పంటలేదు. ఓ వైపు గుత్తేదారుడి నుంచి దాణా లేకపోవడం, పచ్చగడ్డికి పంట లేని కారణంగా పశువులకు కడుపులు నిండడం లేదు.



పశుక్షేత్రం వద్ద ఉండే అరకొర మేతతో సరి...

నీరు... కానరాని వనరు..!

మేత లేదు. సరిపడా నీళ్లు కూడా దక్కడం లేదు. గుండ్లకమ్మలో నీళ్లు చేరినప్పుడు ఈ క్షేత్రంలోని మంచినీటి చెరువును నింపుతారు. ఈ నీటినే జీవాలు తాగుతుంటాయి. ఇప్పుడు ఆరు నెలలుగా నీళ్లు సరిగా అందడం లేదు. చెరువులో ఉన్న నీళ్లనే అరకొరగా సరిపెడుతున్నారు. భూగర్భ జలాలు తోడేందుకు రెండు బోర్లున్నా ఈ నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండడంతో తక్కువగానే వాడుతున్నారు. తాగునీటి వనరుల్లో నీళ్లు లేక, కొద్దికాలంగా కరవు నెలకొన్న కారణంగా మూగజీవాలకు దాహం తీరడం లేదు.

ఆ డబ్బు వస్తే... బాగుండేది...

ఈ పశుక్షేత్రం 2000 సంవత్సరానికి ముందు చీమకుర్తి సమీపంలో ఉండేది. దీనికి 263 ఎకరాల భూమి ఉండేది. ఇక్కడ గ్రానైట్ నిక్షేపాలు ఉన్నాయని గుర్తించడంతో ఈ భూమిని ఏపీఎండీసీ స్వాధీనం చేసుకుని, పశుక్షేత్రాన్ని చదలవాడకు తరలించారు. ఆ సమయంలో ఏపీఎండీసీ ద్వారా పశుసంవర్ధకశాఖకు రూ. 2.50 కోట్లు చెల్లించారు. ఈ డబ్బుతోనే భూమిని కొనడం, నిర్వహణ జరిగేది. ఈ డబ్బులు చాలవు, గ్రానైట్ నుంచి అధికంగా ఆదాయం వస్తున్నందున మరింత అధికంగా ఇవ్వాలని అప్పట్లో పశుసంవర్ధకశాఖ అధికారులు అడిగితే.., అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు(ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యేగా ఈదర హరిబాబు) మరో రూ. 2 కోట్లు ఇచ్చేందుకు మాట ఇచ్చారు. తరువాత ప్రభుత్వాలు మారడం, అధికారులు మారడంతో హామీ నెరవేరలేదు. ఈ నిధులను అందించగలిగితే పశుపోషణ సక్రమంగా సాగుతుందని కొందరు పేర్కొంటున్నారు. పశుక్షేత్రంలో పరిస్థితిపై పశువైద్యాధికారి వెంకట్రావును వివరణ కోరగా, దాణా కోసం ఇండెంట్ పెట్టామన్నారు. నీరు లేని కారణంగా పచ్చగడ్డి పెరగడం లేదని, తాగునీటికి, మేతకు కొద్దిపాటి ఇబ్బందులు ఉన్నాయన్నారు. సమస్యలను అధిగమించి మంచి ఆవులను ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు.

సోదర భావంతోనే శాంతిస్థాపన

పొదిలి,న్యూస్‌టుడే: సోదర భావంతోనే సమాజంలో శాంతి నెలకొంటుందని హైదరాబాద్ యూనివర్సల్ ఇస్లామిక్ రీసెర్చి సెంటర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బ్రదర్ షఫి, సిరాజుల్ రెహ్మాన్ అన్నారు. శనివారం రాత్రి... పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విశ్వశాంతికి ఇస్లాం పరిష్కారమార్గం, సామాజిక రుగ్మతలు - ఉత్తమ సమాజం అన్న అంశాలపై నిర్వహించిన బహిరంగసభలో ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడారు. నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అశాంతి కనిపిస్తోందన్నారు. శాంతి వైపు పయనించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఇస్లాం ఎప్పుడూ శాంతి సౌభ్రాతృత్వాలనే కోరుకుంటుందన్నారు. గీత, బైబిల్, ఖురాన్... ఈ పవిత్ర గ్రంథాల్లో ఏది చూసినా శాంతి మార్గమే కనిపిస్తుందన్నారు. సామాజిక రుగ్మతలు, వాటి పర్యావసానం, ప్రస్తుత సమాజం, ధార్మిక గ్రంథాలు ఏం చెబుతున్నాయి తదితర అంశలపై యువతకు అవగాహన కల్పించారు. సభకు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా జనం తరలివచ్చారు. పొదిలి యూత్ సభ్యులు ఏర్పాట్లు చేశారు.




సభలో మాట్లాడుతున్న సిరాజుల్ రెహ్మాన్, హాజరైన జనం

పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం

◆ మంత్రి శిద్దా రాఘవరావు

బోగోలు (అర్థవీడు), న్యూస్‌టుడే : పేదరికంలేని సమాజమే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని పర్యావరణ, అటవీశాఖ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. అర్థవీడు మండలంలోని బోగోలులో శనివారం నిర్వహించిన అయిదో విడత జన్మభూమి- మాఊరు గ్రామ సభకు ఆయన హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ ఓడరేవు వినయ్‌చంద్‌తో కలిసి వచ్చిన ఆయన మాట్లాడుతూ... ఎన్నడూ లేనివిధంగా జిల్లాలో గడిచిన మూడేళ్లలో అభివృద్ధి పనులు సాగాయన్నారు. జిల్లాలోని 1100 గ్రామాల్లో సుమారు 920 కిలోమీటర్ల సీసీ రహదారులు నిర్మించామని, 1300 కిలోమీటర్ల సీసీ రహదారులను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. తొలిదశగా రూ. వెయ్యి కోట్లతో పల్లెల్లో మంచినీటి సౌకర్యం కల్పించామని చెప్పారు. నాగార్జున సాగర్ కాలువ ద్వారా జిల్లాకు తాగు నీటిని అందించేందుకు రూ. 150 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి రూ. 450 కోట్లు అందాయన్నారు. తాగునీటి సమస్య, సీసీ రహదారుల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు త్వరలో అందజేస్తామన్నారు. స్థానిక ఎంపీపీ రవికుమార్ యాదవ్ మంత్రికి చేసిన వినతి మేర బోగోలులో మురుగు కాలువల నిర్మాణాలకు రూ. పది లక్షలతో ప్రతిపాదనలు చేస్తామని కలెక్టర్ వినయ్‌చంద్ తెలిపారు. కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ జన్మభూమి మాఊరు 5 విడతల సభల్లో అర్జీలు, ఇతర వినతుల మేర జిల్లా ప్రజలకు 15 లక్షల రేషన్ కార్డులు, 24 వేల పింఛన్లు, నియోజకవర్గానికి 2 వేల పింఛన్ల చొప్పున మంజూరు చేశామన్నారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ... వెనుకబడిన ప్రాంతమైన గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలన్నారు. అర్థవీడు మండలంలోని వెలగలపాయ, బొల్లుపలి పరిధిలోని అన్ని గ్రామాలకు తాగునీరు, సాగునీరుకు వెలుగొండ జలాలు అందేలా కాకర్ల ఆనకట్ట జలాశయం నుంచి లిఫ్ట్ ద్వారా నీటిని మళ్లించాలని కోరారు. సభలో నూతన రేషన్ కార్డులు, ఈపాస్ పుస్తకాలు, చంద్రన్న సంక్రాంతి కానుకను మంత్రి, కలెక్టర్, ఎమెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఆర్డీవో పెంచల కిశోర్, గిద్దలూరు అటవీశాఖ డీఎఫ్‌వో ఖాదర్‌బాష, గ్రామ సర్పంచి గీత, తహసీల్దారు ప్రసాద్, ఎంపీడీవో సుకుమార్, జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు, కలెక్టర్ వినయ్‌చంద్, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తదితరులు



హిమశ్రీ, కార్తికేయ, సాయికార్తీక్, రోహిత్ కుమార్‌రెడ్డి

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

ఒంగోలు క్రీడా విభాగం(కర్నూల్ రోడ్డు), న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని కోరమంగళ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న 25వ జాతీయ స్థాయి జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ప్రకాశం జిల్లా నుంచి నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఒంగోలుకు చెందిన కె. హిమశ్రీ(మంగమూరుడొంక) ఈప్పి విభాగంలో, జి. కార్తికేయ(కర్నూలు రోడ్డు), తోట వెంకట సాయికార్తీక్(మరాఠిపాలెం)లు ఫాయల్ విభాగం, పేర్నమిట్టకు చెందిన పి. రోహిత్‌కుమార్ రెడ్డి ఈప్పి విభాగంలో ఎంపికయ్యారు. గత అక్టోబరులో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలో వీరు పాల్గొని ప్రతిభ చూపారు. ఈ మేరకు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి వి. నాగేశ్వరరావు తెలిపారు.

నేడు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: జన్మభూమి సందర్భంగా గ్రామ సభలు జరిగే పాఠశాలలకు ఆదివారం సెలవు లేదని, గ్రామ సభలు జరిగే అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తప్పకుండా అమలు చేయాలని డీఈవో సుబ్బారావు తెలిపారు. ఎండీఎం అమలుకు సంబంధించిన వివరాలను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఉదయం వేళల్లో 5కే రన్‌లో పాల్గొనాలని ఆయన కోరారు.



నాదస్వరం, డోలు వాయిద్యాలతో త్యాగరాజ స్వామి ఊరేగింపు



కాకర్ల: త్యాగరాజ కీర్తనలు ఆలాపిస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న త్యాగరాజస్వామి నగరోత్సవం

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం ఒంగోలులో 80 సంవత్సరాల సంగీత చరిత్ర కలిగిన కోర్టు సెంటర్ త్యాగరాజమందిరం ఆధ్వర్యంలో శనివారం స్వామి వారి నగరోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. లాయర్‌పేటలోని త్యాగరాజ కుటీర్ నుంచి ప్రారంభమైన ఉత్సవం.. పూర్వకాలం నాటి ఊంఛా(యాచక) సంప్రదాయ పద్ధతిలో సాగింది. సీతా రామలక్ష్మణ సహితంగా స్వామి చిత్రపటం, విగ్రహాలను చేతుల్లో ఉంచుకుని, సంగీతాభిమానులు డోలు, సన్నాయి కళాకారులు 'ఎందరో మహానుభావులు' మొదలైన కీర్తనలు వినిపిస్తుండగా, పాదయాత్రగా ఊరేగింపు చేశారు. మందిర మేనేజింగ్ ట్రస్టీ పాంచాలవరపు రామచంద్రమూర్తి, స్వాతి దంపతుల సారథ్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ ఆచార్యులు స్వామి సత్యాత్మానంద, జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బొల్లాపల్లి వేంకట సుబ్బారావు, వ్యాపారవేత్తలు చలువాది బదరీ నారాయణ, గూడారామ్మోహనరావు, దేవతు వినోద్ కుమార్, నాదస్వర కళాకారుడు గుంటూరు మహేష్ బృందం, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధానోత్సవం...

కాకర్ల (అర్థవీడు), న్యూస్‌టుడే : కాకర్ల త్యాగరాజ పీఠం ఆవరణలో తితిదే ఆధ్వర్యాన శనివారం రాత్రి ప్రఖ్యాత వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి 171వ ఆరాధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. త్యాగరాజ స్వామి పూర్వీకుల నడియాడిన కాకర్లలో ఆయన ఆరాధన కార్యక్రమాలను పదేళ్లుగా తితిదే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల మరియు ఎస్వి. నాదస్వర పాఠశాల కళాకారులు నాదస్వరం, త్యాగరాజ కీర్తనలు ఆలాపించారు. అనంతరం భక్తులకు తితిదే ప్రసాదం అందజేశారు. త్యాగరాజ పీఠం ట్రస్టీ త్యాగరాయల్, పశుసంవర్ధక శాఖ కంభం ఏడీ నరసింహారావు, పలువురు పీఠం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



అద్దంకి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి దేవాలయాల్లో ఆదివారం ప్రత్యేకపూజలు జరుగుతాయి. పుబ్బ నక్షత్రం. షష్ఠి తిథి. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 50 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వేదపండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు.

- న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి)

అద్దంకి

తరలి వచ్చిన భక్తులు

పావులూరు (ఇంకొల్లు): పొలిమేర వీరాంజనేయ స్వామికి శనివారం విశేష పూజలు జరిగాయి ధనుర్మాసం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అర్చనలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అన్నప్రాసనలు, వాహన పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అలహరి రాంబాబు, రమేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ అన్నదాన సత్రం, పాటు ఆలయ ప్రాంగణంలోని వివిధ సామాజిక సత్రాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు నాగరాజుపల్లి రోడ్డులోని గృహాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటుపై స్థానిక మహిళలు శనివారం రాత్రి ఆందోళన చేపట్టారు. నాగరాజుపల్లి రోడ్డులోని ఓ పొగాకు ఫ్యాక్టరీ సమీపంలో ఇళ్లమధ్య మద్యం దుకాణం ఏర్పాటుకు యజమాని సన్నాహాలు చేస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న సమీప మహిళలు ఆందోళన చేశారు. పోలీసులు చేరుకొని పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు.



అద్దంకి : పట్టాదారు పాస్‌పుస్తకం అందజేత



బల్లికురవ : బీమా చెక్కును ఇస్తున్న ఎమ్మెల్యే రవికుమార్





పంగులూరు : కొండముంజులూరు సభలో రేషన్‌కార్డు అందజేస్తున్న హరిబాబు, గ్రామసభలో పాల్గొన్న ప్రజలు

పెట్టుబడులు లేని ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం

- ప్రశాంతంగా జన్మభూమి - మా ఊరు గ్రామసభలు

చిన్నకొత్తపల్లి (అద్దంకి), న్యూస్‌టుడే : పెట్టుబడులు లేని ప్రకృతి వ్యవసాయానికి రైతాంగం ప్రాధాన్యం ఇవ్వాలని వ్యవసాయశాఖ అందిస్తున్న సూక్ష్మపోషకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు మురళీకృష్ణ కోరారు. చిన్నకొత్తపల్లిలో శనివారం 5వ విడత జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఎంఈవో ఎన్.విజయకుమార్ అధ్యక్షత వహించారు. రైతులకు ఎరువుల పంపిణీ విషయమై పారదర్శకంగా జరిపేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నామని జేడీఏ అన్నారు. ఇందుకు ప్రతి రైతుకు భూసారపరీక్షల కార్డులను పంపిణీ చేశామన్నారు. కార్డు కాలపరిమితి మూడేళ్లని చెప్పారు. ఉద్యానశాఖ రైతులకు కల్పిస్తున్న ప్రయోజనాలను అద్దంకి ఉద్యానశాఖాధికారి డి.నవీన్‌కుమార్ వివరించారు. తాజాగా మీసేవ ద్వారా రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తహసీల్దారు పి.బ్రహ్మయ్య తెలిపారు. ఏవో కె.రమేష్‌బాబు, ఏఎస్‌వో అమరనాథ్, డాక్టర్ అవినాష్, అంగన్‌వాడీ పర్యవేక్షకులు శ్రీదేవి, గ్రామపెద్దలు మానం మురళీమోహన్ దాస్, వీఆర్వో రోశయ్య, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- మైలవరం జన్మభూమి- మాఊరు గ్రామసభకు ఎంపీడీవో సి.హేమాద్రినాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్పంచి భైరపునేని అంజమ్మ అధ్యక్షత వహించారు. ప్రభుత్వ పరంగా రైతులకు అందుతున్న రాయితీల గురించి ఏఈవో రిబ్కా వివరించారు. ఏపీఎం జి.వెంకటేశ్వర్లు, డాక్టర్ జయచంద్ర, ఎమ్మార్వై విజయశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- పట్టణంలోని 3, 10 వార్డుల్లో 5వ విడత జన్మభూమి- మాఊరు గ్రామసభలను శనివారం నిర్వహించారు. 3వ వార్డులో జరిగిన గ్రామసభకు టీవీ సాంబశివరావు, 10వ వార్డు గ్రామసభకు ఏఈ శ్రీరామ్మూర్తిలు నేతృత్వం వహించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.



సంతమాగులూరు : ఏల్చూరు గ్రామసభలో ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావును ప్రశ్నిస్తున్న నాయకుడు కోటిరెడ్డి

- ఏల్చూరు (సంతమాగులూరు) : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయకుండా, డంపింగ్ యార్డు ఏర్పాటు చేయకుండా ఓడీఎఫ్ గ్రామంగా ఏల్చూరును ఎలా ప్రకటిస్తారని స్థానిక నాయకుడు ఓరుగంటి కోటిరెడ్డి ప్రశ్నించారు. శనివారం ఇక్కడ జన్మభూమి-మాఊరు గ్రామ సభ నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. గ్రామంలో రెండు వేల కుటుంబాలుండగా మూడో వంతు కూడా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టలేదని కోటిరెడ్డి ఆరోపించారు. 550 మంది విద్యార్థులున్న జడ్పీ ఉన్నత పాఠశాలకు జూనియర్ కళాశాల ఉన్నతి కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని గ్రామ పెద్దలు కోరారు. ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, సర్పంచి వెంకటరెడ్డి, ఉప తహసీల్దారు శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు దుద్దాల గాలెయ్య, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, ఎంఈవో కోటేశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

- పాతమాగులూరు (సంతమాగులూరు) : పాతమాగులూరులో సర్పంచి చవల రాధాకృష్ణ అధ్యక్షతన శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, ఎంపీడీవో శ్రీనివాసకుమార్, ఎంపీటీసీ సభ్యుడు జిర్రా విజయబాబు, ఈవోపీఆర్‌డీ శ్యాంప్రసాద్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పాతమల్లాయపాలెం (బల్లికురవ) : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక మల్లాయపాలెం పంచాయితీ కార్యాలయం శనివారం జన్మభూమి -మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. సభకు హాజరైన ప్రజల సమస్యల గురించి స్వయంగా తెలుసుకున్నారు. అర్హులైన వికలాంగులు, వితంతువులు పింఛను కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల గురించి ఒంగోలు ఆర్‌డీవో కె.శ్రీనివాసరావు వివరించారు. ప్రభుత్వ భూమి వివరాలను సక్రమంగా పొందుపరిచేందుకు ఈ పాస్‌పుస్తకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. త్వరలో ప్రభుత్వ భూములకు జీపీఎస్ వ్యవస్థను అనుసంధానం చేసేందుకు శ్రీకారం చుడుతుందని తెలిపారు. ఎంపీపీ సారెదు పుల్లమ్మ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి రమణారావు, తహసీల్దారు సుధాకర్‌రావు, సర్పంచి బాలకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొప్పరపాలెం (బల్లికురవ) : కొప్పరపాలెంలో శనివారం 5వ విడత జన్మభూమి- మాఊరు గ్రామసభను ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి రమణారావు మాట్లాడుతూ నిధులు సమృద్ధిగా ఉన్న గ్రామాల్లో వసతులు మెరుగు పరచాలన్నారు. అనంతరం ప్రజలను నుంచి అర్జీలను స్వీకరించారు. సర్పంచి కోటా స్వప్న, మాజీ సర్పంచి, ఎంపీటీసీ ప్రత్తిపాటి అక్కయ్య తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కొండముంజులూరు (పంగులూరు) : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. శనివారం కొండముంజులూరులో నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మౌనదీక్షలో ఉన్నందున జిల్లా ప్రాదేశిక సభ్యురాలు కుక్కపల్లి పద్మ ఆయన ప్రసంగ పాఠాన్ని చదివి వినిపించారు. సభకు సర్పంచి చింతల విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. కొండముంజులూరు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈదర హామీ ఇచ్చారు. మండల ప్రత్యేకాధికారి బి.సింగయ్య, ఎంపీడీవో శ్యాంప్రసాద్, జన్మభూమి కమిటీ సభ్యులు రాజా, సహదేవుడు వెలుగు ఏపీవో అనూరాధ, మండల పరిధిలోని పలు శాఖల అధికారులు తమ శాఖల సేవల గురించి వివరించారు. 190 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, 53మంది డ్వాక్రా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల కింద రూ.9.86లక్షలు, 23 మందికి నూతనంగా రేషన్‌కార్డులను ఈదర, ఇతర ప్రజాప్రతినిధులు ద్వారా పంపిణీ చేయించారు.

- కల్లంవారిపాలెంలో సర్పంచి భవనం నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో తహసీల్దారు పి.పార్వతి, ఈవోపీఆర్డీ బి.రాంబాబు, గృహనిర్మాణ ఏఈ సుబ్బారావు, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏ.ఈలు రామ్‌కుమార్, బ్రహ్మయ్య, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు. పలు శాఖల అధికారులు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. 35 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, 23 మందికి వడ్డీలేని రుణాల కింద రూ.2.61 లక్షలు పంపిణీ చేశారు.

పేదల అభ్యున్నతే తెదేపా లక్ష్యం

పాతమల్లాయపాలెం (బల్లికురవ) న్యూస్‌టుడే : పేదల ప్రజల అభ్యున్నతి కోసమే తెదేపా నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే జి. రవికుమార్ అన్నారు. శనివారం మల్లాయపాలెంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి వీధికి వెళ్లి తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సర్పంచి అబ్బారెడ్డి బాలకృష్ణ పాల్గొన్నారు. ప్రతి వీధికి ఎల్‌ఈడీ దీపాలను అమర్చేలా ప్రతిపాదనలు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. మంచినీరు సక్రమంగా సరఫరా కావడంలేదని ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. మరికొన్ని సమస్యలను ఆయన దృష్టికి రావడంతో అందుబాటులో ఉన్న అధికారులతో చర్చించారు. ఈ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, మళ్లీ అవి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. తెదేపా నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మల్లాయపాలెం ఇంటింటికీ తెదేపా సభకు వస్తున్న ఎమ్మెల్యే రవికుమార్, అనుచరులు

అద్దంకి ఉద్యాన రైతుల సంఘం ఆవిర్భావం

అద్దంకి, న్యూస్‌టుడే : అద్దంకి, కొరిశపాడు, తాళ్లూరు, ముండ్లమూరు మండలాల్లోని 500 మంది రైతులతో 'అద్దంకి ఉద్యానరైతుల సంఘం' ఏర్పడిందని అద్దంకి ఉద్యానశాఖాధికారి డి.నవీన్‌కుమార్ వివరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఒనగూరే ప్రయోజనాలు, వాటి ఫలితాల్ను, రైతుల స్థితిగతుల గురించి వివరించారు. ఇకపై ప్రభుత్వ పరంగా అందే రాయితీల మొత్తాన్ని సంఘం ఖాతాలో వేయడానికే తొలి ప్రాధాన్యం ఇస్తారన్నారు. 75శాతం రాయితీ ఉంటుందని, రైతులు రూ.వెయ్యి సభ్యత్వంతో అందులో చేరవచ్చునని అన్నారు. వారు మూలధనం... ప్రభుత్వ పథకాలను పొందేందుకు వీలు కలుగుతుందన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రసన్నాంజనేయునికి పూజలు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో శనివారం భక్తులు విశేష పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు పెద్దఎత్తున ఆకుపూజలు, గోత్రనామార్చనలు చేశారు.. 150 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు పల్లకీసేవ చేశారు. ఈవో పి.కోదండరామిరెడ్డి, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.



వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న భక్తులు

- ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ఆవరణలో భవ్య ఆసుపత్రి ఆధ్వర్యాన ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్‌లు జె. .రవీంద్రబాబు, డాక్టర్ నజియా రోగులకు పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని ఈఓ కోదండరామిరెడ్డి ప్రారంభించారు. అద్దంకి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కుందుర్తి అనంతరామకృష్ణ సహకరించారు.

అద్దంకి

తెరపై ఈనాడు

అద్దంకి: కళామందిర్- ఎంసీఏ , శ్రీరామ-2 కంట్రీస్, వీఎన్ఎస్- హలో, మినీవీఎన్ఎస్- ఒక్కక్షణం

దివ్యదర్శనం భక్తుల ఆటో బోల్తా

● ఏడుగురికి గాయాలు



శింగర'కొండ' పైన బోల్తా పడిన ఆటో అంతరచిత్రంలో గాయపడిన బేబీ రాజు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండపైన ఉన్న లక్ష్మీనృసింహస్వామి దేవాలయానికి వెళ్లే దివ్యదర్శనం భక్తుల ఆటో ప్రమాదవశాత్తూ బోల్తాపడింది. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ప్రయాణిస్తుండగా ముగ్గురికి తీవ్రంగాను నలుగురికి స్వల్పంగానూ గాయాలయ్యాయని ఎస్సై ఎ.సుబ్బరాజు తెలిపారు. చిత్తూరు జిల్లా నిమ్మనపల్లి మండలానికి చెందిన భక్తులు నాలుగు దివ్యదర్శనం బస్సుల్లో శింగరకొండ క్షేత్రాన్ని దర్శించుకునేందుకు శనివారం సాయంత్రం వచ్చారు. ప్రసన్నాంజనేయుని పూజల అనంతరం ఒకే కుటుంబానికి చెందిన బేబీరాజు కుటుంబసభ్యులు ఏడుగురు స్థానిక ఆటోలో కొండపైకి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న ఆటో మలుపు వద్ద ప్రమాదానికి గురైంది. ఆటోలో ఉన్నవారంతా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిలో బేబీరాజు, పవన్, నిహారిక ఉన్నారు. స్వల్పంగా గాయపడిన వారిలో జయవర్ధన్, యక్షిత్‌సాయి, బొజ్జన్న శ్రీనివాసరావు ఉన్నారు. దివ్యదర్శనం బస్సుల గైడ్ నాగముని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



క్యాలెండరు ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

క్యాలెండరు ఆవిష్కరణ

బల్లికురవ, న్యూస్‌టుడే : మండలంలోని మల్లాయపాలెం గ్రామంలో శనివారం ఉపాధ్యాయులు తెలుగునాడు ఉపాధ్యాయు సంఘం క్యాలెండరును అద్దంకి ఎమ్మెల్యే జి. రవికుమార్ ఆవిష్కరించారు. ఆనంతరం ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

వెంకన్నబాబుకు పరామర్శ

కొండముంజులూరు (పంగులూరు) న్యూస్‌టుడే : కొండముంజులూరు సొసైటీ అధ్యక్షుడు బొప్పూడి వెంకన్నబాబు మాతృమూర్తి అన్నపూర్ణమ్మ శనివారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని జి.ప. ఛైర్మన్ ఈదర హరిబాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెంచుగరటయ్య, జడ్పీటీసీ సభ్యురాలు కుక్కపల్లి పద్మ, సర్పంచి విజయలక్ష్మి, మండల తెదేపా అధ్యక్షుడు చింతల సహదేవుడు, రాజా తదితరులు సందర్శించారు. నివాళి అర్పించారు. వెంకన్న బాబును పరామర్శించారు. అన్నపూర్ణమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

గ్యాస్ సమాచారం

అద్దంకి: వీఎస్ఎన్ఆర్. ఎంటర్‌ప్రైజెస్ (భారత్‌గ్యాస్), శ్రీరాధాకృష్ణ ఇండేన్ గ్యాస్ పంపిణీదారులు శుక్రవారం వరకు బుకింగ్ చేసుకున్న వారికి శనివారం సిలిండర్‌లు సరఫరా చేయనున్నారు. **కొరిశపాడు:** శ్రీ ఉమామహేశ్వర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ఈనెల 6వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సోమవారం సిలిండర్లు సరఫరా చేస్తారు. **బల్లికురవ:** స్థానిక హనుమాన్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 6 వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సోమవారం సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. **పంగులూరు:** పంగులూరు ఓందివ్యా ఇండేన్‌గ్యాస్ సిబ్బంది ఈనెల 07వరకు గ్యాస్ బుక్ చేసుకున్న ఖాతాదారులకు సోమవారం సిలిండర్లు సరఫరా చేస్తారు. **సంతమాగులూరు:** వెంకటసాయి హెచ్‌పీ గ్యాస్ పంపిణీదారు ఈ నెల 06 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆదివారం గ్రామీణంలో సిలిండర్లు సరఫరా చేస్తారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

సంతమాగులూరు, న్యూస్‌టుడే : సంతమాగులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 5వ విడత జన్మభూమి సందర్భంగా శనివారం విద్యార్థులు చేసిన జానపద నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయని జి.శాంతకుమారి, ప్రధానాచార్యులు కృష్ణారెడ్డి, సమన్వయ కర్త ప్రదీప్‌కుమార్ పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండముంజులూరు (పంగులూరు) : కొండముంజులూరు జన్మభూమి- మా ఊరు గ్రామసభ సందర్భంగా గ్రామంలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. వీటిని అధికారులు, జెడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు తిలకించారు. సభాకార్యక్రమాల ప్రారంభానికి ముందు స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, అందుకు అనుగుణంగా చేసిన నృత్యాలు ప్రేక్షకాదరణ పొందాయి. కల్లంవారిపల్లెలో మహిళలు తీర్చిదిద్దిన ముగ్గులను అక్కడ గ్రామసభ నిర్వహించిన అధికారులు తిలకించారు.



సంతమాగులూరు : విద్యార్థుల నృత్య ప్రదర్శన





పంగులూరు : కొండముంజులూరులో చిన్నారుల నృత్యం, రంగవల్లిని తిలకిస్తున్న హరిబాబు, అధికారులు

ముగిసిన ప్రతిభా పోటీలు

పమిడిపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే : వలేరు వెంకటసుబ్బయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15వ వార్షిక ప్రతిభా పోటీలనూ శనివారం పమిడిపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో నిర్వహించారు. జిల్లాలోని పలు పాఠశాలలనుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఎన్. చంద్రలీల మెమోరియల్ అవార్డు రూ.10వేలను బూదవాడకు చెందిన విద్యార్థి జి.త్రివేణి గెలుచుకున్నారు. 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలో విజేతలుగా బూదవాడ జెడ్పీ పాఠశాలకు చెందిన వి.స్నేహ, నాగలక్ష్మి, ఇంకొల్లు నివేదిత పాఠశాలకు చెందిన ప్రీతి, చక్రధర్ నాయుడు, రావినూతల పాఠశాలకు చెందిన అమూల్య నిలిచారు. వివిధ స్థాయిల్లో విజేతలకు ఈ నెల 15న పమిడిపాడులో నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని ఫౌండేషన్ సభ్యుడు దిలీప్‌కుమార్ తెలిపారు.



పోటీ పరీక్షలకు హాజరైన విద్యార్థులు

సృజనకు పదును



చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

అద్దంకి, న్యూస్‌టుడే : చిత్రలేఖనం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చునని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సుధాకర్ అన్నారు. అద్దంకికి చెందిన వర్ణికా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు కత్తి బాలకోటేశ్వరరావు ఆధ్వర్యంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా వంద మంది విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు శనివారం బహుమతులు అందించారు. బాలుర విభాగంలో కె.కార్తీక్ (6వ తరగతి), బాలుర ఉన్నత పాఠశాల, అద్దంకి, బాలికల విభాగంలో ఎ.నాగలక్ష్మి (7వ తరగతి) లక్ష్మీ హైస్కూలు విజేతలుగా నిలిచారు. బహుమతులు పొందిన వారిలో జివిఎల్.శృతి, కె.గీతిక, పి.ఎర్మియా, డి.సాయిగౌతమి, కె.నవ్య, కె.అనూష, డి.నాగవాణి, ఎన్.మౌనిక ఉన్నారు.

మేదరమెట్లలో పల్లెనిద్ర



స్థానికులతో మాట్లాడుతున్న గరటయ్య

మేదరమెట్ల, న్యూస్‌టుడే: అద్దంకి నియోజకవర్గం వైకాపా ఇన్‌ఛార్జి బాచిన చెంచుగరటయ్య మేదరమెట్లలో శనివారం రాత్రి పల్లెనిద్ర, రచ్చబండ నిర్వహించారు. స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. నవరత్నాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందని అన్నారు. త్వరలో జగన్ పాదయాత్ర జిల్లాలోకి ప్రవేశిస్తుందని..ఆయనకు ఘనంగా స్వాగతం ఏర్పాట్లు చేయాలని అన్నారు. సర్పంచి పేరం నాగలక్ష్మి, వైకాపా మండల కన్వీనర్ గోపి, మధుసుదనరావు, హరిబాబు, మన్నం ప్రసాదు, అన్నెం అంజిరెడ్డి, రసూల్, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహా సభలపై ప్రచారం

వెల్లలచెరువు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: సీపీఎం 12వ జిల్లా మహా సభలకు పార్టీ శ్రేణులు, అభిమానులు సమాయత్తం కావాలని పార్టీ అద్దంకి డివిజన్ నాయకుడు తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. ఈ నెల 8 నుంచి 10 వరకు నిర్వహించనున్న మహా సభలకు సమాయత్తంగా వెల్లలచెరువు, పుట్టావారిపాలెం, సంతమాగులూరు గ్రామాల్లో ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించి ప్రచారం నిర్వహించారు. 8 సాయంత్రం కనిగిరిలో జరగనున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. నాయకులు రామావతారం, సరోజిని, వీరయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఏబీసీకి 1,108 క్యూసెక్కుల సాగర్ జలాలు

అడవిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే : అద్దంకి బ్రాంచి కాలువలో జిల్లా పరిధి మొదలయ్యే అడవిపాలెం 18/0 మైలు వద్ద శనివారం 1,108 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు సంతమాగులూరు ఎన్నెస్పీ డీఈ అప్పారావు తెలిపారు. విడుదలైన నీటిని సాగు, తాగు నీటి చెరువులకు సరఫరా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మేజరు, మైనరు కాలువలకు విడుదల చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

చీరాల



ఓడిఎఫ్ అనే అక్షరాల ఆకారంలో పేరాల ఏఆర్ఎం హెచ్ పాఠశాల విద్యార్థులు

14 నుంచి భావనారుషి స్వామి బ్రహ్మోత్సవాలు

పేరాల(చీరాల పట్టణం): పేరాల భద్రావతి సమేత భావనారుషిస్వామివారి బ్రహ్మోత్సవాలను 14 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు దేవస్థాన పాలకవర్గ అధ్యక్షుడు కొర్నిపాటి వేణుగోపాలరావు పేర్కొన్నారు. శనివారం దేవస్థానంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో బ్రహ్మోత్సవాలను ఏడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి జి.వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షుడు అందె రామారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌పై ఆకట్టుకున్న విన్యాసం

పేరాల(చీరాల పట్టణం), న్యూస్‌టుడే: భారతదేశం బహిరంగ మలవిసర్జన రహిత దేశంగా తయారవ్వాలని పేరాల ఏఆర్ఎం హెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాదరయ్య అన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరుతూ శనివారం పాఠశాల విద్యార్థుల చేత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఓడీఎఫ్ ఆకారంలో విద్యార్థులు ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మరుగుదొడ్ల వినియోగంతో వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. ఆరోగ్య సమాజం కోసం ప్రతి ఒక్కరూ వాటిని నిర్మించుకుని ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాలమానిని, దైనందిని ఆవిష్కరిస్తున్న విద్యుత్తు శాఖ డీఈ రామకృష్ణ, యూనియన్ ప్రతినిధులు

ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థను ప్రగతి పథంలో నడిపించాలి

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థను ప్రతి ఒక్క కార్మికుడు ప్రగతి పథంలో నడిపించేందుకు కృషిచేయాలని విద్యుత్తు శాఖ డీఈ టి.రామకృష్ణ అన్నారు. విద్యుత్తు కార్మిక 1104 యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి సంబంధించిన దైనందిని, కాలమానిని శనివారం డీఈ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వీటిని డీఈ రామకృష్ణ ప్రారంభించి కార్మికులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో 1104 చీరాల డివిజన్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. ప్రసాద్, సీహెచ్ కళాధరరావు, రమేష్‌బాబు, బ్రహ్మం, దేవదానం, చైతన్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: చదువుకునే వయస్సులో విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తద్వారా ఉన్నతస్థాయికి ఎదుగుతారని షీ టీం ఏఎస్సై రాంబాబు పేర్కొన్నారు. స్థానిక వాసవీ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని ఎంచుకుని చదవాలని కోరారు. చదువుకునే వయస్సులో చెడువ్యసనాలకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులను అధిగమించవచ్చన్నారు. ఈవ్‌టీజింగ్ సమస్య ఏదైనా ఉంటే వెంటనే తమకు సమాచారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో షీ టీం ప్రతినిధులు బాజీ, అనూష, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం ఏఎస్సై రాంబాబు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

రామన్నపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి జన్మభూమి ఎంతగానో ఉపయోగపడుతోందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకాధికారి, ఆర్‌కే సుమన్ అన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల కోసం అధికారుల చుట్టూ తిరగకుండా యావత్తు అధికార యంత్రాంగం ప్రజల చెంతకు వస్తోందన్నారు. రామన్నపేట పంచాయతీలో శనివారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామసభకు సర్పంచి అనంతలక్ష్మి అధ్యక్షత వహించారు. ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో దీన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. సభలో సీఎం సందేశాన్ని ఎంపీడీవో కె.నేతాజీ చదివి వినిపించారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించారు. సభానంతరం 73 మందికి రేషన్‌కార్డులు, 503 మంది విద్యార్థులకు చంద్రన్న ఉపకార వేతనాలు, 144 గ్రూపులకు వడ్డీలేని రుణాల కింద రూ.32 లక్షలు పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి, చీరాల మత్స్యశాఖ సహాయ సంచాలకులు రంగనాధబాబు, తహసీల్దార్ కేఎల్ మహేశ్వరరావు, ఎంఈవో నాసిక ఏకాంబరేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పేర్నేటి సుమతి, తులసీరాం, వెలుగు ఏపీఎం గంటా శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

గవినివారిపాలెం(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం గవినివారిపాలెంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కృషిచేస్తోందని గుర్తుచేశారు. ముఖ్యంగా రైతులు, పొదుపు మహిళలు, యువత ఇలా అందరికీ చేయూతనందించడంలో ముందుందన్నారు. గతంతో పోల్చిచూస్తే చీరాల మండలంలోని గ్రామాల్లో సమస్యలు చాలావరకూ పరిష్కారమయ్యాయన్నారు. ప్రజలు పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అధికారులు చైతన్యం తీసుకురావాలన్నారు. అనంతరం గర్భిణులను ప్రత్యేకాధికారి రాజకుమారి, సర్పంచి నాగమణి, జన్మభూమి కమిటీ సభ్యురాలు పద్మిని, ఆశీర్వదించారు. ముందుగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక గీతం అలరించింది. సమావేశంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, నాయకులు మురళి, జన్మభూమి కమిటీ సభ్యులు, అన్నిశాఖల అధికారులు, గవినివారిపాలెం గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

చీరాలలో...

చీరాల, న్యూస్‌టుటే : పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, ఇందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు పురపాలక సంఘం అధ్యక్షుడు ఎం.రమేష్‌బాబు పేర్కొన్నారు. జన్మభూమి, మా ఊరు గ్రామసభలు 16,17,18 వార్డులలో జరిగాయి. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రభుత్వం పథకాలు సక్రమంగా అందించమే లక్ష్యంగా జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకొని వారి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు పింఛన్ల నగదు పెంచి అందిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అనంతరం రేషన్‌కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా భారీగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, డీఈ గణపతితోపాటు అధికారులు కౌన్సిలర్లు ప్రసాద్, జగదీష్, సుబ్బయ్య, జీ.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న ప్రత్యేకాధికారి సుమన్



ప్రసంగిస్తున్న మండల ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు



నృత్యం చేస్తున్న చిన్నారులు



గర్భిణులను ఆశీర్వదిస్తున్న ప్రత్యేకాధికారి రాజకుమారి

ఆస్తుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: ఆస్తుల అమ్మకాలు, కొనుగోలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కృష్ణన్ కుట్టి అన్నారు. శనివారం చీరాల కోర్టు సముదాయంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కృష్ణన్‌కుట్టి మాట్లాడుతూ ప్రామిసరీనోట్లు, చెక్కుల ఇచ్చేటప్పుడు కానీ, తీసుకునేటప్పుడు కానీ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కక్షదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కృష్ణన్‌కుట్టి

సుబ్బులు హత్యకేసును సీబీఐకి అప్పగించాలి

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: స్థలం విషయంలో జరిగిన ఘర్షణలో తీవ్రగాయాలై మృతిచెందిన దేవర సుబ్బులు కేసును సీబీఐకి అప్పగించాలని ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.మోహన్‌కుమార్ ధర్మ, తదితర ప్రజా, దళిత సంఘాలు డిమాండ్ చేశారు. దాడిలో సుబ్బులు కుమార్తె నాగలక్ష్మికి తీవ్రగాయాలవగా నేటికీ ఈ కేసులో మిగతా వారిని అరెస్టుచేయకపోవటం దారుణమన్నారు. రాజకీయ అండతో ఈ కేసును నీరుగార్చేందుకు చూస్తున్నారన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యతోపాటు క్రీడల్లో రాణించటం అభినందనీయమని చైతన్యభారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సోమేశ్వరరావు అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ స్థాయిలో శుక్రవారం చిలకలూరిపేట చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాలలో తైక్వాండో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో తమ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న సాయితేజ, బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న వినీత బంగారు పతకాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతోపాటు శిక్షకుడు సయ్యద్ సలావుద్దీన్‌ను కళాశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముంగర రాంబాబు, ప్రతినిధులు సురేష్, ఉస్మాన్, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అలరించిన నాట్యప్రదర్శన

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సంతబజారు వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ధనుర్మాస వారోత్సవాల్లో భాగంగా శనివారం కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన మాచిరాజు లావణ్య, మాచిరాజు శిరీషలు తమ బృందంతో నిర్వహించిన ప్రదర్శనలు అలరించాయి. తెలుగు సంప్రదాయాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. నిర్వహణ కమిటీ ప్రతినిధులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



నాట్యం చేస్తున్న చిన్నారులు

చీరాల

తెరపై ఈనాడు

చీరాల గ్రామీణం: సాయి ప్యాలెస్: ఇన్సిడియస్, సంగం: ఎంసీఏ, మోహన్: హలో, శాంతి: 2 కంట్రీస్ , వేటపాలెం: విజయభాస్కర్: ఆక్సిజన్

నాణ్యమైన విద్యతోనే పురోగతి

● డిప్యూటీ డీఈవో సుజాత

పందిళ్లపల్లి(వేటపాలెం), న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తేనే వారు పురోగమించే అవకాశముందని పర్చూరు డిప్యూటీ డీఈవో సుజాత అన్నారు. విద్యావ్యవస్థలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధనా పద్ధతులను అవలంబించాలన్నారు. పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె శనివారం పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వరరావు తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహిస్తున్న డిప్యూటీ డీఈవో సుజాత

నేడు ప్రతిభా పరీక్ష...

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: పాపరాజుతోట షిర్డీ సాయిబాబా మందిరం 27 వార్షికోత్సవం సందర్భంగా శ్రీసాయి భరద్వాజ సేవాసమితి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం ప్రతిభాపరీక్షా జరుగుతుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 గంటలకు అన్నపూర్ణశాల, సాయిబాబా కల్యాణ మండపంలో పరీక్షా ప్రారంభం అవుతుందని ఆయా పాఠశాలల నుంచి ఎంపికచేసిన విద్యార్థులు విధిగా హాజరుకావాలన్నారు.

ధ్రువపత్రాల పంపిణీ

పందిళ్లపల్లి(వేటపాలెం), న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులకు శనివారం 'ఏ' ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌సీసీలో 'సి' సర్టిఫికేట్ పొందితే పోలీసు, ఆర్మీ ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఉంటోందన్నారు. ఎన్‌సీసీ ప్రస్తుత అధికారి కొత్తమాసు సాయి సత్యనారాయణ, పూర్వపు అధికారి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శివశంకర్, మోహనరావు, రత్నం, విజయవర్ధనరాజు, నాగరాజు, ఎరుకలయ్య తదితరులు విద్యార్థులను అభినందించారు.



ధ్రువపత్రాలు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నైపుణ్యాభివృద్ధి సంస్థ శిక్షణ

చల్లారెడ్డిపాలెం(వేటపాలెం): సాంఘిక సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు సెయింట్‌ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఉన్న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను శనివారం నుంచి ప్రారంభించినట్లు ఆ కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావులు తెలిపారు. ఎనిమిదిరోజుల పాటు జరిగే ఈ శిక్షణలో 52 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తామని కళాశాల ప్రధానాచార్యుడు డాక్టరు పి.రవి కుమార్ అన్నారు. ప్రధానంగా వీరికి కంప్యూటర్‌తోపాటు హౌస్‌వైరింగ్‌పై అవగాహన కల్పిస్తామని బాధ్యులు ఇంద్రనీల్ చెప్పారు. శిక్షకులు కె.బాజీ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నెంబర్లు:

చీరాల	80085 74098
చీరాల పట్టణం	80085 52660
చీరాల గ్రామీణం	70329 75860
వేటపాలెం	80085 74099

దేశాయిపేట(వేటపాలెం), న్యూస్‌టుడే:

సమస్య: దేశాయిపేట నుంచి చల్లారెడ్డిపాలెం వెళ్లే రహదారిలో అడుగడుగునా గుంతలు పడ్డాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

- సురేష్, చల్లారెడ్డిపాలెం

సమాధానం: ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేయిస్తాం.

- ప్రసాదు, పంచాయతీరాజ్ ఏఈ, వేటపాలెం



కొత్తపేట(చీరాల పట్టణం), న్యూస్‌టుడే:

సమస్య: కొత్తపేట విలేకరుల కాలనీ రోడ్డులో చెత్త పేరుకుపోయి అధ్వానంగా ఉంది. సమస్యను పరిష్కరించగలరు.

- శ్రీనివాసరావు, కొత్తపేట

సమాధానం: సిబ్బందిని పంపి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం.

- గౌస్‌మహ్మద్ అలీ, పంచాయతీ కార్యదర్శి, కొత్తపేట

వాసవీ క్లబ్ ఛైర్మన్‌గా సుధీర్ అయ్యప్ప



వేటపాలెం, న్యూస్‌టుడే: స్మార్ట్ క్లబ్ మాజీ అధ్యక్షులు సుధీర్ అయ్యప్ప మోటుమర్రిని వాసవీ క్లబ్ జోనల్ ఛైర్మన్‌గా నియమిస్తూ ఆ క్లబ్ డిస్ట్రిక్ గవర్నరు కేవీ సుదర్శనం, ప్రధాన కార్యదర్శి సురేష్‌లు ఉత్తర్వులను అందజేశారు. దీంతో అయ్యప్పను వాసవీ, వనితా వైష్ణవి, స్మార్ట్ క్లబ్ ప్రతినిధులు ఆయా క్లబ్స్ సభ్యులు అభినందించారు.

వర్గీకరణతోనే సామాజిక న్యాయం



సమావేశంలో పాల్గొన్న నాయకులు

చీరాల, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణతోనే సామాజిక న్యాయం సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక నీటిపారుదల శాఖ అతిథి గృహంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి.లక్ష్మీనరసయ్య, గోసాల ఆశీర్వాదం, ఏసురత్నం, ఏ.కుమార్, జీ.శ్రీనివాస్, మోహన్‌కుమార్ ధర్మా, ఊటుకూరి వెంకటేశ్వర్లు, మురళీమోహన్ తదితరులు మాట్లాడుతూ న్యాయమైన ఉద్యమం చేస్తున్న మందకృష్ణను తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయటం దారుణమన్నారు. దీనిపై రెండు రాష్ట్రాలలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అప్పటికైనా రెండు రాష్ట్రప్రభుత్వాలు వర్గీకరణ కోసం కేంద్రంపై ఒత్తిడితేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, విజయ్‌సుందర్, రమేష్‌బాబు, ప్రసాద్, పిడతల అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

వేధింపుల కేసులో ఇద్దరి అరెస్ట్

వేటపాలెం, న్యూస్‌టుడే: వివాహితను వేధిస్తున్న కేసులో ఆమె భర్తతోపాటు అత్తను వేటపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... నవజ్యోతి యానాది కాలనీకి చెందిన మోతిజాన్‌బీకి పదకొండు సంవత్సరాల క్రితం ఖాజీవలితో వివాహం జరిగింది. జీడిపప్పు దుకాణంలో పనిచేసే ఖాజావలి నిత్యం అదనపు కట్నం తీసుకురావాలని భార్యపై ఒత్తిడి చేస్తున్నాడు. దీనిపై ఆమె అత్త కరీమూన్ కూడా కోడల్ని వేధించసాగింది. ఇదే విషయమై ఆమెపై ఇరువురు దాడిచేయటంతో గతేడాది వేటపాలెం పోలీసుస్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం ఈకేసులో నిందితులైన భర్త అతని తల్లిని అరెస్ట్ చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరచటంతో రిమాండ్ విధించినట్లు ఎస్సై వెంకటకృష్ణయ్య తెలిపారు.

గ్యాస్ సమాచారం

చీరాల: 03.1.2018, వేటపాలెం: 03.1.2018

కూరగాయల ధరలు

చీరాల: టమాటా: 20, దుంప:30, బీరకాయ:35, బెండకాయ: 35, దొండకాయ:40, కాకరకాయ :40, క్యారెట్:60, మిర్చి: 50

బస్సు సమాచారం

తేది: 07-01-2018

సమయం	సర్వీసు	ఊరిపేరు	వయా	ఖాళీలు
5.30	ఎక్స్‌ప్రెస్	శ్రీశైలం	ఒంగోలు	31
7.45	అల్ట్రాడీలక్స్	కాకినాడ	విజయవాడ	20
1.30	అల్ట్రాడీలక్స్	బెంగళూరు	కడప	00
3.00	సూపర్‌లగ్జరీ	షాపూర్	పర్చూరు,ఒంగోలు	00
4.00	సూపర్‌లగ్జరీ	షాపూర్	మార్టూరు, అద్దంకి	03
8.30	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	05
9.00	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	07
9.30	సూపర్‌లగ్జరీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	00
10.00	సూపర్‌లగ్జరీ	ఈసీఐఎల్	మిర్యాలగూడ	00
10.30	ఇంద్రా ఏసీ	బీహెచ్‌ఈఎల్	మిర్యాలగూడ	07

రిజర్వేషన్ ఫోన్ నంబర్ 9959225734

పోటీలతో సృజనాత్మకత పెంపు



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

చీరాల, న్యూస్‌టుడే : విద్యార్థులలో సృజనాత్మకత పెంచేందుకు పోటీలు దోహదపడతాయని నోబుల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.అశోక్‌బాబు పేర్కొన్నారు. కథ ఫౌండేషన్ అధ్వర్యంలో శనివారం నోబుల్ పాఠశాలలో విద్యార్థులకు ఉమ్మడి కుటుంబం, మానవతా విలువలు అనే అంశంపై కథా రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అశోక్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులలో తెలుగుపట్ల ఆసక్తి పెంచేందుకు ఇటువంటి పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషపై పట్టుసాధిస్తే మిగిలిన భాషలను సులువుగా నేర్చుకోవచ్చునన్నారు. విద్యార్థులలో తెలుగుపట్ల ఇష్టాన్ని పెంచటంతోపాటు వారిలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కథా రచయిత పి.శ్రీనివాస్‌గౌడ్, ఎస్.రాజేశ్వరరావు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న సీఐ భక్తవత్సల రెడ్డి

అనాథలకు చీరల పంపిణీ

వేటపాలెం, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న అనాథల సంక్షేమ సంస్థకు చెందిన అనాథ మహిళలకు చీరాల వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న అసోది రామకృష్ణారెడ్డి తన తల్లి వెంకటరత్నం జ్ఞాపకార్థం శనివారం అందజేసిన చీరలను గ్రామీణ సీఐ భక్తవత్సలరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సేవలను ఆయన కొనియాడారు. సంస్థ వ్యవస్థాపకులు జల్లి యల్లమందయ్య తదితరులు పాల్గొన్నారు.

దర్శి

నేడు విద్యార్థులకు 5 కె పరుగు

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండలోని రుద్రసముద్రం రహదారిలో ఆదివారం ఉదయం విద్యార్థులకు 5 కె పరుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ చెప్పారు. బాలబాలికలు తప్పకుండా హాజరు కావాలన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామని తెలిపారు.

వాహనాల తనిఖీ

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ముండ్లమూరులో అద్దంకి-దర్శి ప్రధాన రహదారిలో ఎస్సై ఎం. శివనాంచారయ్య తన సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలకు, వాహన చోదకులకు సంబంధించిన వివిధ పత్రాలు పరిశీలించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో ఎంవీఐ యాక్ట్ ప్రకారం 20ఈ చలానా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆశలన్నీ.. అడియాసలే..

● ఏదో ఇస్తారని, ఏదో చేస్తారన్న ఆశలతో ప్రజల పరుగులు ● నామమాత్రంగా జన్మభూమి ● 'న్యూస్‌టుడే' పరిశీలన



ఈ వృద్ధురాలి పేరు సీహెచ్ అక్కమ్మ. మారెళ్ల గ్రామానికి చెందిన ఈమెకు గతంలో వితంతువు పింఛన్ వచ్చేంది. ఏమైందో తెలియదు కానీ 2014 నుంచి పింఛన్‌ను నిలిపివేశారు. గతంలో జరిగిన నాలుగు జన్మభూమి సభల్లో అధికారులకు వినతులు ఇచ్చినా ఎలాంటి ఫలితం లేదు. కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పింఛన్ మాత్రం మంజూరు కావడం లేదని ఆమె వాపోతున్నారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న యువకుడి పేరు పోతుల మునయ్య. సంగాపురం గ్రామస్థుడు. వివాహం చేసుకొని కొత్త రేషన్‌కార్డు మంజూరు చేయాలంటూ గత రెండు విడతల జన్మభూమి కార్యక్రమాల్లో వినతులు అందజేశాడు. గతంలో మా తల్లిదండ్రుల కార్డులో ఉన్న పేరును తొలగించి కొత్త కార్డు ఇప్పించాలని విన్నవించినా ఫలితం లేకుండా పోయింది.

తాళ్లూరు, దర్శి, ముండ్లమూరు, దొనకొండ(న్యూస్‌టుడే)

ప్రజలకు సేవ చేయడం.. వారి సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'జన్మ భూమి-మా ఊరు' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. గత నాలుగు విడతల్లో జనాలు తమ సమస్యలపై అందజేసిన అర్జీలు కొంతమేర పరిష్కారమయ్యాయి. ఈ సారి కూడా అలాంటి స్పందనే వస్తుందనే ఆశతో జన్మభూమి గ్రామ సభల్లో ప్రజానికం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదంటూ అధికారులపై ఈ సారి ప్రజలు తిరగబడుతున్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తుల పరిస్థితి ఏంటంటూ నిలదీస్తున్నారు. కార్యక్రమానికి మంచి స్పందన వస్తున్నప్పటికీ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించడం లేదు. నియోజకవర్గంలోని తాళ్లూరు, దొనకొండ, ముండ్లమూరు, కురిచేడు మండలాల్లో శనివారం ఉదయం అనుకున్న సమయానికి సభలు మొదలవకపోవడం గమనర్హం. ఈ నేపథ్యంలో జన్మభూమి సభల తీరుపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న పరిశీలనాత్మక కథనం..



మాధవరంలో ధర్నా చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఇతరులు

దర్శిలో వినతులు వెల్లువ

గత నాలుగు విడతల్లో జరిగిన కార్యక్రమాల్లో గుర్తించిన పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేశారు. ప్రస్తుత కార్యక్రమంలోనూ ఇదేతరహాలో అందజేస్తారన్న ఆశతో ప్రజలు గ్రామ సభలకు పరుగులు తీయడం. ఏమీ ఇవ్వకపోవడంతో నిరాశగా తిరిగిరావడం పరిపాటిగా మారింది. ఇక ప్రస్తుత సభల్లో సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజల నుంచి అధిక సంఖ్యలో వినతులు వస్తున్నాయి. రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలు కావాలంటూ కుప్పలుకొద్దీ దరఖాస్తులు అందుతున్నాయి. శ్మశాన వాటికలు ఏర్పాటు చేయించాలనే వినతులు అధికంగా రావడం గమనర్హం.

ముండ్లమూరులో ఆలస్యంగా..

ముండ్లమూరు మండలంలో గ్రామసభలను ఆలస్యంగా నిర్వహిస్తున్నారు. ఉదయం పదకొండు దాటిన తరువాత కూడా సభ మొదలు పెట్టిన సందర్భాలున్నాయి. శనివారం జమ్మలమడకలో జరిగిన సభ అనంతరం టీవీ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినిపించాలి. కానీ సమయం లేక అది సాధ్యం కాలేదు. మారెళ్ల సభలో టీవీ ఏర్పాటు చేసినప్పటికీ అర్జీలు అంతంత మాత్రంగా అందాయి.

ప్రభుత్వ మార్గదర్శకాలు ఇలా..

సూచన	అమలు తీరు
ప్రార్థన	చేస్తున్నారు
కూచిపూడి నృత్యాలు	చేయించడం లేదు
పాటలు	పాడించడం లేదు
ప్రతిజ్ఞ	చేస్తున్నారు
గతకార్యక్రమ ఫలితాలు	వెల్లడించడం లేదు
పథకాల అమలు తీరు	వివరిస్తున్నారు
రేషన్‌కార్డుల పంపిణీ	అంతంత మాత్రం
భూదస్త్రాల పరిశీలన	చేయడం లేదు
అర్జీల స్వీకరణ	చేస్తున్నారు

దొనకొండలో మొక్కుబడిగా

మండలంలో మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. సభలు ఆలస్యంగా ప్రారంభమవుతుండటంతో వెంటనే ముగించేస్తున్నారు. గత నాలుగు విడతల్లో వచ్చిన నాలుగైదు వందలపైగా అర్జీలు పరిష్కారం కావాల్సి ఉంది. గత సమస్యలు పరిష్కారం కాలేదన్న భావనలో ప్రజలు ఈ సారి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో అధికారులు అజెండా ప్రకారం మొక్కుబడగా సభలు నిర్వహించి వెళ్లిపోతున్నారు.

కురిచేడులో నాయకుల హవా

కురిచేడు మండంలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమాల్లో అధికార తెదేపా నాయకుల హవా సాగుతోంది. ప్రజలకు అవపసరమైన అర్జీలను నాయకులే రాసి అధికారులకు అందజేస్తున్నారు. ఇక్కడ కూడా సభలను ఆలస్యంగా నిర్వహిస్తున్నారు.



రజానగరంలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు (పాతచిత్రం)

తాళ్లూరులో నిలదీతలు, ధర్నాలు

ఈ దఫా మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి సభలు అధికారులకు తలనొప్పిగా మారాయి. తొలిగా రజానగరంలో జరిగిన సభలో అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకున్నా బిల్లులు ఎందుకు చెల్లించడం లేదంటూ నిలదీశారు. మాధవరంలో రేషన్‌కార్డులు, పక్కాగృహాలు, పింఛన్లు పంపిణీ చేయకపోవడంపై ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచి గ్రామసభ ముందే ధర్నాకు దిగారు. బెల్లంకొండవారిపాలెంలో తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించే వరకూ సభ నిర్వహించమని మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచి, ఇతర పెద్దలు భీష్మించారు. అధికారులు ఏదోలా సర్దిచెప్పి తూతూ మంత్రంగా సభలు నిర్వహించాల్సి వచ్చింది. ఇక ప్రభుత్వం సూచించిన ప్రకారం ఉదయం తొమ్మిది గంటలకు మొదలవ్వాల్సిన సభలు పదిన్నర తరువాతే ప్రారంభమవుతున్నాయి. ఇప్పటి వరకు ఏడు గ్రామ పంచాయతీల్లో కార్యక్రమాలు నిర్వహించినా ఏ ఒక్కరికీ కొత్త రేషన్‌కార్డు గానీ, పింఛనుగానీ పంపిణీ చేసిన దాఖలాలు లేవు.

హామీలు అమలు చేయాలి

దర్శి, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని సీపీఎం దర్శి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి తాండవ రంగారావు ఆరోపించారు. ఈ నెల 8 నుంచి 10 వరకు కనిగిరిలో ఆ పార్టీ జిల్లా మహాసభలు జరగనున్నాయి. వాటిని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం దర్శిలో మోటార్ సైకిల్ ప్రదర్శన నిర్వహించారు. పార్టీ సీనియర్ సభ్యులు గోగు వెంకయ్య ప్రదర్శన ప్రారంభించారు. పార్టీ దర్శి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి తాండవ రంగారావు ఈ సందర్భంగా ప్రసంగించారు. దొనకొండలో పారిశ్రామిక కేంద్రం ప్రకటన చేశారే తప్ప మూడు సంవత్సరాలు దాటినా ఇంత వరకు అమలు జరగలేదని ఆయన చెప్పారు. సాగు నీరు కూడా సక్రమంగా అందక రైతులు పంటలు పండించుకోలేని దయనీయ స్థితిలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. దర్శిలో ఆర్డీవో కార్యాలయం, డిగ్రీ కళాశాల ఏర్పాటు, యర్ర చెరువు మంచినీటి చెరువుగా మార్చడం, అంతర్జాతీయ వాహనచోదన శిక్షణ కేంద్రం ఏర్పాటుపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తాండవ వెంకటేశ్వరావు, తోట తిరుపతిరావు, రాచపూడి యోహాన్, ఉప్పు నారాయణ, ఎస్ కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, రంగనాయకులు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనకు అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. ఇకపై అనుమతి తీసుకొని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్సై సుబ్రహ్మణ్యం, సీపీఎం నాయకులకు చెప్పారు.



దర్శిలో నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీ

శ్రీవారికి విశేష పూజలు

పెదఉల్లగల్లు(ముండ్లమూరు), న్యూస్‌టుడే: స్థానిక వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కొలువు దీరిన శ్రీలక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే సుప్రభాత సేవ , క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, అర్చనలు చేశారు. అర్చకులు స్వామివారిని పూలతో అలంకరించారు. ఆలయ పరిసర గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. మహిళ భక్తులు పొంగళ్లు వండి స్వామివారికి నేవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.



అలంకరణలో వేంకటేశ్వరస్వామి

మహిళలు చైతన్యవంతులు కావాలి

దర్శి, న్యూస్‌టుడే: మహిళలు చైతన్య వంతులు కావాలని మహిళా సమతా సొసైటీ జెఆర్పీ కె. భారతి పేర్కొన్నారు. మహిళలు ఎదర్కొంటున్న సమస్యలపై ఆ సంస్థ ఆధ్వర్యంలో శనివారం దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత మహిళల్లో అక్షరాస్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలందరూ తప్పకుండా చదువుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించారు. హింస జరుగుతున్న తీరు, ఎదురవుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. ఆ సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నిర్భయ వంటి చట్టాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 1098, 100 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసినా వెంటనే సహాయం అందుతుందన్నారు. కుటుంబంలో కుమార్తెలతో తల్లి మంచి సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఏ విషయాన్నైనా చెప్పే చనువు ఇవ్వడం మంచిదన్నారు. మంచి చెడులను ఎప్పటికప్పుడు చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పారు. బాల్య వివాహాలను ఆరికట్టాలని తెలిపారు. బాలికలు చదువులో బాగా రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ వర్క్‌షాపులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఏపీఎంఎస్ఎస్ మహిళా కార్యకర్త షేక్ దిల్‌షాద్, బాలికలు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జెఆర్పీ కె. భారతి

దర్శి

కూరగాయల ధరలు

దొండ కిలో రూ.20, పచ్చిమిర్చి-40, తోటకూర-08, గోంగూర-05, టమోట-10, క్యాబేజీ-30, దోస-20, దుంపలు-25, బీట్‌రూట్-50, క్యారెట్-60, బీన్స్-80, గోరుచిక్కుళ్లు-30, వంకాయలు-30, మునగకాయలు-120, కాకర-30, బెండ-30, బీర-40, పొట్ల-30, సొర-15, కీరదోస-30

లీకులకేది బ్రేకు..!

- వృథాగా పోతున్న జీవజలం
- పట్టించుకోని అధికారులు
- నీరందక అల్లాడుతున్న గ్రామాలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: నీరు జీవనాధారం.. దానిని వృథా చేయొద్దు.. ప్రతి బొట్టును ఒడిసి పట్టి సంరక్షించుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు నిత్యం ఉదరగొడుతున్నారు. ఇక్కడి వరకూ బాగానే ఉన్నా ఆచరణలోకి వచ్చే సరికి వారి మాటలు నీళ్ల పాలవుతున్నాయి. గత వేసవిలో తాగునీరు దొరక్క చాలా గ్రామాలు అల్లాడిపోయాయి. వాటి నుంచైనా పాఠాలు నేర్వాల్సిన అధికారులు మబ్బు వీడటం లేదు. ముండ్లమూరు మండలంలో ఎన్‌ఏపీ పైప్‌లైన్ లీకేజీ కారణంగా నిత్యం వేల లీటర్ల తాగునీరు వృథాగా పోతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. ఫలితంగా ప్రజల తాగునీటి అవసరాలకు సరిపడా జలాలు అందడం లేదు. మండలంలో లభించే నీటిలో ఫ్లోరిన్‌శాతం ఎక్కువ. వాటిని తాగితే ప్రజల ఆరోగ్యానికే ప్రమాదమని దర్శి జలాశయం నుంచి ముండ్లమూరు మండలానికి పైపులైన్ (ఎన్‌ఏపీ పథకం) ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మండలంలోని 39 గ్రామాలు లబ్ధిపొందుతున్నాయి. ఇంత కీలకమైన పథక లక్ష్యం ఇప్పుడు గాడి తప్పుతోంది. నీటి వృథా కారణంగా సగానికిపైగా పల్లెల గొంతెండుతోంది. పసుపుగల్లు గ్రామ సమీపంలో అద్దంకి-దర్శి ప్రధాన రహదారి పక్కనే ఉన్న పైపులైన్ పగిలి నీరు వృథా అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. పసుపుగల్లు-


పోలవరం వద్ద పైపు పగిలి లీకవుతున్న నీరు

చింతలపూడి, అయోధ్యనగర్- ఈదర గ్రామాల మధ్య పైపులైన్ వాల్వులు లీకయ్యి నీరు పొలాల్లోకి పారుతోంది. ముండ్లమూరు సమీపంలో, వేంపాడు- పోలవరం సమీపంలోనూ ఇదే దుస్థితి ఉంది. ముండ్లమూరు-శంకరాపురం గ్రామాల మధ్యనున్న పైప్‌లైన్‌కు సుమారు 15కు పైగా లీకులు ఏర్పాడ్డాయి. దీంతో మండలానికి సరఫరా అవుతున్న నీటిలో సగం నెలపాలవుతోంది. వేంపాడు, పోలవరం, శంకరాపురం, నూజెల్లపల్లి, సుంకరవారిపాలెం, బట్లపల్లి గ్రామాలకు నీరు సక్రమంగా అందడం లేదని ప్రజలు


వేంపాడు సమీపంలో ఇలా...

వాపోతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్‌బాబును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా దర్శి నుంచి ముండ్లమూరు వరకు కొత్త పైప్‌లైన్ వేశామన్నారు. అక్కడి నుంచి శంకరాపురం వరకు పైపులైన్ మార్చాల్సి ఉందన్నారు. 30ఏళ్ల క్రితం నాటి పైపులైన్ కావడంతో లీకేజీలు అవుతున్నాయని.. వాటికి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. నూతన పైపులైన్ నిర్మాణానికి రూ.10కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. అనుమతులు రాగానే పనులు చేపడుతామని వివరించారు.

గర్భిణుల్లో పౌష్టికాహార లోపం

దొనకొండ, న్యూస్‌టుడే: గర్భిణులు ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించకపోవడంతో మన రాష్ట్రంలో ఎక్కువ మంది మరణిస్తున్నారని తహసీల్దార్ వెంకటేశ్వర్లు చెప్పారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో బలమైన ఆహారం ఇస్తున్న వీరు తినకపోవటం వల్ల బలహీనత ఏర్పడి ప్రసవం సమయంలో కొంతమంది మృతి చెందుతున్నారన్నారు. మండలంలోని గంగదేవిపల్లి, సంగాపురం గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పెట్టిన ప్రతి అర్జీని పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ సభలో ప్రజల నుంచి 339 అర్జీలు వచ్చాయి. గంగదేవిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తక్కువ ఖర్చుతో పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను ప్రదర్శించి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో శైలజరాణి, ఏఈలు వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు, హరిబాబు, సర్పంచులు బాబు, సునీత తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభ ముందు బైఠాయించిన ఆంజనేయులు తదితరులు

జన్మభూమితో సమస్యల పరిష్కారం

బెల్లంకొండవారిపాలెం(తాళ్లూరు), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని తహసీల్దారు కేవీ కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు అందజేసిన అర్జీలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు ప్రాధాన్యమిచ్చి వేగవంతంగా పరిష్కరిస్తారన్నారు. ప్రతి కుటుంబం రూ.పదివేలు సంపాదించే విధంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని బెల్లంకొండవారిపాలెంలో శనివారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సభకు సర్పంచి వి.నారాయణమ్మ అధ్యక్షత వహించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామిగా కృషి జరుపుతామని ప్రతిజ్ఞ చేశారు. కొందరు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, ముగ్గురికి చంద్రన్న బీమా నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం జి.రాజశ్రీలత ఆధ్వర్యాన చిన్నారులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రత్యేకాధికారి హరిప్రసాద్, ఎంఈవో జి.సుబ్బయ్య, ఏపీవో సుధాకర్, ఏఈలు సూర్యప్రకాశరావు, సుధాకర్, ఎం.సుబ్బారావు, ఐసీడీఎస్ పర్యవేక్షరాలు అరుణ, సీసీలు మోహన్ రావు, ఫణిబాబు, జన్మభూమి కమిటీ నిర్వాహకులు మురళి, చౌదరి, వెంకట్రావు, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.


పేదలకు చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు

మారెళ్ల(ముండ్లమూరు), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు పనిచేస్తున్నామని ఎంపీపీ మందలపు వెంకట్రావు అన్నారు. మండలంలోని మారెళ్ల, జమ్మలమడక గ్రామాల్లో సర్పంచులు సుంకర ఇందిరా బ్రహ్మారెడ్డి, చావా అరుణబ్రహ్మయ్యల అధ్యక్షతన శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ఎంపీ నిధులతో గంగన్నపాలెంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు, పంచాయతీ, ఉపాధిహామీ పథకం మ్యాచింగ్ గ్రాంటు రూ.20 లక్షలు మంజూరయ్యాయని మారెళ్ల సభలో ఎంపీపీ తెలిపారు. మాజీ సర్పంచి పలగాని యలమందారెడ్డి మాట్లాడుతూ మారెళ్ల నుంచి గంగన్నపాలెం రోడ్డు అధ్వానంగా తయారవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సాయంత్రం గ్రామసభను రాష్ట్ర పరిశీలకులు ఆనందకూమార్‌జైన్ పరిశీలించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఈ.మాలకొండారెడ్డి, తహసీల్దారు గంగాధర్‌రావు, ఎంపీడీవో వెంకటరెడ్డి, ఈవోఆర్డీ చూడామణి, ఎంపీటీసీ సభ్యులు సుంకర రాఘవరెడ్డి, జంపాని రమాశ్రీనివాసరావు, సీడీపీవో ఫణిరాజకుమారి, మట్టా సుబ్బారెడ్డి, పశువైద్యులు ప్రతాప్‌రెడ్డి, ఏఈలు రవిశంకర శ్రీనివాసరావు, హనుమాన్‌బాబు, వెంకటేశ్వర్లు, వివిధ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు

సీపీఎం నాయకుల ఆందోళన

మారెళ్ల(ముండ్లమూరు), న్యూస్‌టుడే: మండలంలోని మారెళ్ల గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో సీపీఎం నాయకులు ఆందోళన చేపట్టారు. సర్పంచి సుంకర ఇందిరాబ్రహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఈవోఆర్డీ చూడామణి మాట్లాడుతూ గ్రామంలో ఆరుగురు ఎస్సీలకు రుణాలు ఇచ్చామని తెలిపారు. దీంతో సీపీఎం ముండ్లమూరు, తాళ్లూరు ప్రాంతీయ కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం రూ.60 వేలు ఇస్తే అందులో రూ.30 వేలు బ్యాంకర్లు డిపాజిట్ చేసుకుంటున్నారని, రూ.12 వేలు జీఎస్టీ అవుతుందని, రుణం మంజూరు కోసం రూ.8 వేలు ఖర్చులు అవుతున్నాయని మొత్తం రూ.50 వేలు పోను, మిగిలిన రూ.10 వేలతో ఏం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ పరిధిలో మొత్తం 70 మందికి పింఛన్లకు అర్హులున్నా, వారికి నేటికీ అందలేదని అన్నారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కారించేలా హామీ ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. ఎంపీపీ మందలపు వెంకట్రావు, మండల ప్రత్యేకాధికారి ఈ.మాలకొండారెడ్డి, తహసీల్దారు బి.గంగాధర్‌రావులు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.

స్వచ్ఛ భారత్‌పై అవగాహన

తాళ్లూరు, న్యూస్‌టుడే : జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండల కేంద్రం తాళ్లూరులోని వీకే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ముందుగా ఆ కళాశాల ప్రధానాచార్యులు బి.మాల్యాద్రి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు కలసి కళాశాల వద్ద నుంచి ప్రదర్శనగా బస్టాండు సెంటరు వరకూ తరలి వచ్చి నినాదాలు చేశారు. బస్టాండు సెంటరులో మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేశ్వరమ్మ, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.


బస్టాండు సెంటరులో విద్యార్థుల మానవహారం

సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన

బెల్లంకొండవారిపాలెం(తాళ్లూరు), న్యూస్‌టుడే : మండలంలోని బెల్లంకొండవారిపాలెంలో శనివారం జన్మభూమి గ్రామసభ ముందే పలువురు వైకాపా నాయకులు కొందరు ప్రజలతో కలసి ధర్నాకు దిగారు. ఆ గ్రామంలో మంచినీరు, సాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, ఆసమస్యలను పరిష్కరించే వరకూ ఇక్కడ గ్రామసభలు జరిపేందుకు వీల్లేదంటూ అధికారులతో వాదనలకు దిగారు. మాజీ ఎంపీపీ పోశం మధు, సర్పంచి వి.నారాయణమ్మ, మాజీ సర్పంచి పి.నారాయణరెడ్డిల ఆధ్వర్యాన కొందరు ప్రజలు సభ ముందు బైఠాయించారు. దర్శిలోని ఎన్ఏపీ పథకం ద్వారా మంచినీటిని సరఫరా చేయిస్తే సమస్య తీరుతుందని, రామతీర్థం పథకం ద్వారా సక్రమంగా నీరు రాక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు చెప్పడంతో మండల ప్రత్యేకాధికారి హరి ప్రసాద్ వెంటనే స్పందించారు. సంబంధిత ఈఈ, డీఈలతో చరవాణిలో మాట్లాడి సోమవారం నాటికి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ


సభలో ధర్నా చేస్తున్న వైకాపా నాయకులు, ప్రజలు

ఇచ్చారు. బెల్లంకొండవారిపాలెం మైనరు కాలువ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేయిస్తేనే సాగరు జలాలు వస్తాయని, వెంటనే ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరించాలని కోరడంతో ప్రత్యేకాధికారి వెంటనే ఎన్నెస్పీ డీఈ, తదితర అధికారులతో చర్చించారు. తహసీల్దారు కేవీ కృష్ణారావు వారికి నచ్చజెప్పి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించారు.

గ్యాస్ సమాచారం

దర్శి: స్థానిక ఇండేన్ గ్యాస్ ఏజన్సీ పరిధిలో ఐవీఆర్ఎస్ ద్వారా ఈనెల 6వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు సోమవారం నుంచి సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. **ముండ్లమూరు:** స్థానిక వైష్ణవి భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటలలోపు ఐవీఆర్ఎస్ ద్వారా నమోదు చేసుకున్న వినియోగదారులకు అదేరోజు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. **తాళ్లూరు:** తాళ్లూరులోని శ్రీ మంగా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల ఆరోతేదీవరకూ నమోదు చేసుకున్న అన్ని గ్రామాల వినియోగదారులకు ఆదివారం నేరుగా సిలిండర్లు అందజేస్తారు.

తెరపై ఈనాడు

దర్శి: వెంకటేశ్వర (హలో), శివశంకర (ఎంసీఏ), శ్రీనివాస(టూ కంట్రీస్), భాస్కర (మళ్లి రావే).

కందుకూరు

నేడు పట్టణంలో 5కె రన్

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 7 గంటలకు పట్టణంలని ఆర్డీవో బంగ్లా నుంచి 5కె రన్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీనివాసన్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, నాయకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నేడు అన్నమయ్య సాహిత్య వేదిక కళార్చన

కందుకూరు పట్టణం: అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రథమ కళార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్టు సాహిత్య వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇనకొల్లు మస్తానయ్య, జి.శేషగిరిరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్నమయ్య సంకీర్తనలు, భక్తిపాటలు, కవులతో కవితాగానం ఉంటుందని వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మల్లికార్జున

లబ్ధిదారులకు చెక్కులు అందజేయాలి

కందుకూరు గ్రామీణం: పురపాలక, మండలాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ కింద మంజూరుచేసిన యూనిట్లకు వెంటనే చెక్కులు అందజేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఆర్డీవో మల్లికార్జున సూచించారు. స్థానిక మండల అభివృద్ధి అధికారి సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, బ్యాంకర్లతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 11న ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్న రుణాల మంజూరు, యూనిట్ల ప్రారంభ కార్యక్రమానికి బ్యాంకర్లు చెక్కులు సిద్ధం చేయాలన్నారు. 2016-17, 2017-18 సంవత్సరాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా రాయితీలు మంజూరు చేసిన వారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకర్లు, పురపాలక కమిషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నృసింహస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

మాలకొండ(వలేటివారిపాలెం), న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రమైన లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకోవడానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబసమేతంగా శనివారం తరలివచ్చారు. ప్రసిద్ధమైన మాలకొండలో కొలువైన లక్ష్మీనృసింహస్వామి భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. ఉదయం నుంచి పలువురు భక్తులు స్వామికి తలనీలాలు సమర్పించారు. అనంతరం కోనేరులో తలస్నానం చేసి గొడుగు బండ కింద పొంగళ్లు పెట్టుకున్నారు. ప్రత్యేక దర్శనం ద్వారా 292 మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, పలువురు అధికారులు స్వామిని దర్శించుకున్నారు. అన్నదానానికి విరాళంగా రూ. 34,520లు వచ్చినట్టు అధికారులు చెప్పారు. ప్రసాదం విక్రయం ద్వారా రూ. 47,370 సమకూరింది. ఒక్క రోజు భక్తుల నుంచి వివిధ రూపాలలో ఆలయంకు రూ1,53,020లు ఆదాయంగా సమకూరినట్టు ఆలయ సహాయ కమిషనర్ ఈమని చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ రవీంద్రనాథ్, పి.శ్రీనివాసురావు తెలిపారు.

దివ్యాంగుల పాఠశాలకు బహూకరణ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కోవూరు రోడ్డు సాయినగర్‌లో ఉన్న స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాలలో వేమూరి శ్రీకాంత్ వర్ధంతిని పురస్కరించుకుని అతని తల్లిదండ్రులు పాఠశాలకు బల్లను బహూకరించారు. అదేవిధంగా పిల్లలకు పండ్లు పంపిణీతో పాటు మధ్యాహ్నభోజనం అందజేశారు. ఈ సందర్భంగా వేమూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దివ్యాంగుల పిల్లలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు

తెట్టు(గుడ్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని తెట్టు పెద్దచెరువులో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు సాగుతున్నాయని పలువురు గ్రామస్థులు తెలిపారు. ప్రతి రోజూ అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జేసీబీ సాయంతో గ్రావెల్ తవ్వకం చేసి తరలిస్తున్నారన్నారు. సుమారు 50 ట్రాక్టర్ల గ్రావెల్‌ను తవ్వినట్టు తెలిపారు. గ్రావెల్‌ను సమీపంలోని ఇటుక బట్టీలకు చేరుస్తున్నారని గతంలో రెవెన్యూ సిబ్బందికి తెలిపినా పట్టించుకోలేదని ఆ గ్రామానికి చెందిన బాషా అనే వ్యక్తి ఆరోపించారు. గ్రావెల్ తవ్వకాలతో దర్గా సమీపంలో పెద్దఎత్తున గోతులు ఏర్పడుతున్నాయని, వీటి వలన ఇబ్బందులు కలుగుతాయన్నారు. ,రెవెన్యూ సిబ్బంది తవ్వకాలను అడ్డుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అటు పూర్తిచేయరు.. ఇటు బిల్లులివ్వరు...



సగం బిల్లే ఇచ్చారంటున్న కళావతమ్మ

గుడ్లూరు, న్యూస్‌టుడే: తమంతట తాము నిర్మించుకుంటే బిల్లులు మంజూరు కావు. వారు నిర్మించి ఇస్తారనుకుంటే వాటిని పూర్తిచేయరు.. ఇదీ మండలంలోని బసిరెడ్డిపాలెం పంచాయతీ చెంచిరెడ్డిపాలెం ఎస్సీ కాలనీలో మరుగుదొడ్ల నిర్మాణ పరిస్థితి. స్వచ్ఛ భారత్‌లో భాగంగా కాలనీలో మరుగుదొడ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. లబ్ధిదారులు సొంతంగా నిర్మించుకుంటే బిల్లులు కుదరదంటున్నారని, గుత్తేదారులు కట్టిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేయకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా ఈ కాలనీలో పది మందికి నగదు రాక, పూర్తికాక నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి.



అసంపూర్తి నిర్మాణం వద్ద చిన్నమ్మ



పునాదిలోనే నిలిచిన నిర్మాణం వద్ద సువార్తమ్మ

- కాలనీకి చెందిన ఇజ్రాయలమ్మ, సువార్తమ్మ, సౌభాగ్యమ్మ, అనంతయ్య, చిన్నమ్మ, రూతమ్మ, బి.చిన్నమ్మ, కె.కొండమ్మ, కె.సుబ్బయ్య, జె.యానాదిలలో కొందరికి బిల్లులు రాలేదు. మరి కొందరి నిర్మాణాలు పూర్తికాకపోవడంతో అవస్థలు పడుతున్నారు.

వీరేపల్లిలోనూ బిల్లులు ఇవ్వలేదు...

వీరేపల్లి(ఉలవపాడు), న్యూస్‌టుడే: వీరేపల్లి గ్రామంలో నిర్మించుకున్న మరుగుదొడ్లకు బిల్లులు కాలేదని, దీనివల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పలువురు అధికారుల దృష్టికి తెచ్చారు. తహసీల్దార్ పద్మావతి మాట్లాడుతూ.. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి బిల్లులయ్యేలా చూడాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న పథకాలను వివరించారు. చాగొల్లులో నిర్వహించిన గ్రామసభలో పలువురు అధికారులు పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మాధవి, అరుణ, ఎంపీటీసీ ఉమామహేశ్వరి, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో ప్రభాకరబాబు, వ్యవసాయ శాఖ, వెలుగు, ఉపాధి, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అందరికీ బిల్లులు మంజూరు చేస్తాం

–శ్రీనివాసరావు, ఎంపీడీవో

కాలనీలో మంజూరు చేసిన మరుగుదొడ్లలో కొన్నిపేర్లకు గతంలో మంజూరైనట్టు చూపుతోంది. అయినా నిర్మించుకున్న వారందరికీ కలెక్టరు అనుమతితో బిల్లులు మంజూరు చేస్తాం. అసంపూర్తి వాటిని వెంటనే పూర్తిచేయిస్తాను.

పొదుపు ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యం

అన్నెబోయినపల్లి(లింగసముద్రం), న్యూస్‌టుడే: పొదుపు ద్వారానే ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుందని వి.ఆర్.కోట ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చంద్రసాయి సురేష్ అన్నారు. బ్యాంక్ పరిధిలోని అన్నెబోయినపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సును శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖాతాదారులను ఉద్దేశించి మేనేజన్ మాట్లాడారు. ఖాతాదారులు, రైతులు, మహిళలకు మెరుగైన సేవలు అందించనున్నట్టు చెప్పారు. బ్యాంక్ అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది షేక్ రెహమాన్, మదన్‌మోహన్, ఖాతాదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ సాయిసురేష్

విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదపడాలి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజాభివృద్ధికి తమవంతు కృషి చేయాలని టీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.విజయశ్రీ అన్నారు. టీఆర్‌ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బడేవారిపాలెంలో శనివారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ఎం.ఆంజనేయులు, వై.సుధాకర్‌బాబు, గ్రామ పెద్దలు ఇంటూరి రంగారావు, బత్తిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌లో టీఆర్‌ఆర్ కళాశాల విద్యార్థులు

బడేవారిపాలెం(వలేటివారిపాలెం), న్యూస్‌టుడే: టీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్‌లో భాగంగా బడేవారిపాలెం ప్రాథమిక పాఠశాల, పరిసర ప్రాంతాలల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆ కళాశాల పీడీ ఆంజనేయులు, తెలుగు బోధకులు వై.సుధాకరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిసరాలను శుభ్రం చేశారు. వ్యర్థాలను తొలగించి కాల్చి వేశారు. మండలంలోని బడేవారిపాలెం ప్రాథమిక పాఠశాల, పాఠశాల వెలుపల రహదారులు, ఇటీవల గ్రావెల్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్థలంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి కాల్చి వేశారు. ఆ గ్రామానికి చెందిన బత్తిన వెంకటేశ్వర్లు విద్యార్థులకు అన్న సంతర్పణ చేశారు.



మాట్లాడుతున్న ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ఆంజనేయులు



పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న విద్యార్థులు



ఆక్రమణలు తొలగిస్తున్న గ్రామస్థులు

ఆక్రమణలో ప్రభుత్వ భూమి

లింగసముద్రం, న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీలోని చిన్న ఆనకట్ట రహదారి అంచున ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారు. రెవెన్యూ అధికారులు పరిశీలించి అడ్డుకోవడంతో మిన్నుకుండి పోయారు. అయితే శనివారం కూలీలతో ఆక్రమించుకున్న స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న గ్రామ వీఆర్వో గరీబ్, సర్వేయర్ శ్రీలక్ష్మి స్థలాన్ని పరిశీలించి పత్రాలు చూపాలని కోరారు. అప్పటి వరకు ఎలాంటి పనులు చేయాలని వారికి సూచించారు. దీంతో గ్రామస్థులు స్థలానికి వేసిన ఇనుప కంచెను తొలగించారు. ఈ విషయంపై తహసీల్దార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సర్వేయర్‌ను పంపి సర్వే చేయించి ప్రభుత్వం భూమి అయితే తప్పకుండా సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా పట్టణంలోని కోటారెడ్డినగర్, తహసీల్దారు కార్యాలయ ప్రాంతం, వెంకటనారాయణబజారు, పాత బ్యాంకు బజారు, సంతోష్‌నగర్, వాణీనగర్, రెవెన్యూ కాలనీ, ప్రకాశం కాలనీ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 7నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పట్టణ విద్యుత్తు శాఖ ఏఈ టి.మధుబాబు తెలిపారు. సింహాద్రినగర్, దగ్గుబాటినగర్, కేశరగుంట కాలనీ, మాచవరం రోడ్డు, ప్రశాంతి కాలనీల్లో విద్యుత్తు స్తంభాల మార్పిడి కారణంగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మధుబాబు తెలిపారు.

తెరపై ఈనాడు

కందుకూరు: రాజ్..: 2 కంట్రీస్, యువరాజ్: సాఖి, కోటేశ్వర: ఒక్క క్షణం, ప్రశాంతి: ప్రాజెక్టు జడ్, రాఘవ మల్టీప్లెక్స్1.. ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), 2; హలో

కందుకూరు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


ఓగూరు: రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న ప్రత్యేకాధికారి రామచంద్రరావు


కొండసముద్రం: మంజూరు పత్రం అందజేస్తున్న ఎంపీపీ, తహసీల్దార్, సర్పంచి


శాఖవరం: సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న నోడల్ అధికారి, ఆర్డీవో


గుడ్లూరు: సభకు హాజరైన ప్రజలు

ఓగూరు(కందుకూరు గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జన్మభూమి సభలు నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి డా.రామచంద్రరావు అన్నారు. మండలంలోని ఓగూరు, కొండికందుకూరు గ్రామాల్లో శనివారం నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో జి.హనుమంతరావు, ఎంపీపీ అనూరాధ, తహసీల్దార్ నాగభూషణం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొండసముద్రం(వలేటివారిపాలెం), న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సభ దృష్టికి తెచ్చి పరిష్కరించుకునేందుకు మంచి వేదిక జన్మభూమి- మాఊరు' గ్రామసభ అని ఎంపీపీ బండారు మాధవి అన్నారు. కొండసముద్రంలో సర్పంచి మాలకొండయ్య ఆధ్వర్యంలో గ్రామసభను శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ.. అవగాహనతో సంక్షేమ ఫలాలను, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా బాధ్యుడు పరిటాల భాస్కరరావు, ఈవోఆర్డీ చెంచమ్మ, ఏపీవో సమీర్‌బాషా, ఏఈ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సైదాబీ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాఖవరం(వలేటివారిపాలెం), న్యూస్‌టుడే: శాఖలను సమన్వయం చేస్తూ సమస్యలను పరిష్కరించడానికి అధికారులను ప్రజలకు చేరువ చేస్తూ జన్మభూమి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని నియోజకవర్గ నోడల్ అధికారి నాగభూషణశర్మ అన్నారు. గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచి వడ్లమూడి అనసూయమ్మ ఆధ్వర్యంలో అయిదో విడత జన్మభూమి మా ఊరు గ్రామసభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభలను సద్వినియోగం చేసుకుంటూ మౌలిక వసతులు సమకూర్చుకుంటూ మేరుగైన వ్యవస్థను ఏర్పరచుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఆర్డీవో మల్లికార్జున మాట్లాడుతూ.. వ్యక్తిగతమైన సంక్షేమం, గ్రామ సంక్షేమం, ఇలా అనేక అంశాలపై చర్చించుకుంటూ మౌలిక వసతులను సమీక్షించనున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబం నెలకు రూ. పది వేల ఆదాయం పొందేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఉపకార వేతనాలు, రైతులకు రుణమాఫీ పత్రాలు, పొదుపు గ్రూపులకు పావలా వడ్డీ నిధులు, సంక్రాంతి చంద్రన్న కానుకలు, తదితర పథకాల కింద లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో విజయశేఖర్, మండల ఉపాధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, జన్మభూమి కమిటీ సభ్యుడు జి.సుబ్బారావు, పలు శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నాయుడుపాలెం, చినలాటరపి(గుడ్లూరు), న్యూస్‌టుడే: మండలంలో 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలు సందడి వాతావరణంలో సాగుతున్నాయి. చినలాటరపి, నాయుడుపాలెంలో గ్రామసభలను శనివారం నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు, గర్భిణులకు సీమంతాలు, పశువైద్య శిబిరం, పీహెచ్‌సీ వైద్యులతో ఉచిత వైద్య శిబిరం, అంగన్‌వాడీ సిబ్బందితో పౌష్టికాహార ప్రదర్శన, రేషనుకార్డుల పంపిణీతో సందడి వాతావరణం నెలకొంది. నాయుడుపాలెంలో 21, చినలాటరపిలో 33 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ఇందిరాదేవి, ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు, సర్పంచి కోటయ్య, తెదేపా నాయకులు బుల్లెయ్య, సుబ్బరాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాలకొండరాయునిపాలెం(లింగసముద్రం), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో మహాలక్ష్మి అన్నారు. మాలకొండరాయునిపాలెంలో జన్మభూమి- మా ఊరు గ్రామ సభలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే వాటి పరిష్కారం కోసం ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. అనంతరం గర్భిణులను, స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సీమంతాలతో సత్కరించారు. అర్హులైన వారికి పించన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరకులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.ఎన్.రమేష్, సర్పంచి ఎం.సుజాత, రామకృష్ణ, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు రవణమ్మ, వార్డెన్ రత్నాకర్, ఏపీవో నాగరాజు, ఏపీఎం మధు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవిచంద్ర, అటవీ శాఖాధికారి సురేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

గంగపాలెం(లింగసముద్రం), న్యూస్‌టుడే: అభివృద్ధి ఫలాలను పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి కె.ఎన్.రమేష్ అన్నారు. గంగపాలెం ప్రాథమిక పాఠశాలలో జన్మభూమి -మా ఊరు గ్రామసభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించనున్నట్లు చెప్పారు. అనంతరం పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. విద్యార్థునులకు అధికారులు బహుమతులు అందజేశారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఉపాధి జాబ్ కార్డులు, ఉపకార వేతనాలు, చంద్రన్న సంక్రాంతి సరకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి డి.రమణమ్మ, ఎంపీటీసీ సభ్యులు అత్తంటి రంగయ్య, వార్డెన్ రమేష్, రమణమూర్తి, అత్తంటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి 5కె పరుగు

గుడ్లూరు, న్యూస్‌టుడే: 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా గుడ్లూరులో 5కె పరుగుపందెంను ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో సి.కల్లయ్య తెలిపారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఉదయం ఏడు గంటలకు స్థానిక ఎంఈవో కార్యాలయం నుంచి పరుగు ప్రారంభం అవుతుందన్నారు.


చినలాటరపిలో రేషన్ కార్డు పత్రం అందిస్తున్న ప్రత్యేకాధికారి నాగరాజు


మాలకొండరాయునిపాలెం: సీమంతం చేస్తున్న ఎంపీడీవో మహాలక్ష్మి


గంగపాలెం: నృత్యం చేస్తున్న చిన్నారులు


గుడ్లూరు: గర్భిణికి సీమంతం చేస్తున్న దృశ్యం

ఉలవపాడులో చెంబుకు శవయాత్ర

ఉలవపాడు: బహిరంగ మల విసర్జనకు అంతా దూరంగా ఉండాలని, మరుగుదొడ్లను వినియోగించాలని కోరుతూ ఉలవపాడులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో శనివారం చెంబుకు శవయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల వినయోగం వల్ల వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని, బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలకాలని నినాదాలు చేశారు. చెంబులను చూపుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణాల్లోని వెనుకబడిన కాలనీలతో పాటు అన్ని గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి ప్రజలకు మెరుగైన సేవలందిస్తోందని జన్మభూమి- మా ఊరు ప్రత్యేకాధికారి జి.బ్రహ్మయ్య పేర్కొన్నారు. పట్టణంలోని 17, 18, 19, 20 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 18వ వార్డులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బ్రహ్మయ్య మాట్లాడారు. 20వ వార్డు మంగళిపాలెంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ పిడికిటి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం విద్య, వైద్యరంగాలకు అధిక నిధులు కేటాయించి ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సభల్లో మొత్తం 101 అర్జీలు అందినట్లు కమిషనర్ సీహెచ్.శ్రీనివాసన్ తెలిపారు.


రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకుడు వెంకటేశ్వర్లు

ప్రణాళికతోనే ఉత్తమ ఫలితాలు

పోకూరు(వలేటివారిపాలెం): పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే భవిష్యత్తు ప్రణాళికలు అవసరమని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కె.అభిలాష్, భరత్ అన్నారు. మండలంలోని పోకూరు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో వారు మాట్లాడారు. పదో తరగతిలోనే భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. మంచి మార్కులు పొందడానికి ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలను చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు ఏవీ రావు, రవీంద్ర, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

చేవూరు(గుడ్లూరు): మండలంలోని చేవూరు గ్రామ సేవకునిగా పనిచేస్తున్న లేళ్లపల్లి కోటయ్య(65) శనివారం మృతిచెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబానికి తహసీల్దార్ ఇందిరాదేవి, పలువురు వీఆర్వోలు సంతాపం తెలిపారు. మట్టి ఖర్చుల కోసం రూ.పది వేలు అందజేశారు.

11 నుంచి రెండు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు

పెదపవని(లింగసముద్రం): ఈ నెల 11 నుంచి మండలంలోని పెదపవనిలో రెండు జిల్లాల స్థాయి టి-10 టెన్నిస్ హార్డ్ బాల్ క్రికెట్ పోటీలుంటాయని నిర్వాహకులు తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించే ఈ పోటీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.7116, రూ.5116, రూ.3116లను అందజేయనున్నట్లు వివరించారు.

కనిగిరి

నేడు పామూరులో 5కె రన్

పామూరు, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30 నిమిషాలకు స్థానిక మనోహర్ నగర్ నుంచి 5కె రన్ నిర్వహిస్తున్నట్లు సర్పంచి డీవీ.మనోహర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5116, రెండో బహుమతిగా రూ.3116, మూడో బహుమతిగా రూ.1116 అందించనున్నట్లు వివరించారు.

వాహన చోదకుల గుండెల్లో 'బండరాళ్లు'...

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సి.ఎస్.పురం నుంచి డీజీపేట వెళ్లే ఆర్‌అండ్‌బీ తారు రహదారి అంచున పెద్ద పెద్ద బండరాళ్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కొండ్రాజుపల్లి స్టేజికి సమీపంలో సి.ఎస్.పురం నుంచి డీజీపేట వెళ్లే మార్గంలో రహదారికి కుడి వైపు అంచున ఆనుకుని తంగేడు చెట్లు ఉన్నాయి. వీటి వద్ద పెద్ద బండరాయి ఉంది. ఈ రహదారిలో డీజీపేట వరకు రహదారి అంచుల వెంట సమీపంలోనే బండ రాళ్లు ఉన్నాయి. ఈ రాళ్లు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. బండరాళ్లు ఉన్న చోట వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు తప్పుకునేందుకు ముఖ్యంగా ద్విచక్ర వాహనాల చోదకులు రహదారి అంచు దిగేటప్పుడు గమనించకుండా ఉంటే పెద్ద బండరాయి తగిలి ప్రమాదం బారిన పడతారు. రహదారి అంచున ఉన్న రాయిని అంచు దిగేటప్పుడు కార్లు రాయికి తగిలే అవకాశం ఉంది. వేగంగా వెళ్లేటప్పుడు, ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు రహదారి దిగేటప్పుడు ఏమాత్రం గమనించకుండా రాళ్లు ఉన్నచోట అంచులు దిగితే ప్రమాదం బారిన పడే అవకాశాలు ఎక్కువ. సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రహదారులకు ఇరుపక్కలా అంచుల వెంట ప్రమాదకరంగా ఉన్న బండ రాళ్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.



కొండ్రాజుపల్లి స్టేజి సమీపంలో రహదారి అంచున పెద్ద బండరాయి



డీజీపేట ఆర్‌అండ్‌బీ రహదారి పక్కన ఉన్న రాయి

ఉత్సాహంగా విద్యార్థులకు ఆటల పోటీలు



కబడ్డీ ఆడుతున్న డీజీపేట ఉన్నత పాఠశాల విద్యార్థినులు

వెలిగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యార్థులకు ఆటల పోటీలను శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ, కోతికొమచ్చి., పరుగు పందాలు, ముగ్గుల పోటీలు, వాలీబాల్, చెస్, నడక పోటీలను ఆయా పంచాయతీల నోడల్ అధికారులు నిర్వహిస్తున్నారు. విజేతలకు బహుమతులను అందజేస్తున్నారు. గ్రామ స్థాయి ఆటల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 8న మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించేందుకు మండల కేంద్రమైన వెలిగండ్లలో ఏర్పాట్లు చేస్తున్నారు.

సీఎస్‌పురం మండలంలో...

డీజీపేట(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: మండలంలోని డీజీపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, కంభంపాడు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల తదితర పాఠశాలల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆటల పోటీలను నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు కబడ్డీ, చెస్, క్యారమ్స్ తదితర పోటీలను నిర్వహించారు. విద్యార్థినులకు ప్రత్యేకంగా కబడ్డీ, తాడాట పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో డీజీపేట ఉన్నత పాఠశాలల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.జయరామరాజు, కంభంపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయని షేక్ రజియా, విద్యార్థులు పాల్గొన్నారు.



గెలుపొందిన మొగళ్లూరు విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొండారెడ్డిపల్లిలో స్వచ్ఛాంధ్రప్రదేశ్ ర్యాలీ

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని గ్రామాల్లో నిరంతర చర్యగా చేపట్టాలని కొండారెడ్డిపల్లి పంచాయతీలోని కొండారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మరుగుదొడ్లు శుభ్రం చేసి చెత్తను తొలగించారు. పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ప్లకార్డులతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బాలకృష్ణ, సీఆర్పీ పవిత్రకుమారి తదితరులతో పాటు ఉపాధి టీఏ.దివ్యవాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



నారాయణస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయాల్లో అధికారుల పూజలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పవిత్ర పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం, పవిత్ర శైవ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం భైరవకోనను వైద్య ఆరోగ్య శాఖ గుంటూరు ప్రాంతీయ సంచాలకులు షాలినీదేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజ్యలక్ష్మి శనివారం సందర్శించి పూజలు చేశారు. నారాయణ స్వామి వారిని, భైరవకోనలో జలపాతాన్ని వీక్షించి అక్కడ కాలభైరవేశ్వరస్వామి, త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని, శివలింగాలను దర్శించుకుని పూజలు చేశారు.

పాఠశాలలో బోధనోపకరణాల ప్రదర్శన

కంభంపాడు(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: మండలంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయని షేక్ రజియా ఆధ్వర్యంలో బోధనోపకరణాల ప్రదర్శనను శనివారం నిర్వహించారు. ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణాలను ప్రదర్శనలో ఏర్పాటుచేసి వాటి గురించి విద్యార్థులకు చక్కగా అర్థమయ్యేలా వివరించారు. విద్యార్థులు బోధనోపకరణాలను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని సంజీవరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



బోధనోపకరణాలను చూస్తున్న విద్యార్థులు

లూయిస్ బ్రెయిలీకి ఘన నివాళి

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో అంధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ.. అంధుల కోసం ప్రత్యేకంగా లిపి ఏర్పాటు చేసి వారికి బంగారు భవిష్యత్తు కల్పించిన మహానుభావుడు లూయిస్‌బ్రెయిలీ అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు కదిరి భవాని, ప్రముఖ వైద్యులు డా.పెరుగు మురళీకృష్ణ, వికలాంగుల హక్కుల వేదిక నాయకులు డి.మల్లికార్జునరావు, గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎం.రమేష్, వికలాంగుల సంఘం నాయకులు మైనర్‌బాబు, సుబ్బారెడ్డి, ఎన్జీవో సంఘం నాయకులు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

ఆక్స్‌ఫర్డ్‌లో...

కనిగిరి పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో లూయిస్ బ్రెయిలీ వర్ధంతి వేడుకలను శనివారం నిర్వహించారు. బ్రెయిలీ గురించి ఆ పాఠశాల డైరెక్టర్ బి.ప్రవీణ్‌కుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐడియల్ కంప్యూటర్ డైరెక్టర్ బి.సుమ తదితరులు పాల్గొన్నారు.



బ్రెయిలీకి నివాళి అర్పిస్తున్న ప్రముఖులు



ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో లూయిస్ బ్రెయిలీ వేడుకలు

జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కనిగిరి, న్యూస్‌టుడే: జన సేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా పాఠశాలలో ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకురాలు కదిరి భవాని మాట్లాడుతూ.. ముగ్గుల వేయడం అనేది అనాదిగా వస్తున్న ఆచారమన్నారు. సంక్రాంతి పండుగ సంప్రదాయాలను ఉట్టి పడేలా చూపేవి ముగ్గులు అన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి టీవీ.సుజాత, పీఈటీ వరలక్ష్మి, జన సేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పోటీల్లో భాగంగా వేసిన ముగ్గులు

పంచాయతీలకు చెత్త సేకరణ రిక్షాల వితరణ

వెలిగండ్ల, న్యూస్‌టుడే: హుస్సేన్‌పురం, రాళ్లపల్లి పంచాయతీల్లో చెత్త సేకరణకు మండలానికి చెందిన రెండు క్వారీ కంపెనీలు నాలుగు చెత్త సేకరణ రిక్షాలను వితరణ చేశారు. ఈ రిక్షాలను ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి షరీఫ్ ఆయా పంచాయతీల సర్పంచులకు శనివారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మేజర్ పంచాయతీలైన మొగళ్లూరు, వెలిగండ్ల పంచాయతీలకు చెత్త సేకరణకు రెండు రిక్షాలు వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచులు కడియం శ్రీరాములు, ఇత్తడి మాలకొండయ్య, పెద కోటిరెడ్డి, సోము సోడారెడ్డి పాల్గొన్నారు.



రిక్షా అప్పగిస్తున్న ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు

మొక్కలతోనే మానవ మనుగడ

నుచ్చుపొద(పామూరు):మొక్కలు నాటి పరిరక్షించినపుడే మానవ మనుగడ సాధ్యమని ఎస్‌ఐ సాంబశివయ్య పేర్కొన్నారు. మండలంలోని నుచ్చుపొద ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వారి కుటుంబంలో చేపట్టే ప్రతి చిన్న కార్యక్రమంలోను మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి మల్లెల గురుబ్రహ్మాం, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, వివేక విద్యా సంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, ఖాజారంతుల్లా, ఉపాధ్యాయులు కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఎస్‌ఐ సాంబశివయ్య

కనిగిరి

కూరగాయల ధరలు

టమాటా-10, మిర్చి-20, దొండ-24, బెండ-30, బంగాళదుంప-25, దోస-10, వంగ-25, క్యారెట్-40, గోరుచిక్కుడు-30, కాకర-40, చిక్కుళ్లు-60, చామదుంప-25

మన ఊరిలోనే మన సమస్యలకు పరిష్కారం



పీసీపల్లి: చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ మౌలా సాహెబ్

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా 'జన్మభూమి - మా ఊరు' గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయని, మన ఊరిలో మన సమస్యలను పరిష్కరించే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం కల్పించిందని ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. మండలంలోని హనుమంతాపురం, నందనవనం గ్రామాల్లో శనివారం నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు ఎస్. తిరుపతిరెడ్డి, నాగబ్రహ్మాచారిల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై అధికారులతో సమీక్షించారు. హనుమంతాపురంలో ఇళ్లపట్టాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. వెలుగు ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కును విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల జన్మభూమి సభ్యులు డి.రఘునాథకాశిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, కుందురు నారాయణరెడ్డి, బ్రహ్మంగౌడ్, కోడిపల్లి ఆంజనేయులు, శ్యామల వెంకటేశ్వర్లు, గాయం రామిరెడ్డి, వెలనాటి కోటయ్య, నల్లగండ్ల కోటయ్య, అధికారులు ఎంపీడీవో మల్లికార్జునరావు, తహసీల్దారు సావిత్రిదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపిద్దామని తహసీల్దార్ షేక్ మౌలా సాహెబ్ అన్నారు. మండలంలోని వరిమడుగు, పోతవరం గ్రామాల్లో 'జన్మభూమి- మాఊరు' గ్రామసభలను తహసీల్దార్ మౌలాసాహెబ్, ఎంపీడీవో సురేష్‌బాబుల అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఫైబర్ గ్రిడ్, నిరంతర విద్యుత్తు, ఆహార భద్రత, పంట కుంటల పూర్తి, మరుగుదొడ్ల నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వీటిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాలకు వైద్యాధికారిణి సృజన, పశువైద్యాధికారి నరేందర్, ఎంఆర్‌జీ రమేష్, వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వెలిగండ్ల, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు గ్రామసభల్లో ప్రభుత్వ పథకాలను అర్హులకే పారదర్శకంగా అందజేయాలని ఎంపీపీ ముక్కు జయరాంరెడ్డి అన్నారు. మోటుపల్లి, ఇమ్మడిచెరువు పంచాయతీల్లో తహసీల్దార్ చంద్రావతి, ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు అధ్యక్షతన గ్రామసభలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల జన్మభూమి కమిటీ సభ్యుడు, జిల్లా బీసీ సెల్ నాయకుడు దొడ్డా సుబ్బారెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అన్ని శాఖల అధికారులు పాల్గొని వినతులు స్వీకరించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, రుణ ఉపశమన పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ముక్కు పెద్దిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచులు గాలి తిరుపతిరెడ్డి, బాలగంగయ్య, ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

బొట్లగూడూరు(పామూరు), న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని తెదేపా మండల బాధ్యుడు కదిరి పార్థసారథి పేర్కొన్నారు. మండలంలోని బొట్లగూడూరు, ఇనిమెర్ల గ్రామాల్లో సర్పంచులు కోటపాటి విశాలక్షమ్మ, లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన జన్మభూమి -మా ఊరు గ్రామ సభలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు అధికారులు కృషిచేస్తున్నారన్నారు. ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సంక్రాతి పండుగ కంటే ముందు జన్మభూమి పండగను ప్రజలు సంతోషంగా నిర్వహించుకుంటున్నారని అన్నారు. అనంతరం రైతు రథం కింద మంజూరైన ట్రాక్టర్‌ను ఆవుల వెంకటేశ్వర్లుకు అందజేశారు. అర్హులకు చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు అందించారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ షాలినీదేవి, డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, తెదేపా మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, పారిశ్రామికవేత్త కోటపాటి జనార్థన్, మోపాడు ప్రాజెక్టు ఛైర్మన్ ప్రభాకర్ చౌదరి, మండల ప్రత్యేక అధికారి చల్లా సుబ్బరాయుడు, ఎంపీడీవో నాగభూషణరావు, తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు, దేవరపు మాల్యాద్రి, హుస్సేన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కనిగిరి, న్యూస్‌టుడే: జన్మభూమితో సమస్యలు పరిష్కరించవచ్చని నగర పంచాయతీ ఛైర్మన్ షేక్ చినమస్తాన్ పేర్కొన్నారు. నగర పంచాయతీలోని 8,9,10 వార్డుల్లో 'జన్మభూమి -మా ఊరు' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల వద్దకు అధికారులు, ప్రజాప్రతినిధులను తీసుకొచ్చి వారి సమస్యలు పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. వైస్ ఛైర్మన్ వీవీ.మనోహరరావు మాట్లాడుతూ.. ఏదైనా ప్రభుత్వ పథకం అందకుంటే నేరుగా అధికారులకు అర్జీల రూపేణా ఇవ్వాలన్నారు. అనంతరం చంద్రన్న బీమా పథకం చెక్కులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ కేవీ.పద్మావతి వార్డు సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, చింతం శ్రీను, షేక్ జిలాని, తెదేపా నాయకులు లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వి.బైలు(సి.ఎస్.పురం), న్యూస్‌టుడే: అన్నివర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీపీ తోడేటి పెదఅల్లూరయ్య తెలిపారు. మండలంలోని వి.బైలు, రేగులచెలక, అంబవరం, అయ్యలూరివారిపల్లి గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు' గ్రామసభలను శనివారం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, బ్రాహ్మణ వర్గాలకు ప్రభుత్వం రాయితీ రుణాలను అందిస్తోందని చెప్పారు. వి.బైలు గ్రామంలో పింఛన్లు తెదేపాకు చెందిన వారికే మంజూరు చేస్తున్నారని, అర్హతలు ఉన్నా కొందరికి మంజూరు చేయడం లేదని పలువురు తెలిపారు. అయ్యలూరివారిపల్లి గ్రామంలో పూర్తిస్థాయిలో అంతర్గత రహదారులను సిమెంట్ రహదారులుగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరారు. అంబవరంలో భూములను కంప్యూటరీకరణ చేయాలని రైతులు విన్నవించారు. చంద్రన్న సంక్రాంతి కానుక సరకులు, వడ్డీ లేని రుణాలు, చంద్రన్న బీమా నగదు మంజూరు పత్రాలు, రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేగులచెలక ఎంపీటీసీ సభ్యురాలు పి.సాలమ్మ, వి.బైలు, అయ్యలూరివారిపల్లి, అంబవరం సర్పంచులు ఎస్.వెంకట సుబ్బయ్య, బి.ప్రభంజన, ఎ.రమణయ్య, మండల ప్రత్యేకాధికారి సీహెచ్.చెంచురామయ్య, తహసీల్దార్ వి.పుల్లారావు, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, ఎంఈవో జె.ప్రసాదరావు, పశువైద్యాధికారి షేక్ మునీర్, ప్రభుత్వ వైద్యాధికారి మహబూబ్‌వలి, అరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి గద్దే ఏడుకొండలు, వ్యవసాయాధికారి పి.మునిపార్థసారథి, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖల ఏఈలు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



హెచ్‌ఎంపురం: ఇళ్ల పట్టాలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు



కనిగిరి: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కోదండరామయ్య తదితరులు

కనిగిరి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి- మా ఊరు లక్ష్యమని ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని ఎన్.గొల్లపల్లిలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలని గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎవరికైనా పింఛన్లు రాకున్నా, పక్కాగృహం మంజూరు కాకున్నా, ఇతర పథకాలు రాకున్నా వెంటనే జన్మభూమి గ్రామసభల్లో అర్జీలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో జి.సుబ్బరత్నం, ఎంపీడీవో పి.కోదండరామయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రతాప్‌రెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు బేరి పుల్లారెడ్డి, తెదేపా నాయకులు కృష్ణారెడ్డి, చెంచిరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఇమ్మడిచెరువులో రేషన్ కార్డులు అందిస్తున్న అధికారులు



బొట్లగూడూరులో రైతురథం అందజేస్తున్న కదిరి పార్థసారథి



కనిగిరి: ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న ఛైర్మన్ చినమస్తాన్



వి.బైలు: ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నేడు బాబూరావు వ్యవసాయ కళాశాలలో వార్షికోత్సవం

కనిగిరి, న్యూస్‌టుడే: సీఎస్‌పురం మండలం శీలం వారిపల్లిలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో ఆదివారం వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్టు కదిరి బాబురావు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి, కళాశాల కరస్పాండెంట్ కదిరి పార్థసారథి తెలిపారు. వ్యవసాయ కళాశాల ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తొలి వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కదిరి బాబూరావు తదితరులు హాజరవుతారని తెలిపారు.

తెరపై ఈనాడు

కనిగిరి: సుదర్శన్- 2 కంట్రీస్, శ్రీనివాస- ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), పామూరు: శేషమహల్: ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), కేబీ సినీమ్యాక్స్: ఒక్క క్షణం

ఘనంగా త్యాగరాజ ఆరాధన మహోత్సవం

పామూరు, న్యూస్‌టుడే: త్యాగరాజస్వామి 171వ ఆరాధన మహోత్సవాన్ని పామూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్యనారాయణస్వామి దేవస్థానం వద్ద నుంచి మేళతాళాలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి రఘురామ్ మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణుల కుల దైవం త్యాగరాజస్వామి మందిర నిర్మాణానికి ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వం భూమిని కేటాయించాలన్నారు. కార్యక్రమంలో రాగిపాటి సుధాకర్, ఏడుకొండలు, కృష్ణయ్య, మల్లికార్జున, వెంకటస్వామి, పసుపులేటి చాంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపు నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులు

విద్యాభివృద్ధికి దాతల చేయూత అవసరం

లక్ష్మీనరసాపురం(పామూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతైనా అసరం అని తహసీల్దార్ గోగు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన్మభూమి- మా ఊరు సందర్భంగా నిర్వహించిన ఆటలు, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో నరసింహారావు, ప్రధానోపాధ్యాయులు మాధవరావు, ఉపాధ్యాయులు కొండచెన్నయ్య, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజన పళ్లేలు అందజేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో నరసింహారావు

కొండపి

ట్రాక్టర్ ప్రమాదంపై కేసు నమోదు

కొండపి, న్యూస్‌టుడే: కొండపి పంచాయతీలోని కట్టవారిపాలెంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంపై కేసు నమోదైంది. ఎస్సై చంద్రశేఖర్ వివరాల ప్రకారం... ఆరికట్ల నరసింహా అనే రైతు గ్రామ శివారులోని పొలం నుంచి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా వెనుక నుంచి వచ్చిన ట్రాక్టర్ ఢీకొట్టింది. ప్రమాదంలో నరసింహా తీవ్రంగా గాయపడ్డాడు. దీనిపై శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మర్రిపూడి వీఆర్ఏ మృతి

మర్రిపూడి: మర్రిపూడి గ్రామ రెవెన్యూ సహాయకురాలు గురిజాల మార్తమ్మ శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సుబ్బారావు, ఆర్ఐ డేవిడ్, వీఆర్వోలు ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.15000 నగదు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రమేష్, వీఆర్ఏ సహాయకుల సంఘం అధ్యక్షుడు నాగయ్య, లక్ష్మయ్య, చెన్నయ్య, ఆది లక్ష్మమ్మ, బక్కయ్య పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మల్లెల ఏలియ్యకు నివాళి

పెరిదేపి (కొండపి), న్యూస్‌టుడే: పెరిదేపి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మల్లెల ఏలియ్య అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన స్వగ్రామంలో శనివారం నిర్వహించిన అంత్యక్రియలకు సీపీఎం రాష్ట్ర నాయకుడు జాలా ఆంజయ్య హాజరై ఏలియ్యకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ.. ఏలియ్య ప్రజా ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారన్నారు. మాదిగలకు నివేశన స్థలాలు ఇప్పించడానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. సీపీఎం జిల్లా నాయకుడు ముప్పరాజు కోటయ్య, సింగరాయకొండ ఏరియా కార్యదర్శి రాము, కొండపి ఏరియా కార్యదర్శి కె.జీ మస్తాన్, సీఐటీయూ జిల్లా నాయకుడు జీ.శ్రీను, మండల నాయకులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌తో మాట్లాడుతున్న నాగేంద్రరావు, తదితరులు

తహసీల్దార్‌కు దళిత నాయకుల వినతి

టంగుటూరు, న్యూస్‌టుడే: కొణిజేడు గ్రామంలో ఎస్సీ శ్మశానవాటిక నిర్మాణానికి భూముల కేటాయింపును తక్షణమే నిలిపివేయాలని దళిత నాయకుడు నీలం నాగేంద్రరావు, పలువురు శనివారం తహసీల్దార్ రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ సిబ్బంది ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దళితులు ఆధీనంలో ఉన్న పట్టా భూముల్లో శ్మశానానికి హద్దు రాళ్లు వేయడాన్ని ఆయన తప్పుబట్టారు. పోరంబోకు భూమిని వదిలివేసి, ఎస్సీ భూముల్లో హద్దు రాళ్లు వేయడం దారుణమన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ విచారణ జరిపి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

దళితులపై దాడులు హేయం

కొండపి, న్యూస్‌టుడే: మహారాష్ట్రలో దళితులపై దాడులు చేయడాన్ని నిరసిస్తూ కొండపిలో శనివారం ప్రజాసంఘాలు, అంబేడ్కర్ యువజన సంఘం బాధ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీపీ జిల్లా అధ్యక్షుడు మద్దిరాల మాధవరావు మాట్లాడుతూ.. జనవరి 1వ తేదీన కోరేగావ్‌లోని స్తూపాన్ని సందర్శించేందుకు వెళ్లిన అంబేడ్కర్ అభిమానులపై ఆర్ఎస్ఎస్, భజరంగదళ్ కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కె.జీ మస్తాన్, డీబీఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.కోటయ్య, దళిత నాయకుడు నాగభూషణం, రూబేను, పలువురు యువకులు పాల్గొన్నారు.


ప్రదర్శన నిర్వహిస్తున్న వివిధ సంఘాల నాయకులు

పేదల అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం

- ఎమ్మెల్సీ మాగుంట

జయవరం, వెలగపూడి(టంగుటూరు), న్యూస్‌టుడే: పేదల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. జయవరం, వెలగపూడి గ్రామాల్లో శనివారం నిర్వహించిన 'జన్మభూమి- మా ఊరు' గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. రామతీర్థం తాగునీటి పైపులైన్‌ను టంగుటూరుకు తీసుకురావడానికి ఎమ్మెల్యే స్వామి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. అర్హులైన అందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందజేస్తామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రుణమాఫీని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. మండల ఉపాధ్యాక్షురాలు మొలకలపల్లి శైలజ, ఎంపీడీవో హనుమంతురావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సర్పంచి బంగారు తదితరులు పాల్గొన్నారు.

పెరిదేపి, ముప్పరాజుపాలెం (కొండపి), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని ఎంపీపీ డి.రత్తమ్మ అన్నారు. మండలంలోని పెరిదేపి, ముప్పరాజుపాలెం గ్రామల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఆమె మాట్లాడారు. తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో భాస్కర్‌రెడ్డి. తహసీల్దార్ శ్రీశిల్ప, ఎంపీడీవో ప్రభాకర్, సర్పంచులు సీహెచ్.వెంకటేశ్వర్లు, ఎల్.రత్తమ్మ మండలాధికారులు పాల్గొన్నారు.

నర్శింగోలు, రామచంద్రాపురం(జరుగుమల్లి), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పద్మావతి అన్నారు. నర్శింగోలు, రామచంద్రాపురం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఆమె మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కుటుంబ, సమాజ వికాసం అంశాలతో గ్రామసభలు నిర్వహిస్తున్నటు తెలిపారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు పోకూరీ రవీంద్ర, పోటు మురళి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ సువర్ణరావు, సర్పంచి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చిమట (మర్రిపూడి), న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలనే లక్ష్యంతో గ్రామసభలు నిర్వహిస్తున్నామని సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనువాసులు అన్నారు. జువ్విగుంట, చిమట గ్రామాల్లో శనివారం నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీసభ్యులు నరసింహారావు, తహసీల్దార్ సుబ్బారావు, ఈవోఆర్డీ రాజశేఖర్, వైద్యాధికారిణి సురేఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, గృహనిర్మాణశాఖ ఏఈలు, సర్పంచి రామిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామసభ పరిశీలన

జువ్విగుంట (మర్రిపూడి), న్యూస్‌టుడే: జువ్విగుంటలో జన్మభూమి గ్రామసభను శనివారం కందుకూరు డివిజన్ పరిశీలకుడు రాష్ట్ర ఆటవీశాఖాధికారి అనిల్‌కుమార్ మౌర్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచేందుకు కృషిచేయాలన్నారు. ఆటవీ భూముల్లో చెట్లను సంరక్షించాలని సూచించారు. గ్రామసభల నిర్వహణ పనితీరును పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సాయంత్రానికి కంప్యూటర్లలో ఆన్‌లైన్ చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉపకారవేతనాలు, గర్భిణులకు బాలామృతం పంపిణీ చేశారు.

రావులకొల్లు, ఉప్పలదిన్నె (పొన్నలూరు), న్యూస్‌టుడే : ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపడమే జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో పి.పద్మజ పేర్కొన్నారు. రావులకొల్లు, ఉప్పలదిన్నె, వేంపాడు గ్రామాల్లో శనివారం జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. రావులకొల్లు సభలో అధికారులు శాఖలవారీగా ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను మెచ్చిన సర్పంచి కోటమ్మ తన సొంత నిధులతో చిన్నారులకు బహుమతులు అందజేశారు తహసీల్దార్ ఎస్‌కే హుస్సేన్, ఏఈలు జాలయ్య, నాయబ్‌రసూల్, సాంబశివరావు, ఏవో కోటయ్య, ఏపీఎమ్ శ్రీనివాసులు, ఏపీవో వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సోమరాజుపల్లె(సింగరాయకొండ), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి పి.జెన్నమ్మ అన్నారు. సోమరాజుపల్లెలో సర్పంచి పొనుగోటి చెంచమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ జమీవుల్లా మౌలిక సదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. తహసీల్దార్ కామేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు ఎస్తేరమ్మ, మాజీ ఎంపీపీ మురళి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

అలరించిన ముగ్గుల పోటీలు

సింగరాయకొండ, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సింగరాయకొండ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచి కుంభా నాగమణి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. సంక్రాంతికి ప్రజలందరని సంతోషంగా ఉంచాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సభలు నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ బ్రహ్మయ్య, బ్రహ్మానందరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జన్మభూమి-మా ఊరులో భాగంగా సింగరాయకొండ పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం 5 కే రన్ నిర్వహిస్తున్నట్లు సర్పంచి కుంభా నాగమణి తెలిపారు. యువకులందరూ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె కోరారు.


చంద్రన్న కానుకలు అందిస్తున్న ఎంపీపీ, అధికారులు


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మౌర్య


ముగ్గును పరిశీలిస్తున్న సర్పంచి, తదితరులు

పశుసంవర్ధక శాఖలో మరిన్ని అవకాశాలు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పశుసంవర్ధక కోర్సులు చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ వీసీ డా.హరిబాబు అన్నారు. స్థానిక మలినేని లక్ష్మయ్య వెటర్నరీ కళాశాలను శనివారం డీన్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. పాడి పరిశ్రమ మానవులు ఉన్నంత కాలం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాల్లో నిష్ణాతులుగా తయారు కావాలని సూచించారు. డెయిరీ పరిశ్రమ, పశువులకు సంబంధించిన అనుబంధ కోర్సులు చేసిన వారికి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని డీన్ చంద్రశేఖర్‌రావు అన్నారు. కళాశాలలోని తరగతి గదులు, డెయిరీఫాం, వాటికి అందజేసే గ్రాసం, ఇతర సదుపాయలు, గ్రంథాలయాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డా.మలినేని లక్ష్మయ్య, ప్రిన్సిపల్ నారయ్యానాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


కళాశాలను పరిశీలిస్తున్న వీసీ, డీన్ తదితరులు

తహసీల్దారుపై జేసీకి ఫిర్యాదు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: దళితులకు ఇచ్చిన పట్టా భూమిలో శ్మశానానికి రాళ్లు వేయించిన తహసీల్దారుపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు జేసీ ఎస్.నాగలక్ష్మికి ఫిర్యాదు చేశారు. దళితహక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, కొండమూరి ప్రకాష్, మాచవరపు జూలియన్ తదితరులు ప్రకాశం భవన్‌లో జేసీని కలిసి సమస్యను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. కొణిజేడు గ్రామం సర్వే నంబరు 141, 143, 144, 160లోని ఏడు ఎకరాల భూమిలో రెండు ఎకరాల్లో శ్మశానం కోసం రాత్రికి రాత్రే రాళ్లు వేయించారని ఆరోపించారు.

తెరపై ఈనాడు

సింగరాయకొండ: ప్రశాంతి: హలో, శాంతి: ఒక్క క్షణం, **ఒంగోలు:** రత్నమహల్- ఇన్‌సిడియస్, జుమంజి, గోరంట్ల కాంప్లెక్స్- ఒక్క క్షణం, జుమంజి, అడ్వంచర్, ఇన్‌సిడియస్, గోపి- ఎంసీఏ, సరోజ్‌మయూరి- 2 కంట్రీస్, తులసీరామ్- జ్యుమంజి, సత్యం- హలో, జయరామ్- గరుడవేగ

కొండపి

వసతులు ఇలా.. బోధన సాగేదెలా..?

- పది తరగతుల అయిదే గదులు
- సమస్యల వలయంలో చెన్నిపాడు ఉన్నత పాఠశాల



పాఠశాల భవనం



గ్రామస్థుల విరాళాలతో నిర్మించిన రేకుల షెడ్లు

చెన్నిపాడు(పొన్నలూరు), న్యూస్‌టుడే: సర్కారు బడులను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మసకబారిన చరిత్రకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్‌పై అవగాహన, డిజిటల్ తరగతులను ప్రవేశపెట్టింది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం బాగానే ఉన్నా.. పాఠశాలలకు అవసరమైనన్ని తరగతి గదుల నిర్మాణంపై దృష్టి సారించకపోవడంతో చదువులు కుంటుపడుతున్నాయి. మండలంలోని చెన్నిపాడు ఉన్నత పాఠశాల ప్రస్తుత పరిస్థితి ఇదీ.

2007లో ఉన్నత పాఠశాలగా..

చెన్నిపాడుతో పాటు పరిసర గ్రామాలైన జెడ్.మేకపాడు, బాలిరెడ్డిపాలెం, ఓరుగంటివారిపాలెం, వెదురువారిపాలెం, మంగినంపాడు గ్రామాల విద్యార్థులు ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇలాంటి సమయంలో 2007లో గ్రామస్థులంతా ఏకతాటిపై నిలిచి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చారు. గదుల కొరతను అధిగమించేందుకు పూరిపాకలు వేయించారు. విరాళాలతో విద్యా వలంటీర్లను నియమించి చదువులు చెప్పించడంతో స్థాపించిన మొదటి సంవత్సరంలోనే పదో తరగతి ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత నమోదైంది. అలా వరసగా మూడేళ్లు నూరుశాతం ఫలితాలు నమోదయ్యాయి. ఈ క్రమంలో ప్రభుత్వం దీనిని సక్సెస్ పాఠశాలగా గుర్తించడంతో ఉపాధ్యాయులు కొరత తీరిపోయింది. దీంతో మర్రిపూడి మండలంలోని అయ్యపురాజుపాలెం, జంగాలపల్లె, నరసరాజుపాలెం, జిమేకపాడు గ్రామాల విద్యార్థులు కూడా ఇక్కడికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా అనతికాలంలోనే విద్యార్థుల సంఖ్య 200 దాటింది. అంతవరకు బాగానే ఉన్నా ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడంతో మళ్లీ చిక్కొచ్చిపడింది.

అయిదే గదులు..

ఆంగ్ల మాధ్యమ బోధనవల్ల ఇటు తెలుగు, అటు ఆంగ్లంలో వేర్వేరుగా తరగతులు నిర్వహించాల్సి వచ్చింది. కానీ పాఠశాలకు నూతనంగా నిర్మించిన భవన సముదాయంలో కేవలం 6గదులు మాత్రమే అందుబాటులో ఉండటంతో కొరత సమస్య వచ్చింది. అందులో ఓ గదిని ప్రధానోపాధ్యాయుడికి కేటాయించి.. అందులోనే ఉపాధ్యాయులు, ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించేవారు. తక్కిన 5 గదుల్లోనే రెండు మాధ్యమాల బోధన చేయాల్సి రావడంతో ఉపాధ్యాయులు సమస్యను గ్రామస్థుల దృష్టికి తీసుకెళ్లారు.

రూ. 80వేలతో రేకుల షెడ్లు

సమస్య తీవ్రతను గుర్తించిన గ్రామస్థులు చందాల రూపంలో రూ.80వేలు పోగేసి రేకులతో 3గదులను నిర్మించారు. దీంతో గదుల కొరతను కొంత వరకు అధిగమించినా పూర్తిస్థాయిలో తీరలేదు. రెండు తరగతులకు వరండాలో బోధన చేస్తూ నెట్టుకొస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు నరసింహం తెలిపారు. తాజాగా పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుండటంతో ఉపాధ్యాయులకు, కంప్యూటర్లకు రెండు గదులు అదనంగా కేటాయించాల్సిన అవసరం ఏర్పడింది.

షెడ్లలో బిక్కుబిక్కు

గ్రామస్థుల విరాళాలతో ఏర్పాటు చేసిన రేకుల షెడ్లకు పునాదులు గట్టిగా లేక గోడలకు పగుల్లు వచ్చాయి. విద్యార్థులు కూర్చునే కాంక్రీట్ నేల కూడా పెద్ద నెర్రెలువారి కూలే దశకు చేరింది. పైకప్పు రేకులు గోడల నుంచి వేరుపడి ఎప్పుడు కూలిపోతాయో తెలియడం లేదు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తోంది. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.



వరండానే తరగతి గది



పనులను పరిశీలిస్తున్న షేక్ సంధానిబాషా

రోడ్డు పనుల పరిశీలన

సింగరాయకొండ, న్యూస్‌టుడే: తెదేపాతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సంధానిబాషా అన్నారు. సింగరాయకొండ పంచాయతీలోని బుంగబావి ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. గ్రామీణ రహదారులను సీసీ రోడ్లుగా మార్చాలని ఎమ్మెల్యే స్వామి కృతనిశ్చయంతో ఉన్నారని వివరించారు. మండలంలోని ఏడు గ్రామాల్లో రూర్బన్ పథకం కింద సిమెంట్ రహదారుల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

5కే రన్‌లో భాగస్వాములవ్వాలి

సింగరాయకొండ గ్రామీణం,న్యూస్‌టుడే: స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ఆదివారం ఉదయం ప్రారంభమయ్యే 5కే రన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంఈవో బి. శివన్నారాయణ పిలుపునిచ్చారు. ఉదయం 6 గంటలకు పోలీసు స్టేషను వద్ద ప్రారంభమయ్యే రన్ ప్రధాన రోడ్డులోని ఎంఈవో కార్యాలయం మీదగా వెళ్తుందని వివరించారు.

వర్గీకరణకు అన్ని పక్షాల మద్దతు

పొన్నలూరు, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని పక్షాలు, ప్రజాసంఘాలు మద్దతు తెలుపుతున్నాయని ఎమ్మార్పీఎస్ నాయకుడు రావినూతల చంద్ర అన్నారు. వర్గీకరణ బిల్లుపై అభిప్రాయాలు, మద్దతు కోరుతూ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాల నాయకులతో పొన్నలూరులో శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ.. వర్గీకరణతో ఎస్సీలకే కాకుండా ఉపకులాలన్నింటికీ న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో పాల్గొన్న నాయకులందరూ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపారని వివరించారు. మండల భాజపా, సీపీఐ, సీపీఎం, కాపునాడు, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

పాతసింగరాయకొండ(సింగరాయకొండ), న్యూస్‌టుడే: దక్షిణ సింహాచలంగా పేరుగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరాహా, యోగానంద, రాజ్యలక్ష్మి దేవతామూర్తులను వివిధ రకాల పూలతో అలంకరించి విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం వితరణ చేశారు.



అలంకరణలో రాజ్యలక్ష్మి అమ్మవారు

చంద్రన్న కానుకల పంపిణీ

కనమళ్ల(సింగరాయకొండ గ్రామీణం),న్యూస్‌టుడే: చంద్రన్న కానుకలను పేదలందరూ ఉపయోగించుకొని సంక్రాంతి పండుగను ఆనందంగా నిర్వహించుకోవాలని కనమళ్ల సర్పంచి కట్టా దుర్గారావు అన్నారు. 'జన్మ భూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలోని పలువురుకి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామకమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

కొండపి: సాయిరాం హెచ్.పి గ్యాస్ ఏజెన్సీకి ఆదివారం సెలవు కారణంగా సిలిండర్లు సరఫరా చేయరు.

టంగుటూరు: స్థానిక నిర్మలా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని ఎం.నిడమలూరు, పొందూరు, కొణిజేడు, మర్లపాడు గ్రామాలకు ఆదివారం సిలిండర్లు పంపిణీ చేస్తారు.

మర్రిపూడి: నివేదిత ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు ఆదివారం సెలవు కావడంతో ఏ గ్రామంలోనూ సిలిండర్లు సరఫరా చేయడం లేదు.

పొన్నలూరు: కందుకూరు లక్ష్మీవెంకటేశ్వర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు ఆదివారం సిలిండర్లు సరఫరా చేయరు.

సింగరాయకొండ: స్థానిక శివసాయి హెచ్.పి.గ్యాస్ ఏజెన్సీ వారు ఆదివారం సెలవు కావడంతో గూడెం వద్దకు వచ్చిన వినియోగదారులకు మాత్రమే సిలిండర్లు సరఫరా చేస్తారు.

బ్రిడ్జి నిర్మాణంతో పెరిగిన ఛార్జీలు

- ఆందోళనలో ప్రయాణికులు



బిడ్జి నిర్మిస్తున్న మార్గంలో రహదారిపై ముళ్లకంప

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఊళ్లపాలెం, బింగినపల్లి, పాతసింగరాయకొండ, సోమరాజుపల్లి గ్రామాలకు వెళ్లాలంటే ఊళ్లపాలెం మార్గంలోని రైల్వే ట్రాక్ మీదుగా ప్రయాణించాల్సిందే. ఈ ట్రాక్‌పై బ్రిటీషువారి కాలంలో నిర్మించిన బిడ్జి మరమ్మతులకు గురికావడంతో పెద్ద వాహనాల రాకపోకలను నిలిపివేశారు. దీంతో ఊళ్లపాలెం గ్రామంలోని ఉప్పును తరలించే లారీలు పాతసింగరాయకొండ, సోమరాజుపల్లి మీదుగా తిరిగి వెళ్లాల్సిన వస్తోంది. ఇది గమనించి ఎంపీ వైవీ సుబ్బారెడ్డి బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడంతో అనుమతులొచ్చాయి. పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఫలితంగా ఈ మార్గంలో ఆటోలు, ద్విచక్రవాహనాల రాకపోకలను కూడా నిలిపివేశారు. దీంతో అవి సోమరాజుపల్లి ఇతర మార్గాల మీదుగా తిరిగి ప్రయాణిస్తున్నాయి.

ఛార్జీల భారం...

నిత్యం 50కి పైగా ఆటోల్లో ప్రయాణికులను సింగరాయకొండకు రాకపోకలు సాగిస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులతో ఆటోలు ఇతర మార్గాల ద్వారా వెళ్తున్నాయంటూ ఛార్జీలను రూ. 10నుంచి రూ.15కు పెంచారని ప్రయాణికులు వాపోతున్నారు. దూరం అదే అయినా పక్క మార్గంలో పోవడం, గేటు సమస్యతో ఛార్జీలు పెంచామని ఆటోవాలాలు చెబుతున్నారు. అయితే ఇది మాత్రం తమకు భారంగా మారిందని ప్రయాణికులు అంటున్నారు. బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందా.. తమ ఇబ్బందులు ఎప్పుడు తీరుతాయా అని ఎదురుచూస్తున్నారు.

మీ తోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నెంబర్లు

కొండపి	:	80086 27772
జరుగుమల్లి	:	80085 64422
సింగరాయకొండ గ్రామీణం	:	80085 52686
టంగుటూరు	:	80085 64422
సింగరాయకొండ	:	79950 67038
పొన్నలూరు	:	80085 74083
మర్రిపూడి	:	80085 64433

మార్కాపురం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



క్రీడల్లో రాణించిన విద్యార్థికి నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న దృశ్యం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు లబ్ధిదారులకు అవి సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జన్మభూమి కార్యక్రమం నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్‌కుమార్ పేర్కొన్నారు. గొట్లగట్టు, కాట్రగుంటలో శనివారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారి, డీఈవో ఎన్.వి.సుబ్బారావు మాట్లాడుతూ... గ్రామస్థుల సహకారంతో గొట్లగట్టు పాఠశాల బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. జాతీయ స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీల్లో ప్రతిభ చాటిన పాఠశాల విద్యార్థులు సురేష్, దుర్గను అధికారులు అభినందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, తహసీల్దారు జ్వాల నరసింహ, జడ్పీటీసీ సభ్యుడు మెట్టు వెంకటరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ వూరికూటి వెంకటరామిరెడ్డి, సర్పంచి సుబ్బరత్నమ్మ, ఉప సర్పంచి వెంకటనారాయణస్వామి, ఇరిగేషన్ ఏఈ విశ్వనాథ్, ఏవో కాశీవిశ్వనాథ్, జయదేవ్, మండల స్థాయి అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మంజూరైన ఉపకార వేతనాలు, ఇతర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు.

సమస్యలపై దృష్టి సారించండి

కంభాలపాడు (పొదిలి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని మండల ప్రత్యేకాధికారి బండ్లమూడి రమేష్‌బాబు సూచించారు. కంభాలపాడులో నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. పలు సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నందిపాలెంలో జన్మభూమి గ్రామ కమిటీ అధ్యక్షులు దోర్నాల కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు రసీదులు ఇవ్వాలని... పనికాకపోతే ఎందుకు కాలేదో అర్జీదారుకు తెలయజేయాలని కోరారు. ఉపాధి పథకంలో భాగంగా పండ్లతోటలు పెంచుతున్న రైతులకు పది నెలలుగా బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉందని... పరిష్కరించాలని కోరారు. సర్పంచులు పులిగొర్ల శ్రీనివాసులు, పోతురాజు రాజమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహసీల్దారు విద్యాసాగరుడు, ఈవోఆర్డీ రంగనాయకులు, ఎంపీడీవో రత్నజ్యోతి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



కంభాలపాడులో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రమేష్‌బాబు

5కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొనండి

పొదిలి, న్యూస్‌టుడే: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా పొదిలి పట్టణంలో ఆదివారం 5కె రన్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రత్నజ్యోతి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉదయం 7.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. పొదిలి పట్టణవాసులు, యువత, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు 5కె రన్‌లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జన్మభూమి... ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమంతో ప్రజల వద్దకే పాలన వచ్చిందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం... మార్కాపురం పట్టణంలోని 15, 16, 17 వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. 15వ వార్డులో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి సభలు చక్కటి వేదికలని పేర్కొన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్ మాట్లాడుతూ జన్మభూమి సభల్లో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లికార్జున, కొప్పుల సంధ్య, బుస్సెట్టి నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, సాంఘిక సంక్షేమశాఖ జిల్లా డీడీ లక్ష్మీసుధ, అర్బన్ సీడీపీవో జి.లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఛైర్‌పర్సన్ రాధిక, డీడీ లక్ష్మీసుధ, సీడీపీవో లక్ష్మీదేవి

సంక్షేమాన్ని చేరువ చేసేందుకే...

తుమ్మలచెరువు (తర్లుపాడు), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేశారని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. తుమ్మలచెరువు, కేతగుడిపిలో శనివారం నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ... గతంలో రేషన్ కార్డు కావాలంటే పేదలు ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. జన్మభూమి సభలతో అధికారులనే గ్రామాలకు రప్పించి... అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందజేయడంతో పాటు స్థానిక సమస్యలకు పరిష్కారం చూపుతున్నారన్నారు. పశువైద్యాధికారి వెంకటసురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్‌లో పశుపోషకులకు వివిధ రకాల మందులు అందజేశారు. తుమ్మలచెరువులో వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున ఆధ్వర్యంలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేకంగా స్టాల్ ఏర్పాటు చేశారు. ఎంపీడీవో శ్రీకృష్ణ జన్మభూమి సభల లక్ష్యాన్ని వివరించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి కొండయ్య, మండల ప్రత్యేకాధికారి సుదర్శనరాజు, ఎంపీపీ ఏసుదాసు, జడ్పీటీసీ సభ్యుడు భాషాపతిరెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్‌రెడ్డి, విద్యుత్తు ఏఈ అనిల్‌నాయక్, వైద్యాధికారి రాహుల్, ఈవోఆర్డీ వీరభద్రాచారి, ఎంఈవో సుజాత, హౌసింగ్ ఏఈ పాండురంగారెడ్డి, ఏవో సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా లబ్ధిదారుకు నూతన రేషన్ కార్డు అందజేస్తున్న కందుల, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక మల్లికార్జున్



తుమ్మలచెరువులో సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థినులు

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.కొండయ్య అన్నారు. శనివారం... కొండేపల్లి, రామచంద్రాపురం, పెద్దనాగులవరం, నికరంపల్లె గ్రామాల్లో సభలు నిర్వహించారు. కొండేపల్లిలో ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు గ్రామాలకే వస్తున్నందున... స్థానిక సమస్యలను నేరుగా వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం పొందాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. పెద్దనాగులవరం, నికరంపల్లెలో తహసీల్దారు పి.ఉమారాణి మాట్లాడుతూ చంద్రన్నబీమా, చంద్రన్న పెళ్లికానుక, ఉపకారవేతనాలు, ఆయా కార్పొరేషన్ల ద్వారా అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కాపురం గ్రామీణ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణులకు సాముహిక సీమంతాలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, చంద్రన్న బీమా బాండ్లను లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచులు కె.రామలక్ష్మమ్మ, చెల్లి లక్ష్మయ్య, పి.లలితాదేవి, జంకె కృష్ణారెడ్డి, ఎంపీడీవో సాయికుమార్, డీఈ వేణుగోపాల్‌రెడ్డి, సీడీపీవో షేక్ రమీజాబాను, ఈవోఆర్డీ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా బాండును అందజేస్తున్న ప్రత్యేక అధికారి కొండయ్య, ఎంపీడీవో సాయికుమార్

గొట్లగట్టు పాఠశాల పరిశీలన



క్రీడాకారులతో మాట్లాడుతున్న డీఈవో సుబ్బారావు

గొట్లగట్టు (కొనకనమిట్ల), న్యూస్‌టుడే: గొట్లగట్టు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను డీఈవో సుబ్బారావు శనివారం పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి రూ.88 లక్షలు మంజూరయ్యాయన్నారు. అదనపు తరగతి గదులు, విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు వంటి ఏర్పాటుకు ఈ నిధులు ఖర్చు చేయాలని సూచించారు. పాఠశాలలో నీటి సమస్యను ప్రధానోపాధ్యాయుడు వీరాస్వామి... డీఈవో దృష్టికి తీసుకువెళ్లారు. ఆర్వోప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. క్రీడలు సాధన చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎంఈవో డాంగే, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం పట్టణంలో 11కేవీ విద్యుత్తు తీగ మార్పిడి పనులు చేపడుతున్నందున ఆయా ప్రాంతాల్లో ఆదివారం ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ ఎస్.బాలంకయ్య తెలిపారు. ఎస్సీ,బీసీ కాలనీ, ఒంగోలు రహదారి, ఆర్టీసీ బస్టాండ్ వెనుక ప్రాంతం, చెన్నకేశవనగర్, ఆకాశవాణికేంద్రం ఏరియా, మార్కెట్ కూడలి, దోర్నాల బస్టాండ్, అయ్యప్పస్వామి ఆలయం, మున్సిపల్ కార్యాలయం, రెడ్డి మహిళ కళాశాల, గొర్లడ్డ ఏరియా తదితర ప్రాంతాలకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

వెలుగొండ స్వామికి పూజలు

వెలుగొండ (కొనకనమిట్ల), న్యూస్‌టుడే: వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మి అలివేలుమంగా సమేత స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కొండపై కొలువుదీరిన లక్ష్మమ్మ ఆలయంలో పూజాదికాలు జరిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈవో చెన్నకేశవరెడ్డి, ఆలయ ఛైర్మన్ కాశిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అనంత పద్మనాభునికి జలాభిషేకం



స్వామివారి అభిషేకానికి జలాన్ని తీసుకెళ్తున్న మహిళలు

పాతూరు (పొదిలి), న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా పొదిలి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని నేలమాలిగలో కొలువుదీరిన అనంతపద్మనాభస్వామికి జలాభిషేకం నిర్వహించారు. పొదిలి వాసవీ క్లబ్స్, వాసవీ లెవెన్ ఫ్రెండ్స్, అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ముందుగా వాసవీమాత ఆలయం నుంచి అభిషేక జలాన్ని మహిళలు ఊరేగింపుగా తీసుకొచ్చారు. స్వామివారికి అభిషేకాలు జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నెల 15న స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మార్కాపురం

తెరపై ఈనాడు

మార్కాపురం: జగదీశ్వరి: ఒక్క క్షణం, శ్రీనివాస: ఎంసీఏ, విశ్వేశ్వర: అడ్వెంచర్, విజయా: ఆక్సిజన్, రాధాకృష్ణ: 2 కంట్రీస్, సాయి బాలాజీ: హలో! **పొదిలి:** శ్రీవెంకటేశ్వర: హలో!, హరికృష్ణ : 2 కంట్రీస్, రాఘవేంద్ర: ఎంసీఏ

విద్యా వికాసంతోనే అభివృద్ధి సాధ్యం



పరుగు పందెంలో పోటీ పడుతున్న చిన్నారులు

పొదిలి, న్యూస్‌టుడే: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో ఆటలపోటీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం... పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఎటువంటి మౌలిక సదుపాయాలు అవసరం, ప్రజలు ఏం చేయాలి, ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయన్న అంశాలపై అవగాహన కల్పించారు. పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మరికొన్ని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు పరుగుపందెం, కుర్చీలాట, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 11న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.



కుర్చీలాటలో బాలికలు



శిబిరానికి వచ్చిన వారితో వైద్యులు

ఏకలవ్య కాలనీలో ఉచిత నేత్ర వైద్యసేవలు

ఎస్టేట్ (మార్కాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: మార్కాపురం పారిశ్రామికవాడలోని ఏకలవ్యకాలనీ శాంతినగర్‌లో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పాస్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల సిబ్బంది కాలనీలోని 120 మందిని పరీక్షించారు. 22 మందికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వీరికి త్వరలోనే శస్త్రచికిత్సలు చేస్తామని సిబ్బంది తెలిపారు. రోగులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ ముర్తుజా అలి, కాలనీవాసులు వేశపోగు రాజు, గురవయ్య, కాకర్ల చిన్న, దిలీప్, డేవిడ్, అంకయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో కుష్టు బాధితులకు నిత్యావసర సరకులు, దుస్తులను... చిలకలూరిపేట ఏఎంజీ సంస్థ ప్రతినిధులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి పోతురాజు మాట్లాడుతూ సంస్థ డైరెక్టర్ కె.అరుణ్‌కుమార్ మహంతి ఆధ్వర్యంలో ప్రతి నెలా ఈ ప్రాంతంలోని వంద మంది కుష్టు బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్నట్లు చెప్పారు. జిల్లా మొత్తంగా సుమారు రెండు వేల మందికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కరికి రెండు కిలోల కందిపప్పు, కిలో ఆయిల్, పది కిలోల బియ్యం, రెండు సబ్బులు, ఏడాదికోసారి దుస్తులు, పాదరక్షలు అందజేస్తున్నట్లు చెప్పారు. డీపీఎంవో ప్రసాదరెడ్డి, సాంబిరెడ్డి... బాధితులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు విల్సన్, ఎడ్విన్ తదితరులు పాల్గొన్నారు.

కారు, మినీ ట్రక్కు ఢీ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కంభం నుంచి మార్కాపురం వస్తున్న కారు, మార్కాపురం నుంచి కంభం వెళ్తున్న మినీ ట్రక్కు ఎదురెదురుగా ఢీకొన్నాయి. చింతకుంట సమీపంలో రాష్ట్రీయ రహదారిపై శనివారం సాయంత్రం ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రమాద తీవ్రత ఎక్కువగానే ఉన్నప్పటికీ... ఇరు వాహనాల్లోని వారెవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కారు ముందు భాగం నుజ్జయ్యింది. ప్రమాద విషయం మా దృష్టికి రాలేదన్నారు.



ప్రమాద దృశ్యం

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలని ధర్నా

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించాలని మార్కాపురం పట్టణం, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల కుకింగ్ ఏజెన్సీల వారు ధర్నా చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట శనివారం సాయంత్రం ధర్నా చేశారు. ముందుగా బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఎంఈవో కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు డి.కె.ఎం.రఫి మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతి నెలా రూ.5 వేల గౌరవ వేతనం చెల్లించాలన్నారు. గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 23న తలపెట్టిన సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మి, కోటమ్మ, చెన్నమ్మ, కాశీరత్నం, వెంకటేశ్వరరెడ్డి, జి.చెన్నమ్మ, కాంతమ్మ, పాపులమ్మ, ముర్తుజాబి, లక్ష్మీబాయి, కాశింబీ, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు

9న సీపీఎస్ రద్దుకు ధర్నా

పొదిలి: సీపీఎస్ విధానం రద్దు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 9న పొదిలి తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నట్లు ఏపీ ఎన్జీవో సంఘం మండల అధ్యక్షులు నారు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం... పొదిలి ఎన్జీవో హోంలో పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల సీపీఎస్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9న తాలూకా కేంద్రాల్లో జరిగే ధర్నాలో సీపీఎస్ ఉద్యోగులంతా పాల్గొనాలన్నారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ధర్నా చేపట్టాలన్నారు. సీపీఎస్ విధానం వల్ల కలిగే నష్టాలను పలువురు చర్చించారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రఫీ, ఉపాధ్యాయ సంఘాలు, పింఛనర్ల సంఘం నాయకులు, సీఐటీయూ నాయకులు ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసులరెడ్డి

నేడు మార్కాపురంలో సదస్సు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఈ నెల 9న మార్కాపురం పట్టణంలో ధర్నా నిర్వహించనున్నట్లు తాలుకా ఎన్జీవో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బీవీ శ్రీనివాసశాస్త్రి, నాగేంద్రరెడ్డి శనివారం తెలిపారు. ధర్నా సన్నాహక సమావేశంలో భాగంగా ఆదివారం ఉదయం 10.30 గంటలకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సదస్సు జరుగుతుందన్నారు. సీపీఎస్ ఉద్యోగులంతా పాల్గొనాలని కోరారు.

దాతల సేవలు అభినందనీయం

గజ్జలకొండ (మార్కాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: దాతల ప్రోత్సాహంతోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సాధ్యమని గజ్జలకొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.మల్లునాయక్ అన్నారు. గ్రామానికి చెందిన బత్తుల శంకరప్రసాద్ పాఠశాలకు రూ.పది వేల విలువ చేసే నాలుగు ల్యాబ్ ర్యాక్‌లు, రెండు టేబుళ్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ప్రస్తుతం కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉంటున్నాయన్నారు. విద్యార్థులు బాగా రాణించాలని ఆకాంక్షించారు. దాతను ఉపాధ్యాయులు సత్కరించారు. సర్పంచి బత్తుల నాగయ్య, మాజీ సర్పంచి నారు వెంకటేశ్వరరెడ్డి, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు మల్లునాయక్

గ్యాస్ సమాచారం

మార్కాపురం: స్థానిక సుధాగ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 26న ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న వినియోగదారులకు సోమవారం సిలిండర్లు సరఫరా చేస్తారు.

- స్థానిక భారత్, పీఎల్‌పీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీల్లో ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న వినియోగదారులకు మరుసటి రోజున సిలిండర్లు అందజేస్తారు.

పొదిలి: పొదిలి కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబరు 30 వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. 98488 24365 నెంబరుకు ఫోన్ చేసి గ్యాస్ బుక్ చేసుకోవాలి.

కొనకనమిట్ల: కొనకనమిట్ల సహజ భారత్ గ్యాస్ ఏజెన్సీలో నేరుగా శనివారం నమోదు చేసుకున్న వినియోగదారులకు సోమవారం సిలిండర్లు పంపిణీ చేస్తారు. ఐవీఆర్ఎస్ ద్వారా నమోదు చేసుకున్న వారికి మరుసటి రోజున పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలి

పొదిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి పౌరులుగా ఎదగాలని పొదిలి జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.సి.రాఘవేంద్ర పేర్కొన్నారు. శనివారం పొదిలిలోని మహర్షి ఉన్నత పాఠశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో జరిగే మంచి చెడుల గురించి తెలుసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకొని... దాని సాధన దిశగా కొనసాగాలన్నారు. న్యాయవాదులు వివిధ రకాల అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సదస్సులో జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ శివప్రసాద్, న్యాయవాదులు షేక్ షబ్బీర్, బి.వెంకటేశ్వర్లు, కె.నరసింహరాజు, హరిప్రసాద్, పాఠశాల డైరెక్టర్ సాయి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి రాఘవేంద్ర

నీటి సరఫరా వేళలు

మార్కాపురం: ఈ నెల 8 సోమవారం ఉదయం 5 గంటలకు పెద్దట్యాంకు ద్వారా వడ్డెబజారు, తర్లుపాడు రోడ్డు, వై.పాలెంరోడ్డు; పూలసుబ్బయ్య కాలనీలోని ట్యాంకు ద్వారా పీఎస్ కాలనీ ఆర్చి పరిసరాలు, కొండారెడ్డికాలనీ, బాపూజీ కాలనీ, బిలాల్ మసీదు ప్రాంతాల్లో నీటి సరఫరా ఉంటుందని మున్సిపల్ డీఈ షేక్ సుభాని తెలిపారు.

చెన్నకేశవ దర్శనం

మార్కాపురం: స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, నంద్యాల తిరుమలాచార్యులు తెలిపారు. ఉదయం 6 నుంచి 7 గంటల మధ్య లక్ష్మీచెన్నకేశవస్వామి, రాజ్యలక్ష్మి అమ్మవార్లకు అభిషేకాలు జరుగుతాయన్నారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారికి సహస్ర నామార్చన, 8 గంటలకు పొంగలి, నివేదన, మంగళహారతి అనంతరం సర్వదర్శనం ఉంటుందన్నారు. రాత్రి... సర్వదర్శనం, 8.30 గంటలకు పూజ, నైవేద్యం, మంగళహారతి అనంతరం దేవాలయం తలుపులు మూసివేయనున్నట్లు తెలిపారు.

ఒంగోలు

తహసీల్దారుపై జేసీకి ఫిర్యాదు

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: దళితులకు ఇచ్చిన పట్టా భూమిలో శ్మశానానికి రాళ్లు వేయించిన తహసీల్దారుపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు జేసీ ఎస్.నాగలక్ష్మికి ఫిర్యాదు చేశారు. దళితహక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, కొండమూరి ప్రకాష్, మాచవరపు జూలియన్ తదితరులు ప్రకాశం భవన్‌లో జేసీని కలిసి సమస్యను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. కొణిజేడు గ్రామం సర్వే నంబరు 141, 143, 144, 160లోని ఏడు ఎకరాల భూమిలో రెండు ఎకరాల్లో శ్మశానం కోసం రాత్రికి రాత్రే రాళ్లు వేయించారని ఆరోపించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల ఏడో తేదీ నగరంలోని డీఆర్‌ఆర్‌ఎం ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రక్తపోటు, మధుమేహం, మూర్ఛ తదితరాలకు ముందుగా పరీక్షలు చేయించుకుని వస్తే.. రెండు నెలలకు సరిపడా మందులు ఉచితంగా అందిస్తామన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

రోడ్డు భద్రతపై అవగాహన

ఒంగోలు విద్య : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా స్థానిక గోపాల్ నగర్‌లోని గౌతమి ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు శనివారం నగరంలో ఇలా ప్రదర్శన జరిపారు. పాఠశాల నుంచి బాపూజీ వాణిజ్య సముదాయం వరకూ ప్రదర్శన జరిగింది.

గొలుసు దొంగ అరెస్టు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: నగరంలో ఒంటరిగా నడిచి వెళుతున్న మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులు లాక్కెళుతున్న దొంగలను తాలూకా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి నల్లపూసల దండను స్వాధీనం చేసుకున్నారు. సీఐ గంగా వెంకటేశ్వర్లు కథనం ప్రకారం... నెల్లూరు సంతపేటకు చెందిన కంచి జగదీష్ గత కొంత కాలంగా ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నారు. గత ఏడాది అక్టోబరు ఆరో తేదీ స్థానిక పండరీపురంలో సూరపురాజు సుభాషిణి అనే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్లాడు. అదే ఏడాది డిసెంబరు 23వతేదీ రాజీవ్‌నగర్‌లో రెబ్బవరపు సుబ్బాయమ్మ అనే మహిళ మెడలో నుంచి గొలుసు లాక్కెళ్లేందుకు యత్నించాడు. ఈ కేసులో నిందితుడిని ఎస్.ఐ. పి.శ్రీనివాసరావు అరెస్టు చేసినట్లు సీఐ వెల్లడించారు.

నేడు నగరంలో 5కె రన్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు స్ఫూర్తితో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆదివారం నగరంలో 5కె రన్ చేపడుతున్నట్లు కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 6 గంటలకు ప్రకాశం భవన్ వద్ద నుంచి ఏడు వేల మందితో నడక ప్రారంభమవుతుందన్నారు. కలెక్టర్ వినయ్‌చంద్ పరుగును ప్రారంభిస్తారన్నారు. మంత్రి శిద్దా రాఘవరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ప్రకాశం భవన్ వద్ద నుంచి బయలుదేరి రిమ్స్ మీదుగా పాత జడ్పీ వరకూ వెళ్లి.. తిరిగి ప్రకాశం భవన్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం మీదుగా ఏబీఎం కళాశాల ఆవరణకు చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వాకర్స్, ఒలింపిక్ సంఘం, యువజన సంఘాలు, విద్యార్థులు పాల్గొంటారన్నారు. 5కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తామన్నారు.

సమస్యల చింత.. తీర్చాలి కొంత..!

● ఇక్కట్లు 'ఈనాడు'- వాట్సాప్ దృష్టికి ● పరిష్కరించాలని ప్రజల వినతి


ఒంగోలు నగరం, న్యూస్‌టుడే

జన్మభూమి సరే, మా సమస్యల సంగతేమిటని ప్రశ్నిస్తున్నారు కొందరు నగర ప్రజలు. ఇటీవల మూడు రోజులపాటు పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేశారు. అప్పటి నుంచి పారిశుద్ధ్యం అదుపు తప్పింది. అధికారులంతా జన్మభూమి కార్యక్రమంలో ఉండటంతో పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ లేకుండా పోయింది. ఇలా తమను చికాకు పెడుతున్న సమస్యలన్నిటినీ ప్రజలు 'ఈనాడు- వాట్సాప్' దృష్టికి చిత్ర సహితంగా తీసుకువచ్చారు. వాటిని కమిషనర్ వెంకటకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా- ఆయన ఇలా సమాధానం ఇచ్చారు.



- సమస్య: బైపాస్ రోడ్డు మంగమూరు డొంక కూడలి వద్ద డ్రైనేజీ సౌకర్యం సరిగా లేక హోటళ్లు, కాలనీల నుంచి వచ్చే మురుగునీరు రహదారిపై ప్రవహిస్తోంది. వాసనకు ఒక్క నిమిషం ఉండలేకపోతున్నాం.
  – తిరుపతి స్వామి, వ్యాపారి.
- **కమిషనర్:** జన్మభూమి పూర్తికాగానే పారిశుద్ధ్య పర్యవేక్షకుడిని పంపి.. పరిశీలించి అవసరమైతే డ్రెయిన్ నిర్మాణం చేపడతాం.





- సమస్య: శ్రీనివాసకాలనీ రెండో వీధిలో కాలువలో మురుగు మొత్తం ఎక్కడికక్కడ నిలిచిపోయింది. చెత్తచెదారంతో నిండి 20 రోజులుగా మురుగు నీరు పోవడం లేదు
  – కాసు మోహన్
- **కమిషనర్:** సోమవారం పారిశుద్ధ్య కార్మికులను పంపి మీ వీధిలో కాలువలు శుభ్రం చేయిస్తాం.

వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరిస్తూ వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా ఈ నంబర్లలో ఏదో ఒకదానికి పంపడమే.

ఈ నంబర్లకు పంపవచ్చు
98491 06401,
99121 17001,
79975 63999

- సమస్య: వీఐపీ రోడ్డు తొమ్మిదో వీధిలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మూడు నెలలుగా కాలువలు శుభ్రం చేయడం లేదు. దుర్వాసనకు ఉండలేక పోతున్నాం. దోమల బెడద ఎక్కువైంది.
  – స్థానికుడు
- **కమిషనర్:** రెండు రోజుల్లో మీ సమస్య పరిష్కరిస్తాం.



- సమస్య: పేర్నమిట్ట పరిధిలోని రాజీవ్‌నగర్ ప్రారంభంలో మురుగు నీరు ఎటూ వెళ్లే మార్గం లేక అక్కడే నిల్వ ఉంటోంది. కాలనీవాసులు ఆ మురుగునీటిలోనే నడుస్తున్నారు. కాలనీ కార్పొరేషన్‌లో విలీనమైనా ఇంత వరకూ రోడ్లు, కాలువలు నిర్మించలేదు.
  – వి.భవానీ శంకరశర్మ
- **కమిషనర్:** మార్చి తర్వాత పెట్టే బడ్జెట్‌లో మీ కాలనీకి ప్రాధాన్యం ఇచ్చి రోడ్డు, కాలువలు నిర్మిస్తాం.



- సమస్య : లాయర్‌పేట కొండయ్యబంకు సమీపంలోని మల్లవరపు సదాశివరావు వీధిలో మూడు వీధిదీపాలు 20రోజులుగా వెలగడం లేదు. పిల్లలు ట్యూషన్లకు వెళ్లేందుకు భయపడుతున్నారు. కుక్కల బెడద అధికంగా ఉంది.
  – స్థానికుడు
- **కమిషనర్:** రెండు రోజుల్లో ఎల్‌ఈడీ విభాగం సిబ్బందిని పంపి వీధి దీపాలు బాగు చేయిస్తాం.

లౌకిక ప్రజాస్వామ్యానికి తూట్లు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: దేశంలో లౌకిక ప్రజాస్వామ్యానికి భాజపా తూట్లు పొడుస్తోందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం విమర్శించారు. శనివారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేటు సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆ సంస్థ కార్యకర్తలు నిరసన తెలిపారు. భీమా కొరెగావ్‌లో దళిత యువకులపై రాళ్లతో దాడి చేసిన ఘటన వెనుక భాజపా హస్తం ఉందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి పౌరులంతా ఐక్యం కావాలని, దళితులపై దాడి జరుగుతున్నా భాజపా, తెదేపా మౌనం పాటించడం దుర్మార్గమని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మజుందర్, కేవీపీఎస్ నగర కార్యదర్శి అత్తింటి శ్రీనివాసు, పీఎన్‌ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసులు, డైఫీ జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శి జి.బాలకృష్ణ, బాటకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నిరసన

అగ్రహారం రైల్వే గేటు వద్ద....

అండర్‌పాస్ నిర్మాణానికి ఏర్పాట్లు

● ఆర్‌అండ్‌బీ, రైల్వే అధికారుల ఉమ్మడి పరిశీలన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని అగ్రహారం రోడ్డులో రైల్వే గేటు వల్ల దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న త్వరలో పరిష్కారం కలగనుంది. కేంద్ర రైల్వేశాఖ నిధులతో ఆ మార్గంలో అండర్‌పాస్ నిర్మించాలని ప్రతిపాదించారు. దాంతో శనివారం రైల్వే, ఆర్‌అండ్‌బీ అధికారులు ఉమ్మడిగా స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కూడా ఈ పరిశీలనలో పాల్గొన్నారు. రైల్వే గేటు వల్ల రైలు పట్టాలకు తూర్పు వైపు ఉన్న ఏడు కాలనీలు, అగ్రహారం గ్రామస్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. రైలు వచ్చినప్పుడల్లా గేటు మూసివేయడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. సమస్యను ప్రజాప్రతినిధులు కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా- ఫ్లైఓవర్ బ్రిడ్జినో, అండర్ పాస్‌నో.. ఏది వీలైతే అది నిర్మించడానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఆ క్రమంలోనే రైల్వే నిర్మాణ విభాగం సీనియర్ సెక్షన్ అధికారి రాజేంద్రప్రసాద్, ఆర్‌అండ్‌బీ ఇంజినీరు దేవదాసు, నగరపాలక సంస్థ ఎంఈ సుందరరామిరెడ్డి రైల్వే గేటు వద్ద స్థలాన్ని పరిశీలించారు. అండర్‌పాస్ నిర్మాణమే మంచిదనే అభిప్రాయానికి వచ్చారు. త్వరలో అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైల్వే ఇంజనీర్లతో మాట్లాడుతూ కరవది, సూరారెడ్డిపాలెం వద్ద కూడా అండర్‌పాస్‌లు నిర్మాణం చేపట్టాలన్నారు. అక్కడ ఇప్పటికే మంజూరైనందున త్వరగా పనులు మొదలు పెట్టాలని కోరారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, రైల్వే, ఆర్‌అండ్‌బీ అధికారులు

ఒంగోలు

సీపీఎస్ ఉద్యోగుల ఆందోళనకు సీఐటీయూ మద్దతు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగులు చేపట్టిన ఆందోళనకు సీఐటీయూ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతునిస్తుందని సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందర్, చీకటి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత పింఛను విధానం పునరుద్ధరించాలని కోరుతూ ఈ నెల తొమ్మిదో తేదీ పాత తాలూకా కేంద్రాల్లో చేపట్టే ధర్నాలో సీఐటీయూ ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

తెరపై ఈనాడు

రత్నమహల్ - ఇన్‌సిడియస్, గోరంట్ల కాంప్లెక్స్ - ఒక్క క్షణం, జ్యూమంజి, అడ్వంచర్, ఇన్‌సిడియస్, గోపి - ఎంసీఏ, సరోజ్‌మయూరి - 2 కంట్రీస్, తులసీరామ్ - జ్యూమంజి, సత్యం - హలో, జయరామ్- గరుడవేగ.

అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు

● అర్జీలన్నీ పరిష్కరిస్తాం ● ఎమ్మెల్యే దామచర్ల



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

భాగ్యనగర్(ఒంగోలు నగరం), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. శనివారం నగరంలోని 20, 21, 22, 23, 24 డివిజన్లలో జన్మభూమి- మా ఊరు సభలు జరిగాయి. భాగ్యనగర్ పార్కు వద్ద, అంబేడ్కర్ భవన్, ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ ఎదుట కృష్ణ మందిరంలో జరిగిన సభలకు ఎమ్మెల్యే దామచర్ల హాజరయ్యారు. కమిషనర్ వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకూ సుమారు 15 వేల అర్జీలు ప్రజల నుంచి అందాయని, వాటిని కంప్యూటరీకరించి ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం దరఖాస్తు చేసిన వారికి త్వరలోనే మంజూరు చేస్తారన్నారు. మరుగుదొడ్లు లేని వారు అధికారులకు తెలిపితే.. వెంటనే నిర్మిస్తామన్నారు. పీవీఆర్ స్కూలు వద్ద జరిగిన సభలో ప్రత్యేక అధికారి విజయమోహన్ పాల్గొన్నారు. భాగ్యనగర్‌లో సభాప్రాంగణం వద్ద వేసిన ముగ్గులను ఎమ్మెల్యే తిలకించారు. కార్యక్రమంలో ఎంఈ సుందరరామిరెడ్డి, సహాయ కమిషనర్ బ్రహ్మయ్య, తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఆదివారం 25, 26, 27, 28, 29 డివిజన్లలో సభలు జరుగుతాయని కమిషనర్ వివరించారు.

మురుగు కాలువ పనుల పరిశీలన

వెంకటేశ్వర కాలనీ(ఒంగోలు అర్బన్), న్యూస్‌టుడే: నగరంలోని వెంకటేశ్వర కాలనీలో మురుగునీటి కాలువల పనులను ఎమ్మెల్యే దామచర్ల పరిశీలించారు. కాలువల కోసం తీసి గుంతలను చూశారు. స్థానిక నివాసితుల ఇళ్ల ప్రహరీలు పడిపోవడంతో పునర్నిర్మించాలని కమిషనర్ వెంకటకృష్ణను ఆదేశించారు. కాలనీ ప్రధాన రహదారి బైపాస్ వరకూ సీసీ రోడ్డును నిర్మించాలని కోరారు. స్థానికులు సామాజిక భవనం మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట కమిషనర్ వెంకటకృష్ణ, నగరపాలక సంస్థ అధికారులు, డివిజన్ అధ్యక్షుడు మీరావలి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

రాజుపాలెం(కొత్తపట్నం): గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి, మెప్మా పీడీ అన్నపూర్ణ అన్నారు. కొత్తపట్నం మండలం రాజుపాలెంలో జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు సాధికార మిత్రలను నియమించారన్నారు. జడ్పీటీసీ సభ్యులు విజయ, ఈవోఆర్డీ అజిత, తహసీల్దారు సుబ్బారావు, విద్యుత్తుశాఖ ఏఈ సురేష్, వెలుగు ఏపీఎం కోటేశ్వరరావు, గృహ నిర్మాణశాఖ ఏఈ భగవాన్ తదితరులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు.

❖ కరవది(ఒంగోలు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు చిరంజీవి సూచించారు. కరవది పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. కొత్త కార్డుల్లో తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తామన్నారు. మండల ప్రత్యేక అధికారి రవికుమార్, ఎంపీడీవో బాలచెన్నయ్య, కరవది పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటరామయ్య, వ్యవసాయాధికారి వేణుగోపాల్, విద్యుత్తుశాఖ ఏఈ శివప్రసాద్, వెలుగు ఏపీఎం విజయకుమారి, సర్పంచి దుర్గారాణి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

పాలిటెక్నిక్ విద్యపై అవగాహన

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలం ఈతముక్కల ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు శనివారం పాలిటెక్నిక్ విద్య- ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రధానాచార్యులు సుశీల్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని పాదర్తి, రంగాయపాలెం, మడనూరు, రాజుపాలెం, గవండ్లపాలెం గ్రామాల్లో ఓడీఎఫ్‌పై అవగాహన కల్పించారు.



కార్డుదారులకు చంద్రన్న కానుకలను అందజేస్తున్న తహసీల్దారు చిరంజీవి

రుణమేళా అభినందనీయం

సమతానగర్, న్యూస్‌టుడే: సిండికేట్ బ్యాంకు వ్యవసాయ రుణాలు, ప్రభుత్వ పథకాల అమలులో ముందుందని, నేడు మెగా కారు మేళాను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. శనివారం నెల్లూరు బస్టాండ్‌లోని ఎమ్మెస్ ఫంక్షన్ హాలులో సిండికెట్ బ్యాంకు రీజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రుణ మేళాను ఆయన ప్రారంభించారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కారును స్వయంగా నడిపి నాణ్యతను పరిశీలించారు. సిండికేట్ బ్యాంకు రీజనల్ మేనేజరు హరేషాబాబు మాట్లాడుతూ రుణమేళాలో అర్హులైన వారికి కారు తీసుకునేందుకు అప్పటికప్పుడే రుణం మంజూరు చేయడంతోపాటు 95 శాతం రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మేళా ఆదివారం రాత్రి వరకూ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజరు అరుణ్‌ప్రసాద్, ఎల్‌డీఎం వెంకటేశ్వరరావు, ఇతర శాఖల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మెగా గ్రౌండింగ్ మేళాకు సిద్ధమవుదాం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న మెగా గ్రౌండింగ్ మేళా జరగనుందని, ఆలోపు లబ్ధిదారులందరికీ రుణాలు మంజూరు చేయాలని కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ బ్యాంకర్లను కోరారు. శనివారం ఆయన తన కార్యాలయంలో నగరంలోని బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. బ్యాంకుల వవారీగా లక్ష్యాలను తెలిపారు. దానికి బ్యాంకర్లు సాధ్యమైనంత వరకూ ఈ లోపు కొన్ని రుణాలు విడుదల చేస్తామన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ బ్రహ్మయ్య, ఎంఈ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ వెంకటకృష్ణ

పీహెచ్‌డీ ప్రదానం



ప్రసాదరెడ్డి

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఒంగోలు కేంద్రంలో గ్రంథాలయ పాలకుడిగా విధులు నిర్వహిస్తున్న అందలపల్లి హరిప్రసాదరెడ్డి లైబ్రరీ ఇన్ఫర్మేషన్ కోర్సులో రాయలసీమ విశ్వవిద్యాలయం నుంచి ఈ నెల అయిదో తేదీ డాక్టరేట్ అందుకున్నారు. ఎలక్ట్రానిక్ సోర్సెస్ ఇన్ సెలెక్టడ్ ఇంజినీరింగ్ కాలేజీ లైబ్రరీస్ ఇన్ నాగార్జున యూనివర్సిటీ అన్న అంశంపై ఎస్వీయూ ఆచార్యులు పుల్లారెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శనివారం పీజీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసాదరెడ్డిని ప్రత్యేక అధికారి సోమశేఖర్, ఇతర అధ్యాపకులు అభినందించారు.

సింగిల్ విండో విధానంతో ఉపశమనం

❖ ఏపీ ప్రైవేటు పాఠశాలల సంఘం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రైవేటు విద్యా సంస్థల పునరుద్ధరణకు సింగిల్ విండో విధానం అమలు చేయాలని ఏపీ ప్రైవేటు పాఠశాలల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం సంఘం జిల్లా కమిటీ సమావేశం స్థానిక పంచాయతీరాజ్ అతిథిగృహంలో జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు కరీముల్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సుందరరామ్ మాట్లాడారు. పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు, పునరుద్ధరణ విషయంలో కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అన్ని అనుమతులు లభించేలా విధానం రూపొందించాలన్నారు. విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి ప్రైవేటు విద్యా సంస్థల్లో 25 శాతం సీట్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా బోధనా రుసుములు చెల్లించాలని కోరారు. సమావేశంలో అప్సా రాష్ట్ర ప్రతినిధులు రాము, హరిబాబు, ప్రభాకరరావు, రాజారావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు

నేడు చినగంజాంలో 5కే రన్

చినగంజాం, న్యూస్‌టుడే: జన్మభూమి- మన ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు పల్లెపాలెం ఆర్‌అండ్‌బీ రహదారి వద్ద 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చిమిరేల శివమల్లేశ్వరప్ప తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు నాగరాజుపల్లి రోడ్డులోని గృహాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటుపై స్థానిక మహిళలు శనివారం రాత్రి ఆందోళన చేపట్టారు. నాగరాజుపల్లి రోడ్డులోని ఓ పొగాకు ఫ్యాక్టరీ సమీపంలో ఇళ్లమధ్య మద్యం దుకాణం ఏర్పాటుకు యజమాని సన్నాహాలు చేస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న సమీప మహిళలు ఆందోళన చేశారు. పోలీసులు చేరుకొని పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు.

పేదల చెంతకు సంక్షేమ ఫలాలు


వ్యవసాయ పరికరాలను పంపిణీ చేస్తున్న ఏలూరి


చినగంజాం : ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పరిశీలకులు చక్రవర్తి


విజేతలకు బహుమతులను అందజేస్తున్న అధికారులు


రంగప్పనాయుడుపాలెంలో చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న డీఎస్వో వెంకటేశ్వర్లు


నాగరాజుపల్లి: చంద్రన్న కానుక అందజేస్తున్న అధికారి చక్రవర్తి

పూనూరు(యద్దనపూడి), న్యూస్‌టుడే: గ్రామీణప్రాంత ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మండలంలోని పూనూరు గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభకు హాజరయ్యారు. గ్రామాల్లో రక్షితనీరు, సీసీరోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు, పంచాయతీ భవనాలు వంటి కార్యక్రమాలను వేగవంతంగా చేపడుతున్నామన్నారు. పూనూరులో ఇప్పటికే రూ. 2.5 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ మంత్రి నారా లోకేశ్‌లు రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నారన్నారు. నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు రూ. 17 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణిలకు సీమంతాలు, రైతులకు రాయితీపై పనిముట్లు పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. సభలో ఎంపీడీవో రాంబాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీపీ వేల్పుల దేవమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు ఇంటూరి సౌజన్య, సర్పంచి బోయపాటి సాంబశివరావు, ఈవో మురళి, సీడీపీవో విజయలక్ష్మి, ఏవో ఐ.సుమతి, నల్లపనేని రంగయ్యచౌదరి, రావిపాటి సీతయ్య, మురళి, బత్తుల కోటేశ్వరారవు, రాము, రవి, దరువూరి వీరయ్య తదతరులు పాల్గొన్నారు.

రాజుబంగారుపాలెంలో...

రాజుబంగారుపాలెం, (చినగంజాం): ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమిషనర్, పర్చూరు నియోజకవర్గ పరిశీలకులు చక్రవర్తి అన్నారు. రాజుబంగారుపాలెంలో జన్మభూమి- మన ఊరు గ్రామసభ సర్పంచి డి.ఏడుకొండలు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు నిర్మల మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఇబ్బందులు కలిగేలా రొయ్యల చెరువుల తవ్విన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మండల జన్మభూమి కమిటీ సభ్యులు యార్లగడ్డ లక్ష్మి, పొద వీరయ్యలు మాట్లాడుతూ రాజుబంగారుపాలెం ప్రజలు చిరకాల కోరిక రొంపేరుపై వంతెన నిర్మాణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పట్టుదలతో రొంపేరుపై ఎన్టీఆర్ వారధిని సాధించారన్నారు. రాజుబంగారుపాలెం జడ్పీపాఠశాలకు అవసరమైన స్థలాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయురాలు పి.శ్రీలక్ష్మి కోరారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, చింతగుంపల పీఏసీఎస్ అధ్యక్షులు తుమ్మలపెంట జయరావు, తెదేపా నాయకులు కోకి భాస్కరరెడ్డి, కుంభా నాగమణి, గ్రామ కార్యదర్శి సురేష్‌బాబు అందజేశారు.

రంగప్పనాయుడుపాలెంలో...

నాయుడువారిపాలెం (కారంచేడు): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. కారంచేడు మండలం రంగప్పనాయుడుపాలెంలో శనివారం జన్మభూమి గ్రామ సభ జరిగింది. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామసభల్లో ఇచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకను అధికారుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి అనంతలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు దగ్గుబాటి నాగజ్యోతి, ఎంపీపీ మాదాసు మరియమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రభాకరరావు, ఎంపీడీఓ ఉమ, తహసీల్దార్ సీహెచ్.రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పరిష్కరించేందుకే...

దేవరపల్లి, కొమర్నేనివారిపాలెం (పర్చూరు): ప్రజల సమస్యలు తెలుసుకొని పారదర్శకంగా పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఉషారాణి అన్నారు. పర్చూరు మండలంలోని భూషాయపాలెం, కొమర్నేనివారిపాలెం, పోతుకట్ల, దేవరపల్లి గ్రామాలలో శనివారం గ్రామ సభలు జరిగాయి. జడ్పీటీసీ సభ్యురాలు ఉషారాణి మాట్లాడుతూ పేదలు నెలకు రూ.పది వేలు ఆదాయం పొందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సభలలో రేషను కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. దేవరపల్లిలో ఆత్మహత్య చేసుకున్న ఎ.నాగార్జున కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 50 వేల చెక్కును అధికారులు అందజేశారు. కార్యక్రమాలలో ఎంపీపీ తెలగతోటి కుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గండు సుబ్బారావు, సర్పంచులు ఎ.హృషికేశవరావు, మున్నంగి శ్రీనివాసరావు, జాగర్లమూడి సుబ్బారావు, తెదేపా నాయకులు రావి రమణయ్యచౌదరి, మానం హరిబాబు, రావి రంగనాథబాబు, తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రమీలాదేవి, ఉపతహసీల్దార్ జి.ప్రభాకరరావు, ఆర్ఐలు నాగార్జున, హనుమంతరావు, ఉద్యానశాఖాధికారి శ్రీలక్ష్మి, ఏపీఎం రామకృష్ణ, ఏపీఓ రేణుక, గృహనిర్మాణశాఖ ఏఈ ఖాదర్‌వలి, పంచాయతీరాజ్ ఏఈఈలు శివన్నారాయణ, శ్రీనివాసరావు, ఎంఈవో నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


పూనూరు సభలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి, అధికారులు

నాగరాజుపల్లిలో...

నాగరాజుపల్లి(యద్దనపూడి): గ్రామీణప్రాంత పేదలపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందని రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమిషనర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి చక్రవర్తి తెలిపారు. మార్టూరు మండలం నాగరాజుపల్లిలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభకు విచ్చేశారు. రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతుల పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరచి ప్రభుత్వం ఫిజియోథెరపీని చేరువచేసిందన్నారు. అలాగే వృద్ధులు, వయోవృద్ధులకు సంక్షేమ ఫలాలను అందిజ్తోందని వెల్లడించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో శ్రీరామచంద్రమూర్తి, మండల ప్రత్యేకాధికారి బి.ఎఫ్రాయిమ్‌లు హాజరై ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సభలో వివరించారు. ఏవో వెంకటకృష్ణ, మిన్నెకంటి రవి, సొసైటీ అధ్యక్షుడు దివ్వే కిశోర్, సర్పంచి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నక్కలపాలెంలో...

నక్కలపాలెం (ఇంకొల్లు) : ప్రభుత్వం రైతులకు అందచేసే రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్ అన్నారు. నక్కలపాలెంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆయన మాట్లాడారు. సభకు సర్పంచి జి.ఏసమ్మ అధ్యక్షత వహించారు. ప్రభుత్వం రైతులకు రాయతీపై వ్యవసాయపరికరాలు అందచేస్తోదన్నారు. ఉపాధిహామి పథకం ద్వారా పంటకుంటలు ఉచితంగా తీస్తున్నారని కిరణ్‌కుమార్ తెలిపారు. గ్రామస్థులు 48 వినతులు అందచేశారు. 20మంది విద్యార్థులకు రూ.1200వంతున ఉపకారవేతనాలు అందచేశారు. చంద్రన్న సంక్రాంతి కానులు, రేషన్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. సూదివారిపాలెంలో జరిగిన జన్మభూమి గ్రామ సభకు సర్పంచి పాలపర్తి పార్వతి అధ్యక్షత వహించారు. గ్రామస్థులు 32 వినతులు అందచేశారు. గ్రామంలోని 64మంది విద్యార్థులకు రూ. 76వేల ఉపకారవేతనాలు అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు గుంజి వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు ఎంపీడీవో స్వరూపరాణి, తహసీల్దార్ లక్ష్మీకుమారి, వివిధ శాఖల అధికారులు వంశీకృష్ణ, రామకృష్ణ, శ్రీనివాసరావు, సుబ్బారావు, మహలక్ష్మి, కార్యదర్శులు పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.


పోతుకట్లలో ...


కొమర్నేనివారిపాలెంలో ...

ఆంజనేయునికి పూజలు

పావులూరు (ఇంకొల్లు) న్యూస్‌టుడే: పొలిమేర వీరాంజనేయ స్వామికి శనివారం విశేష పూజలు జరిగాయి ధనుర్మాసం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అర్చనలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అన్నప్రాసనలు, వాహన పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అలహరి రాంబాబు, రమేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసంద్భంగా కాకతీయ అన్నదాన సత్రం, పాటు ఆలయ ప్రాంగణంలోని వివిధ సామాజిక సత్రాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు.


అన్నదానం నిర్వహిస్తున్న కాకతీయ సేవాసమితి

విద్యార్థులకు సంచుల పంపిణీ

దుద్దుకూరు (ఇంకొల్లు) న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇంకొల్లులోని బ్యాంక్ ఆఫ్ ఇండియా దుద్దుకూరు ఆచార్య రంగా జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూలు సంచులు అందజేసింది. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ పి.సత్యనారాయణ మూర్తి రూ. 20వేలు విలువచేసే 120 బ్యాగులను విద్యార్థులకు అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయని ఈశ్వరివాణి, ఉపాధ్యాయులు చెంచయ్య, వీరాంజనేయులు, పాపేశం పంతులు, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, కవిత, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.


అందచేసిన సంచులతో విద్యార్థులు

కూరగాయల ధరలు

వంకాయ: 26, దొండకాయ: 24, బీరకాయ: 36, బెండకాయ: 30, చిక్కుళ్లు: 30, క్యాబేజీ: 20, దోసకాయ: 24, దుంప: 22, టమాట:12, క్యారెట్: 60, కాకరకాయ: 40, మిరపకాయ: 30, గోంగూర కట్ట: 5

పర్చూరు

వైజ్ఞానిక ప్రతిభ

● దక్షిణ భారత పోటీలకు ఎంపిక ● ఉపాధ్యాయులు మీర్జాన్, నాగేశ్వర రావులకు గుర్తింపు



మంత్రి నారాయణ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న మీర్జాన్

చెరుకూరు (పర్చూరు) న్యూస్‌టుడే: దక్షిణ భారత స్థాయిలో జరిగే పోటీలకు పర్చూరు మండలం చెరుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రూపొందించిన రివర్ క్లీనింగ్ బోట్ (పడవ) ఎంపికైంది. గత నెల చివరి వారంలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్న ఎం. ఎస్. మీర్జాన్ ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. సముద్రం, నదులు, సరస్సుల్లో వ్యర్థాలను తొలగించే బోట్‌ను ఆయన రూపొందించారు. దాని పనితీరును న్యాయనిర్ణేతలకు వివరించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. రాష్ట్ర విద్యా పరిశోధన మండలి ఆచార్యుడు దీని పనితీరును పరిశీలించి ప్రత్యేకంగా అభినందించినట్లు చెప్పారు. ఈనెల 8 నుంచి 12 వరకు హైదరాబాద్‌లో జరగనున్న దక్షిణ భారతదేశ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా శనివారం చెరుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో అభినందన సభ జరిగింది. పాఠశాల పేరును ఇనుమడింపజేశారని ప్రధానోపాధ్యాయుడు ఎం. వి. సుబ్బారావు, ఉపాధ్యాయులు కొనియాడారు.

ఎంపికైన ఇసుకదర్శి నమూనాలు

ఇసుకదర్శి(మార్టూరు), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో ఇసుకదర్శి సత్తాచాటింది. ఈ ప్రాంతానికి చెందిన సామాన్యశాస్త్ర ఉపాధ్యాయుడు నూకతోటి నాగేశ్వరరావు డిటెక్షన్ ఆఫ్ డ్రైవర్స్ ఫర్‌ది ప్రొటెక్షన్ ఆఫ్ డ్రైవింగ్ అనే అంశంపై నమూనా, అదే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పెట్లూరి కిశోర్ ఆటోమేటిక్ రిగ్గింగ్‌లెస్ ఓటింగ్ మిషన్‌ను తయారుచేసి ప్రదర్శనలో ఉంచారు. ఇవి రెండూ ఎంపికయ్యాయి. ఈమేరకు ఇసుకదర్శి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు విజేతలను అభినందించారు. నెల్లూరులో మంత్రి నారాయణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్నామన్నారు.



మంత్రి నారాయణ చేతులమీదుగా అవార్డులు అందుకుంటున్న ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు, విద్యార్థి కిశోర్

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

పర్చూరు	8008574100
ఇంకొల్లు	8008574102
చినగంజాం	8008574103
మార్టూరు, యద్దనపూడి	8008574106



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టరు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరు పట్టివేత

కడవకుదురు, (చినగంజాం), న్యూస్‌టుడే: కడవకుదురులోని ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం సాయంత్రం పట్టుకున్నట్లు ఎస్సై కొమరిశెట్టి సురేష్ తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్‌ను మైనింగ్‌శాఖ వారికి తెలియజేసినట్లు ఎస్సై వివరించారు.

బహిరంగ మల విసర్జన వ్యాధులకు మూలం

పర్చూరు, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన వ్యాధులకు మూలమని నినాదాలు చేస్తూ శారదా ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పాఠశాల నుంచి బయలుదేరి బొమ్మల కూడలి వరకూ ఈ ర్యాలీ కొనసాగింది. బొమ్మల కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రెహ్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పర్చూరులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



డిజిటల్ తరగతి గదిని ప్రారంభించిన అతిథులు, ఉపాధ్యాయులు

ప్రవాసాంధ్రుల చేయూత అభినందనీయం

బొబ్బేపల్లి (మార్టూరు), న్యూస్‌టుడే: గ్రామీణప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు ప్రవాసాంధ్రులు అందిస్తున్న తోడ్పాటు మరువలేనిదని సర్పంచి పెంటేల రామారావు అన్నారు. బొబ్బేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం డిజిటల్ తరగతి గదిని శనివారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన గంగా వినీల తన తండ్రి గంగా ఆంజనేయులు జ్ఞాపకార్థం దీనికి కావాల్సిన సహకారం అందించడాన్ని ఉపాధ్యాయులు కొనియాడారు. తేలప్రోలు సాంబశివరావు, హెచ్ఎం తాతా శేఖర్, ఉపాధ్యాయులు అలీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

తాటివారిపాలెం(మార్టూరు),న్యూస్‌టుడే: మండలంలోని తాటివారిపాలెంలో రవి అనేవ్యక్తి మందు బిళ్లలు మింగి ఆత్మహత్యకు యత్నించాడు. 108లో చిలకలూరిపేట వైద్యశాలకు తరలించినట్లు వాహన సిబ్బంది నాగేశ్వరమ్మ తెలిపారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

చీరాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యతోపాటు క్రీడల్లో రాణించటం అభినందనీయమని చైతన్యభారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సోమేశ్వరరావు అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ స్థాయిలో శుక్రవారం చిలకలూరిపేట చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాలలో తైక్వాండో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో తమ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న సాయితేజ, బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న వినీత బంగారు పతకాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతోపాటు శిక్షకుడు సయ్యద్ సలావుద్దీన్‌ను కళాశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముంగర రాంబాబు, ప్రతినిధులు సురేష్, ఉస్మాన్, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సోలార్ బ్యాటరీ చోరీచేస్తున్న మహిళ పట్టివేత

మార్టూరు,న్యూస్‌టుడే: మార్టూరులోని తూర్పుబజారులో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్తు దీపానికి చెందిన బ్యాటరీని దొంగిలించేందుకు యత్నిస్తున్న ఓ మహిళను గ్రామస్థులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. శనివారం వలపర్లకు చెందిన మహిళ స్తంభానికి ఏర్పాటుచేసిన బ్యాటరీని పైనుంచి కిందకుదింపి గోతంలో వేసుకుని వెళ్తుండగా గుర్తించిన స్థానికులు పట్టుకున్నారు. అనంతరం పోలీసులకు అప్పడించామని మాజీ ఉపసర్పంచి కమ్మ శివనాగేశ్వరరావు తెలిపారు.

చినగంజాం పాఠశాల పరిశీలన

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం జడ్పీ పాఠశాలను శనివారం పర్చూరు ఉప విద్యాశాఖాధికారిణి ఎం. సుజాత సందర్శించారు. సైన్సు ల్యాబ్‌ను ఉపాధ్యాయుల రిజిస్టర్‌ను పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల వివరాలను హెచ్ఎం ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖాధికారిణి విలేకర్లతో మాట్లాడుతూ పాఠశాలలోని తరగతి గదులన్నింటిని పరిశీలించానన్నారు. సైన్సు ప్రయోగశాల బాగుందన్నారు. డిజిటల్ తరగతిలో ప్రొజెక్టర్ ఉందని, అందుకు అవసరమైన సీపీయు తదితర వాటిని ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనులు పాల్గొన్నారు.



ప్రయోగశాలలో పరికరాలను పరిశీలిస్తున్న ఉప విద్యాశాఖాధికారిణి సుజాత

నగదు చోరీపై కేసు నమోదు

మార్టూరు,న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో విజయవాడ నుంచి తిరుపతి వెళుతున్న ప్రయాణికురాలి పర్సు, నగదు దొంగిలించిన సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి. నాగమల్లేశ్వరరావు తెలిపారు. శుక్రవారం రాత్రి ప్రత్యూష అనే మహిళ విజయవాడ నుంచి తిరుపతి ప్రయాణిస్తుండగా రూ. 20 వేల నగదు చోరీకి గురైందన్నారు.

తెలుగును బతికించుకోవడం అందరి బాధ్యత

పర్చూరు, న్యూస్‌టుడే: తల్లి భాష తెలుగును బతికించుకోవడం అందరి బాధ్యతని ప్రజా నాట్యమండలి గాయకుడు రమేష్ సూచించారు. ప్రపంచం గర్వించే భారత సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలని కోరారు. పర్చూరు భవనం అంజిరెడ్డి, తులాబందుల రంగసాయి జూనియర్ కళాశాల వార్షికోత్సవం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు కరస్పాండెంట్ భవనం శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. రమేష్ మాట్లాడుతూ పర్చూరు ప్రాంతం సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయం వంటిదని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో విజేతలయిన విద్యార్థులకు కళాశాల తరఫున బహుమతులు అందజేశారు. ప్రజానాట్య మండలి గాయకుడు రమేష్ సామాజిక సమస్యలు, విద్య ఆవశ్యకత, నైతిక విలువలు, తెలుగుభాషా గొప్పదనంపై ఆలపించిన గీతాలు విద్యార్థులను ఉత్తేజపరచాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నకుమారి, విద్యాభివృద్ధి సంఘం ప్రతినిధులు అహ్మద్ బాషా, క్రిష్ణంశెట్టి రమేష్‌బాబు, కొల్లా నరేంద్రకుమార్, పి. ఉదయభాస్కర్, ఎం. రామ్మోహనరావు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు పి. చంద్రశేఖరరావు, పాబోలు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



గీతంతో అలరిస్తున్న గాయకుడు రమేష్



విజేతకు బహుమతి అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

గ్యాస్ సమాచారం

పర్చూరు: 03.01.18; చినగంజాం: ఇండేన్ గ్యాస్: 06.01.18; ఇంకొల్లు: ఇండేన్ గ్యాస్: 5.1.18. మార్టూరు: ఇండేన్ గ్యాస్ .01.01.18, భారత్ గ్యాస్ 01.01.18

తెరపై ఈనాడు

పర్చూరు: భాస్కర్: ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి , శేషమహల్: 2 కంట్రీస్ , **చినగంజాం:** అన్నపూర్ణ-సప్తగిరి ఎల్ఎల్‌బీ
ఇంకొల్లు: అలంకార్: అడ్వంచర్ , **రామకృష్ణ:** ఎంసీఏ, **చెంచులక్ష్మి:** ఒక్క క్షణం

సంతనూతలపాడు

నేడు సంతనూతలపాడులో 5కె రన్

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులో ఆదివారం 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ దేవసేనకుమారి తెలిపారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి గంగవరం వరకు 5కె రన్ కొనసాగుతుందన్నారు. అంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



రేషన్ కార్డులు అందజేస్తున్న జేడీ రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గుమ్మళంపాడు (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎనికపాడు, గుమ్మళంపాడులో జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం, అర్హులందరికీ పథకాలు అందజేయడమే లక్ష్యంగా జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశుసంవర్ధకశాఖ జేడీ వి.రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ కరవు నేపథ్యంలో గ్రాసం కొరత లేకుండా పశుపోషకులకు పాతర గడ్డిని అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో అయిదు ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. చంద్రన్న సరకులు పంపిణీ చేశారు. ఎనికపాడులో తాము తీసిన ఇంకుడు గుంతలకు నగదు రాలేదంటూ పలువురు అర్జీ అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మురళీకృష్ణ, సర్పంచి మద్దిరాల ప్రసాదరావు, ఉప సర్పంచి నువ్వుల రాఘవరావు, తహసీల్దారు నీలకంఠేశ్వరరావు, సూపరింటెండెంట్ దేవసేనకుమారి, పలుశాఖాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



రేషన్‌కార్డు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు చినరామాంజమ్మ



లబ్ధిదారుకు రేషన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్సీ బలరాం, విజయ్‌కుమార్

చేకూరపాడు (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. నాగులుప్పలపాడు మండలం చేకూరపాడు, చీర్వానుప్పలపాడు, మద్దిరాలపాడులో జన్మభూమి - మా ఊరు గ్రామసభలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బలరాం మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. ఆయన పాలనలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ తెదేపా బాధ్యుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా అన్ని పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పింఛను మొత్తం అయిదు రెట్లు పెంచి ఇస్తున్నారన్నారు. ఎన్టీఆర్ గృహాలు, ఉచిత వైద్య సేవలు, రుణమాఫీ ఇలా ప్రతి పథకాన్ని సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా... గ్రామ సభల ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరయ్య చౌదరి, జడ్పీటీసీ సభ్యురాలు షేక్ ఇమాంబీ, ప్రత్యేక అధికారి లక్ష్మీదుర్గ, తహసీల్దారు సుజాత, ఎంపీడీవో కవితా చౌదరి, సర్పంచి వెంకట్రావు, చిన్నయ్య, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, తెదేపా మండలాధ్యక్షుడు షేక్ ఖాజావలి, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో సమస్యల పరిష్కారం

మద్దిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు చినరామాంజమ్మ తెలిపారు. రాచవారిపాలెం, కీర్తిపాడు గ్రామాల్లో సర్పంచులు రాఘవ, పిట్టల ఆంజనేయులు ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సీసీ రహదారులు, ఇతర వసతులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని పేర్కొన్నారు. చంద్రన్నబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... రెవెన్యూ సమ్యలను గ్రామ సభల్లోనే పరిష్కరించుకోవాలన్నారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, రామకృష్ణ, స్వర్ణలత, మల్లేశ్వరి, పలువురు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



చంద్రపాడులో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

జన్మభూమి సభలో అర్జీల వెల్లువ

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి - మా ఊరు గ్రామ సభల్లో రేషన్ కార్డులు, పింఛన్ల కోసం భారీగా దరఖాస్తులు అందుతున్నాయి. శనివారం... చంద్రపాడు, గాడిపర్తివారిపాలెం గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు దొడ్డా శ్రీలత, ఎస్.సుబ్బరామిరెడ్డి అధ్యక్షత వహించారు. చంద్రపాడులో గృహనిర్మాణ శాఖ డీఈ జె.వి.సుబ్బారావు మాట్లాడుతూ గతంలో పక్కా గృహాలు మంజూరైన వారు తక్షణం నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తామన్నారు. మూడు విడతల్లో కలిసి చంద్రపాడుకు 52 గృహాలు మంజూరైనట్లు చెప్పారు. ఎంపీడీవో కె.కుసుమకుమారి, మాజీ ఎమ్మెల్యే దిరిశాల రాజగోపాల్‌రెడ్డి, ఏఈ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. రేషన్ కార్డులు, పింఛన్ల కోసం 95 దరఖాస్తులు అందాయి. గాడిపర్తివారిపాలెం గ్రామ సభలో తహసీల్దారు యు.అశోక్‌వర్ధన్, ఏవో కె.గోపీచంద్, పశువైద్యాధికారి కె.ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు ఎస్.విజయ్‌భాస్కర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఆయా సమస్యలపై 62 దరఖాస్తులు అందాయి.



గాడిపర్తివారిపాలెంలో విద్యార్థుల ర్యాలీ



మంత్రి నారాయణ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు రత్నాకరరావు, విద్యార్థులు

సైన్స్ ప్రదన్శనలో సత్తా

కొనగానివారిపాలెం (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: తమ పాఠశాల విద్యార్థులు రూపొందించిన నమూనా దక్షిణ భారత స్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపికైనట్లు కొనగానివారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.సాంబసదాశివరావు పేర్కొన్నారు. విద్యార్థులు ధనుష్, కృష్ణ... ఉపాధ్యాయుడు ఎ.రత్నాకరరావు మార్గదర్శనంలో దానికి అదే శుభ్రపరచుకునే మూత్రశాల నమూనా రూపొందించారు. నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శనలో వీరి నమూనా ఉత్తమంగా నిలిచి దక్షిణ భారత స్థాయికి ఎంపికైంది. ఈ మేరకు మంత్రి నారాయణ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులు, ఉపాధ్యాయుడిని పాఠశాల సిబ్బంది అభినందించారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యాభివృద్ధికి తోడ్పాటు

చీమకుర్తి, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి రోటరీ క్లబ్ ద్వారా ఎప్పుడూ తగిన సహకారం ఉంటుందని చీమకుర్తి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘుకిరణ్, అధ్యక్షులు శిద్దా సురేష్‌కుమార్‌లు పేర్కొన్నారు. చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు యుటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పుస్తకాలను శనివారం అందజేశారు. క్లబ్ అధ్యక్షులు సురేష్‌కుమార్ సమకూర్చిన పుస్తకాలను పాఠశాలలోని వంద మందికి పైగా విద్యార్థులకు అందజేశారు. చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వీటిని అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు టి.రవి, కార్యదర్శి ముప్పూరి చలమయ్య, పి.శ్రీనివాసమూర్తి, గుడిపూడి ప్రసాదరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, పోకూరి రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరావు

చీమకుర్తి, న్యూస్‌టుడే: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకుని క్రీడాస్ఫూర్తిని చాటాలని గ్రానైట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శిద్దా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అగ్రహారం ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కృష్ణసాయి గ్రానైట్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 9 నుంచి మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెదేపా పట్టణ అధ్యక్షులు రావిపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. తొలిరోజు మ్యాచ్‌ల్లో ఆయా జట్లు ఉత్సాహంగా తలపడ్డాయి.

చీమకుర్తిలో 5కె రన్ విజయవంతానికి వినతి

చీమకుర్తి, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం చీమకుర్తిలో 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో టి.కిషోర్‌బాబు తెలిపారు. ఎన్నెస్పీ కాలనీ నుంచి ఉదయం 6 గంటలకు రన్ ప్రారంభమవుతుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సంతనూతలపాడు

తెరపై ఈనాడు

ఒంగోలు: రత్నమహల్ - ఇన్‌సిడియస్, గోరంట్ల కాంప్లెక్స్ - ఒక్క క్షణం, జ్యూమంజి, అడ్వంచర్, ఇన్‌సిడియస్, గోపి - ఎంసీఏ, సరోజ్ మయూరి - 2 కంట్రీస్, తులసీరామ్ - జ్యూమంజి, సత్యం - హలో!, జయరామ్ - గరుడవేగ.

ఉన్నాయని వదిలేస్తున్నారు!

● రామతీర్థం నుంచి 500 క్యూసెక్కులు విడుదల ● ప్రణాళిక లేక సద్వినియోగం కాని జలాలు

న్యూస్‌టుడే - చీమకుర్తి

అవసరాలను బేరీజు వేయకుండా... తగిన ప్రణాళిక లేకుండా రామతీర్థం నుంచి దిగువకు భారీగా నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఓబీసీ ద్వారా జలాశయంలోకి 450 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా... దిగువకు 500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో ఒంగోలు బ్రాంచి కాలువతో పాటు, పలు మేజరు, మైనరు కాలువల్లో సాగర్ జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. గత కొద్ది రోజులుగా దిగువకు నిరవధికంగా భారీ పరిమాణంలో నీటిని విడుదల చేస్తుండడంతో ఆ మేరకు రిజర్వాయరు నీటి మట్టం తగ్గుతూ... ప్రస్తుతం 82.5 మీటర్లకు చేరింది. ఆయా మేజర్లకు భారీగా నీటిని ఇస్తున్నా... దిగువన ఉన్న చెరువులను నింపే దిశగా ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం పరిశీలనాంశంగా మారింది.

ముందు చూపేదీ...?

ఏయే మేజరుకు ఎంత నీరు అవసరమన్న కనీస విషయాలను పరిశీలించకుండానే దిగువకు నీరు విడుదల చేస్తుండడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. జలాశయంలో నీరుంది.. దిగువకు విడుదల చేస్తున్నామన్న చందంగా ఉంది పరిస్థితి. అవసరం లేకున్నా కొన్ని కాలువల్లో నీరు పారుతుండడంతో కొందరు రైతులు సుబాబుల్ తదితర సామాజిక వనాలకు రెండు తడులు పెట్టుకున్నారు. మరి కొందరు దుక్కులకు సైతం నీరు పెట్టుకుంటున్న పరిస్థితి. గత నెల చివరి వారంలో జలాశయం నుంచి దిగువకు విడుదల చేస్తున్న నీటి పరిమాణాన్ని తగ్గించారు. మళ్లీ ఇప్పుడు ఒక్కసారిగా పెంచారు. ఎందుకు ఇలా చేశారన్నదానికి స్పష్టమైన సమాధానం లేదు. గత వేసవిలో రామతీర్థంలో నీరు లేక... దాహార్తి తీరే దారి దొరక్క ఒంగోలు నగర వాసులు అల్లాడిపోయారు. ఆ పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా ఉండాలంటే... రామతీర్థంలో పుష్కలంగా నీటి నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా అధికారులు తగిన రీతిలో పర్యవేక్షణ చేపట్టి అవసరమైన మేజర్లకు... కావల్సిన మేర నీటిని ఇచ్చి విలువైన జలాలు వృథాగా పోకుండా చూడాల్సి ఉంది.



ఓబీసీలో సాగర్ జలాల పరవళ్లు

బెట్ట పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి

ఒమ్మెవరం (నాగులుప్పలపాడు), న్యూస్‌టుడే: బెట్ట పరిస్థితుల్లో శనగ, మిరప పంటలను కాపాడుకొనేందుకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఏరువాక శాస్త్రవేత్త జి.రమేష్ పేర్కొన్నారు. శనివారం... ఒమ్మెవరంలో శనగ, మిరప పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వర్షాభావంతో శనగ బెట్టకు వచ్చిందన్నారు. యూరియాను నీటిలో కలిపి పిచికారీ చేయడం ద్వారా బెట్టను నివారించవచ్చన్నారు. మిరపలో కొమ్మ ఎండు తెగులు, పోషక లోపాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నివారణకు నాటివో, ఫార్ములా-4ను పించికారీ చేసుకోవాలన్నారు. పండుకాయ తెగులుకు కాల్షియం నైట్రేట్ పిచికారీ చేసుకోవాలన్నారు. రైతులతో మాట్లాడి... పలు సూచనలు చేశారు.



రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త రమేష్



వాలీబాల్‌లో తలపడుతున్న దేవరపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఉత్సాహంగా ఆటల పోటీలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి పట్టణం, మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం నిర్వహించిన ఆటల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ప్రధానాచార్యులు కె.వెంకటరెడ్డి, అధ్యాపకులు పర్యవేక్షించారు. దేవరపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ తదితర పోటీలను నిర్వహించారు.



చీమకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

కార్యశాలతో నైపుణ్యాల పెంపు



మాట్లాడుతున్న ప్రసాదబాబు

చీమకుర్తి, న్యూస్‌టుడే: వివిధ రకాల నైపుణ్యాలను పెంపొందించే దిశగా ఏర్పాటుచేస్తున్న కార్యశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చీమకుర్తి బీవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈసీఈ విద్యార్థులకు ఎలైట్ సాంకేతిక బృందం వారిచే ఏర్పాటు చేసిన రెండు రోజుల కార్యశాలను శనివారం ఆయన ప్రారంభించారు. పీసీబీ డిజైన్‌పై పూర్తిస్థాయి శిక్షణను ఇవ్వనున్నట్లు చెప్పారు. టి.ప్రసాదబాబు శిక్షణాంశాలను వివరించారు. ప్రధానాచార్యులు వై.శ్రీనివాసరావు, ఏవో కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై వాహనాలు నిలపరాదు

మద్దిపాడు, న్యూస్‌టుడే: రాత్రి వేళల్లో జాతీయ రహదారి వెంబడి వాహనాలు నిలపరాదని ఎస్సై సురేష్ తెలిపారు. మంచు ఎక్కువగా కురుస్తున్నందున రహదారి వెంబడి నిలిపే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఏదైనా అత్యవసరమై వాహనం ఆపాల్సి వస్తే... పూర్తిగా రహదారి నుంచి వాహనాన్ని దింపి, హెచ్చరిక దీపాలను వేసి ఉంచాలన్నారు. రహదారి పక్కన విశ్రాంతి ప్రదేశాల్లో మాత్రమే వాహనాలను ఆపి... నిద్రపోవాలన్నారు. ఇందుకు విరుద్ధంగా వాహనాలు ఆపి ప్రమాదాలకు కారణమైతే... వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వేతనాలు చెల్లించాలని డెయిరీ ఉద్యోగుల వినతి

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: మూడు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని... వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఒంగోలు డెయిరీ ఉద్యోగులు జిల్లా లేబర్ కమిషనర్ ఏసుదాసుకు శనివారం వినతి పత్రం అందజేశారు. డెయిరీ ఛైర్మన్, పాలకవర్గం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. సంస్థ పరిరక్షణకు మహాజన సభలో తీర్మానించిన అంశాలు... వెంటనే అమలు జరిగేలా చూడాలన్నారు. ఉద్యోగులు, కార్మికులు, ఇతర బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈయూ అధ్యక్షుడు కాటూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు చండూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



జిల్లా లేబర్ కమిషనర్ ఏసుదాసుకు వినతిపత్రం అందజేస్తున్న డెయిరీ ఉద్యోగులు

ఈనాడు మీతోడు

మీ సమస్య ఏదైనా దాని పరిష్కారానికి మీకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా మీరు ఎదుర్కొంటున్న సమస్య, మీ పేరు, గ్రామం తెలుపుతూ మాకు ఫోన్ చేయడమే. సంబంధిత అధికారి దృష్టికి మీ ఇబ్బందిని తీసుకెళ్లి ఆయన సమాధానాన్ని పత్రికలో ప్రచురిస్తాం.

ఫోన్ చేయాల్సిన నంబర్లు:

సంతనూతలపాడు	80085 52692
మద్దిపాడు	70939 81622
చీమకుర్తి	80085 74078

గుండ్లాపల్లి (మద్దిపాడు), న్యూస్‌టుడే:

సమస్య: గుండ్లాపల్లి వాటర్‌ట్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన మంచినీటి ఫిల్టర్ బెడ్‌ను శుభ్రం చేయకుండా వదిలేశారు. దుర్వాసనతో కూడిన నీరు సరఫరా అవుతున్నాయి. వ్యర్థాలను సైతం పడేస్తున్నారు.

- ఆంజనేయులు, గ్రామస్థుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందితో మాట్లాడి... వెంటనే శుభ్రం చేయిస్తాం. **- నాగేశ్వరరావు, ఈవోఆర్డీ**

గార్లపాడు (మద్దిపాడు), న్యూస్‌టుడే:

సమస్య: గార్లపాడు పంచాయతీ భవనం ప్రాంతంలో కాలువ సరిగా లేదు. దోమలు ప్రబలి ఇబ్బంది పడుతున్నాం. **- ప్రసంగి, గ్రామస్థుడు**

సమాధానం: పరిశీలించి... వెంటనే పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. **- మస్తానమ్మ, సర్పంచి**

బూరేపల్లి (మద్దిపాడు), న్యూస్‌టుడే:

సమస్య: బూరేపల్లి ప్రాంతంలోని బియ్యం గోదాముల నుంచి పురుగులు ఎక్కువగా వస్తున్నాయి. వీటి కారణంగా ఇళ్లలో కూడా ఉండలేని పరిస్థితి నెలకొంటోంది.

- సుబ్బారావు, గ్రామస్థుడు

సమాధానం: విషయం మా దృష్టికి వచ్చింది. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.

- సీహెచ్ కృష్ణ, ఎంపీడీవో



క్షతగాత్రుడిని రిమ్స్‌కు తరలిస్తున్న హైవే పోలీసులు

ప్రమాదంలో ఒకరికి గాయాలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న ఆటోను వెనుకగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. జాతీయ రహదారిపై మద్దిపాడు వంతెనపై శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై సురేష్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... నాగులుప్పలపాడు మండలం చదలవాడకు చెందిన కొప్పోలు వెంకట్రావు అనే వ్యక్తి గ్రోత్‌సెంటర్‌లో మార్బుల్ పనులు చేస్తున్నారు. శనివారం ఉదయం... పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై బయలుదేరారు. మద్దిపాడు వద్దకు రాగానే ముందు వెళ్తున్న ఆటో ఒక్కసారిగా ఆగిపోవడంతో... వెనుకగా వస్తున్న ఆయన వేగం అదుపుకాక ఆటోను ఢీకొట్టారు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్సై సురేష్, హైవే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

యర్రగొండపాలెం

గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాయక్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బోడేనాయక్ తాండాకు చెందిన దేశావత్ బద్దె నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బద్దెనాయక్ తనకు పదవి ఇచ్చిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గడ్డి వామి దగ్ధం

నడిగడ్డ(త్రిపురాంతకం), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు సంభవించిన అగ్ని ప్రమాదంలో గడ్డివామి దగ్ధమైంది. ఈ ఘటన నడిగడ్డ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ప్రమాదంలో బద్దిగం చలమారెడ్డి అనే రైతుకు చెందిన రూ.45వేలు విలువ చేసే గడ్డి పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు.



రేషన్‌కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే, డ్వామా పీడీ



వెంకటాద్రిపాలెంలో రోటోవేటర్లు పంపిణీ చేస్తున్న అధికారులు



పెద్దబొమ్మలాపురం సభలో మాట్లాడుతున్న ఎంపీపీ



యండ్రపల్లిలో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న బాలాజీ

రహదారుల అభివృద్ధికి రూ.95 కోట్లు

• ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

ఎస్‌ఎంపల్లి(త్రిపురాంతకం),న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రూ.95కోట్లు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు తెలిపారు. సోమేపల్లి, కంకణాపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన 'జన్మ భూమి-మా ఊరు' గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. త్రిపురాంతకం చెరువును తాగునీటి జలాశయంగా మార్చేందుకు మార్చి నాటికి రూ.17కోట్లు మంజూరవుతాయని తెలిపారు. సోమేపల్లి రహదారిని తారుగా మార్చేందుకు రూ.2.30 కోట్లు మంజూరయ్యాయన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడుతున్న తెదేపా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలన్నారు. కంకణాలపల్లి, నాసర్‌రెడ్డినగర్, దీపల్లి, కేశినేనిపల్లి, గొల్లవాండ్లపల్లి, హసానాపురంలో రహదారుల నిర్మాణానికి కోట్ల రూపాయాల ప్రతిపాదనలు పంపామని వివరించారు. అనంతరం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ ఎన్.పోలప్ప, మండల ప్రత్యేకాధికారి చిన్నబాబు, తహసీల్దార్ జయపాల్, ఎంపీడీవో మాణిక్యరావు, ఎంపీపీ చెన్నమ్మ, సర్పంచి దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలోపు వెలుగొండ పూర్తి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఏడాదిలోపు వెలుగొండ ప్రాజెక్టు తొలి దశను పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగు నీరు అందిస్తామని ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు అన్నారు. చిన్నగుడిపాడులో శనివారం జరిగిన జన్మ భూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎమ్.వేదాంత ప్రభాకర్, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, తహసీల్దార్ రమణారావు, ఎంఈవో మస్తాన్‌నాయక్, తెదేపా మండలాధ్యక్షుడు వీరారెడ్డి, ఎంపీటీసీ వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు. పెద్దబొమ్మలాపురంలో నిర్వహించిన సభలో ఎంపీపీ ప్రభాకర్, జడ్పీటీసీ సభ్యులు రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి జయచంద్రారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

బోయలపల్లె, వెంకటాద్రిపాలెం(యర్రగొండపాలెం): అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు అన్నారు. బోయలపల్లెలో శనివారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని, సీసీ రోడ్లు, ఉన్నత పాఠశాలలో ఆటలపోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచి సుబ్బులక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు గురవమ్మ, నాయకులు శ్రీనివాస్, వెంకట కోటయ్య, ప్రత్యేకాధికారి సరసింహారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. వెంకటాద్రిపాలెంలో తహసీల్దార్ రత్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఈ-పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. సర్పంచి వెంకటమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు గంగమ్మ పాల్గొన్నారు.

గ్రామసభలో 541 వినతులు..

కొమరోలు (పుల్లలచెరువు), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికే గ్రామ సభలను నిర్వహిస్తున్నామని జడ్పీ వైస్‌ఛైర్మన్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. కొమరోలు, యండ్రపల్లి పంచాయతీల్లో శనివారం తహసీల్దార్ సులోచన అధ్యక్షతన నిర్వహించిన సభకు జడ్పీ వైస్‌ఛైర్మన్, ఎంపీపీ సుందరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. కొమరోలు ఎస్సీ కాలనీలో బోర్లు పనిచేయక నీటి సమస్య నెలకుందని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ప్రజలు అధికారులు, నాయకులను ప్రశ్నించారు. స్పందించిన జడ్పీ ఛైర్మన్ గ్రామంలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. యండ్రపల్లిలో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇక్కడ నిర్వహించిన సభలో వివిధ రకాల సమస్యలపై వినతులు వెల్లువెత్తాయి. యండ్రపల్లిలో 345, కొమరోలులో 196 అర్జీలు వచ్చాయని ఈవోఆర్డీ వెంకటరడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయరాందాసు, ఎంపీపీ సుందరరావు, తెదేపా మండలాధ్యక్షుడు బాదరయ్య పాల్గొన్నారు.

అలరించిన పోటీలు

దూపాడు(త్రిపురాంతకం), న్యూస్‌టుడే: జన్మ భూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా దూపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అన్ని తరగతుల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎం.జాన్ సామ్యూల్, పీఈటీ ఎం.కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రాజశేఖర్

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మండలంలోని చట్లమిట్ల, వైడీపాడు గ్రామాల్లో శనివారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్, ఇన్‌ఛార్జి తహసీల్దార్ రమణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. జన్మభూమి ప్రతిజ్ఞను ప్రజలందరితో చేయించారు. వైడీపాడలో నిర్వహించిన సభలో కాస్త గందరగోళ వాతావరణం కనిపించింది. గ్రామానికి చెందిన చెరువును కొందరు ఆక్రమించుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అధికారులు, గ్రామస్థులకు వాగ్వాదం జరిగింది. పోలీసుల రాకతో సభ సజావుగా సాగింది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని శాఖల మండల అధికారులు, ఎంపీపీ భాగ్యలక్ష్మి, సర్పంచులు తిరుమలమ్మ, వెంకటనారాయణరెడ్డి, ఎంపీటీసీ ప్రేమమ్మ పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస పూజలు



ప్రత్యేక అలంకరణలో సీతారాములు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: ధనుర్మాస పర్వదినాలను పురస్కరించుకొని పడమటి బజారులోని రామాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాములకు ప్రత్యేకాలంకరణలతో తీర్చిదిద్దారు. అభిషేకం, గోదాదేవి శతనామ పూజ, విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

పెద్దారవీడు: రాజంపల్లి సమీపంలోని తిరుమలనాథ స్వామి దేవాలయంలో శనివారం అర్చకుడు భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలనాథునికి, రాజ్యలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

రెండో రోజు కొనసాగిన దీక్ష

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ ఆ సంఘం మండల నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం రెండో రోజు కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంఘం జిల్లా నాయకుడు సింగా బూషి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మంద కృష్ణమాదిగపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కాకర్ల రవి, పెద్దన్న, శ్యాంసన్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పంకాల బహూకరణ

చాపలమడుగు (పుల్లలచెరువు), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం జలసిరులు - మౌలిక వసతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చాపలమడుగు పాఠశాలకు దాతలుఎస్.మస్తాన్‌రావు, జి.శ్రీను పంకాలు బహూకరించారు. యండ్రపల్లి పాఠశాల విద్యార్థులు టిఎల్‌ఎం ప్రదర్శన చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే నృత్యరూపకాలు ప్రదర్శించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి.రామదాసు, ఆర్.దేశానాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బా పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను మార్కాపురం కిట్స్ ఇంజినీరింగ్ విద్యార్థినులు పిల్లలకు వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న నైపథ్యంలో హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి మారుతీదేవి, ఐసీడీఎస్ పర్యవేక్షణాధికారి పద్మజ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

జీవో 151ని అమలు చేయాలి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: అటవీశాఖలో పనిచేసే ప్రొటెక్షన్ వాచర్ల వేతనాన్ని పెంచే జీవో 151ని వెంటనే అమలు చేయాలని నల్లమల అడవిలో పనిచేసే ప్రొటెక్షన్ వాచర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అటవీ శాఖ కార్యాలయానికి వచ్చిన వారు విలేకరులతో మాట్లాడారు. చెంచు గిరిజనులమైన మేము అడవిని కంటికి రెప్పలా కాపాడుతున్నా, నెలకు కేవలం రూ.7846వేల వేతనం మాత్రమే వస్తుందని వాపోయారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వాచర్ల కుటుంబాలకు రూ.5లక్షల పరహారం చెల్లించి, జీవో 151ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాచర్లు కుడుముల వెంకటేశ్, కొండయ్య, చిన్నపోతయ్య, ఎర్రపోతయ్య, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

యర్రగొండపాలెం పట్టణం: శ్రీవెంకటేశ్వర (ఎంసీఏ), శ్రీశ్రీనివాస (ప్రాజెక్టు జెడ్), గాయత్రి (అర్జున్‌రెడ్డి)

యర్రగొండపాలెం

నామమాత్రంగా సర్వసభ్య సమావేశాలు

సమస్యలు ఇలా..

- మండలంలో పశువైద్యుడు, ఎంఈవో మినహాయించి పలు కీలక శాఖల అధికారులందరూ ఇన్‌ఛార్జులే ఉన్నారు. వీరి స్థానంలో శాశ్వత అధికారులను నియమించాలి.
- పెద్దారవీడు, చట్లమిట్ల వైద్య కేంద్రాల్లో ఇన్‌ఛార్జి వైద్యులే ఉన్నారు. దీంతో సకాలంలో వైద్యులు అందుబాటులో లేక, సిబ్బంది రాక జనాలు ఇబ్బందులు పడుతున్నారు.
- ముంపు గ్రామాలకు మట్టి రోడ్లు మంజూరు చేయాల్సి ఉంది.
- రాజంపల్లిలోని కేంద్రియ విద్యాలయానికి మార్కాపురం నుంచి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. చాలా సందర్భాల్లో వినతులు సమర్పించారు.
- మండలంలో ఎక్కడా చెత్త నిల్వ కేంద్రాలు నిర్మించలేదు. పెద్దారవీడులో ఏడాది కిందట నిర్మించినా ఇంత వరకూ ప్రారంభించలేదు.
- గ్రామాల్లో పగటిపూట వీధి దీపాలు వెలుగకుండా నియంత్రించాలని సర్పంచులు చాలాకాలంగా కోరుతున్నా.. నేటికీ అమలు కాలేదు.
- మండల కార్యాలయాలకు భద్రత కరవైంది. గతంలో తహసీల్దార్ కార్యాలయంలో టీవీ చోరీకి గురైంది. విలువైన దస్త్రాలుండే కార్యాలయాలకు భద్రత లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.
- మండలంలోని పలు పాఠశాలలు, కార్యాలయాల్లో మరుగుదొడ్లు లేవు. కొన్ని చోట్ల ఉన్నా నీటి సమస్య వల్ల వినియోగానికి నోచుకోవడం లేదు.

● అమలుకు నోచుకోని తీర్మానాలు

పెద్దారవీడు, న్యూస్‌టుడే: మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతోంది. సభలో సభ్యులు చేస్తున్న తీర్మానాలు అమలుకు నోచుకోవడం లేదు. ప్రజా సమస్యలపై నామమాత్రంగా చర్చ జరుగుతున్నా.. తీర్మానాల అమలులో మండలాధికారులు విఫలమవుతున్నారని విమర్శలున్నాయి. దీంతో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ప్రజలకు సమాధానం చెప్పుకోలేకపోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయినా అధికారులు స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు.

21 శాఖలపై సమీక్ష..!

మండల పరిషత్ పరిధిలోని 21 శాఖల పనితీరను సభలో సమీక్షించే అవకాశం ఉంది. వ్యవసాయం, పశు పోషణ, విద్య, వైద్య, విద్యుత్తు, పౌర సరఫరా, తాగునీరు, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, సాక్షరభారత్, ఉపాధిహామీ అధికారులు హాజరు కావాల్సి ఉంటుంది. అయితే ఒక్క రోజులోనే ఇన్ని శాఖలపై సమగ్రంగా చర్చ నిర్వహిస్తారా అన్నది సందేహంగా మారింది. ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎంపీపీ, ఎంపీడీవో, తహసీల్దార్, జడ్పీటీసీ సభ్యుడు పాల్గొనాలి. అయితే గత మూడు సమావేశాలకు జడ్పీటీసీ సభ్యుడు రావడం లేదు. సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అడిగే ప్రశ్నలకు ఎంపీపీ లేదా జడ్పీటీసీ సమాధానం ఇవ్వాలి. కానీ వీరులో ఒక్కరే ఉంటుండటంతో సభ్యులడిగి ప్రశ్నలకు సరైన సమాధానాలు రావడం లేదు. అధికారులందరూ హాజరు కావడం లేదు. కొందరు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరవుతుండటంతో అధికారులు హడావుడిగా ఎజెండాను చదివి వినిపించి ముగిస్తున్నారు. మండలంలో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఈ సారి సభలోనైనా పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో (పాతచిత్రం)



బైక్ ర్యాలీ దృశ్యం

సీపీఎం నాయకుల బైక్ ర్యాలీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కనిగిరిలో 8,9,10 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా 12వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ యర్రగొండపాలెంలో శనివారం సీపీఎం నాయకులు బైక్ ర్యాలీ తీశారు. అంతకు ముందు స్థానికవ సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు షేక్. వలీసాహెచ్ జెండా ఎగురవేశారు. పార్టీ కార్యాలయం నుంచి మాచర్ల, కొలుకుల కూడలి వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సీపీఎం ఏరియా కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ.. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ సభల్లో అనేక తీర్మానాలు చేస్తామని వివరించారు. తెదేపా మూడున్నరఏళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు టంగుటూరి సత్యనారాయణ, బంగారయ్య, పెద్దబాలకాశయ్య, నారాయణ పాల్గొన్నారు.

5కే రన్‌ను విజయవంతం చేయాలి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జయరాందాసు

పుల్లలచెరువు, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలంలో ఆదివారం నిర్వహించే 5కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి జయరాందాసు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సాయంత్రం మండలాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాందాసు మాట్లాడుతూ.. జన్మభూమి అర్జీలను ఎప్పటికప్పుడు కంప్యూటరీకరించాలని సూచించారు. అధికారులు, డ్వాక్రా మహిళలు, ఆరోగ్య సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, ప్రజలు 5కే రన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ రుణాలు, వ్యవసాయ శాఖ పని ముట్లను లబ్ధిదారులకు అందించేందుకు బ్యాంకు సిబ్బంది సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జడ్జి రామకృష్ణ

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్న వయసులోనే చట్టాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదిగేందుకు అవి దోహద పడతాయని మార్కాపురం ఆరో అదనపు జిల్లా జడ్జి జి.రామకృష్ణ అన్నారు. స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రామకృష్ణ మాట్లాడుతూ.. బాలల హక్కులు కాపాడేందుకు రాజ్యాంగం రక్షణగా నిలుస్తుందన్నారు. బాల్య వివాహాల వల్ల చాలా అనర్థాలు కలుగుతాయని, అభివృద్ధి కుంటుపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలు ప్రశ్నలు వేసి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఈ పాఠశాలను 'లా క్లబ్' కింద ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం సీనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసనాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, సీఐ మల్లికార్జునరావు, డీటీ రమాదేవి, ఎంఈవో ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాత పుస్తకాల పంపిణీ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత రావిక్రింది ప్రసాదరావు శనివారం రాతపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణనాయక్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు చేయూత అందిచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రావిక్రింది కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు వెంకయ్య, నతానియే తదితరులు పాల్గొన్నారు.

పడిపోయిన ట్రాక్టర్ ట్రక్కు



రోడ్డుపై ఒకవైపునకు పడ్డ ట్రాక్టర్ ట్రక్కు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: నాపరాళ్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రక్కు టైరుకున్న బేరింగ్ ఊడిపోయి ఒకపక్కకు పడిపోయింది. ఈ ఘటన వై.పాలెంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. వై.పాలెం నుంచి మార్కాపురం వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఆర్‌అండ్‌బీ బంగ్లా మూలమలుపు దాటగానే వెనుక టైరుకున్న బేరింగి ఊడిపోయింది. ఒక్కసారిగా ట్రక్కు పక్కకు ఒరిగి అందులోని రాళ్లన్నీ రోడ్డుపై పడిపోయాయి. ట్రక్కులో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

జోనల్ స్థాయి పోటీలకు బాలునాయక్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆంగ్ల స్పెల్-బీ పోటీలో స్థానిక గురుకుల పాఠశాల ఐదో తరగతి విద్యార్థి బాణావత్ బాలునాయక్ రెండో స్థానం సాధించాడానికి ప్రిన్సిపల్ నాగశేషారావు తెలిపారు. ఈనెల 31న పెద్దదోర్నాలలోని ఏకలవ్య పాఠశాలలో నిర్వహించే జోనల్‌పోటీల్లో బాలునాయక్ పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

తెదేపాలో చేరిన 16 కుటుంబాలు

చిన్నగుడిపాడు(పెద్దదోర్నాల), న్యూస్‌టుడే: పాత, కొత్త నాయకులందరూ కలిసి తెదేపా పటిష్టతకు కృషి చేయాలని ఎమ్మెల్యే డేవిడ్‌రాజు కోరారు. చిన్నగుడిపాడు గ్రామంలో శనివారం సాయంత్రం ఆయన సమక్షంలో 16 కుటుంబాలు వైకాపా నుంచి తెదేపాలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సుపరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. తెదేపా నాయకులు శేషాద్రి, మల్లికార్జున, అల్లూరి, బీమయ్యల ఆధ్వర్యంలో వైకాపాకు చెందిన నడపయ్య, యోహన్, ప్రసాద్, పెద్దదానమయ్య తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు అంబటి వీరారెడ్డి, ఎంపీపీ వేదాంత ప్రభాకర్, జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ మాబు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

యర్రగొండపాలెం పట్టణం: స్థానిక భవాని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్ బుక్ చేసుకున్న వారికి సోమ, మంగళవారాల్లో సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు మహేశ్వరరెడ్డి తెలిపారు. **త్రిపురాంతకం:** స్థానిక త్రిపుర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 4వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు ఎం.బాలగురవారెడ్డి తెలిపారు. **పెద్దదోర్నాల:** స్థానిక శివమణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీలో శనివారం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వినియోగదారులకు సోమవారం సిలిండర్ సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు లక్ష్మీనరసింహారావు తెలిపారు. **పుల్లలచెరువు:** శ్రీ శ్రీనివాస భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని వినియోగదారులు రీఫిల్లింగ్ కోసం సిలిండర్ బుక్ చేసుకున్న వెంటనే సరఫరా చేస్తామని నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు.

పెద్దారవీడు: స్థానిక జయదీప్ భారత్‌గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారులకు గ్యాస్ బుక్ చేసుకున్న వెంటనే సిలిండర్ పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

అన్ని వర్గాలకు పథకాలు అందించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ విజయభాస్కర్

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించాలని ఎంపీపీ విజయభాస్కర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... రాబోయే వేసవిలో గ్రామాల్లో మంచినీటి సమస్య రాకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నడిగడ్డ పథకం ద్వారా నీరు అందించడంతో గత వేసవిలో 12 గ్రామాలకు నీటి సమస్య తలెత్తలేదని, ఈ సారి కూడా పథకాన్ని సమర్థంగా నడిపించి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. సభ్యులు దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అమానిగుడిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లకు నీటి వసతి కల్పించాలని ఎంపీటీసీ సభ్యుడు వెంగళరెడ్డి కోరారు. దూపాడు పథకం నుంచి గురిజేపల్లికి పైపులైన్లు వేయాలని ఎంపీటీసీ కాశిరెడ్డి కోరారు. ఇరిగేషన్ పంటకుంటలు తీసుకున్న రైతులకు ఇంతవరకు బిల్లులు మంజూరు కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని కోరారు. అనంతరం తహసీల్దార్ రత్నకుమారి మాట్లాడుతూ.. స్ప్లిట్టింగ్ రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకున్నవారు ఈనెల 25 తర్వాత మీసేవ నుంచి కార్డులు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మంత్రూనాయక్, ఎంపీడీవో హనుమంతరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.